మహనీయుల

# మహితోక్తుల మణిహారం





రచయిత, సేకరణ: సన్నిధి జనార్దన స్వామి

ధర్మ ప్రచారకులు, జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు

# విషయ సూచిక


| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| శ్రీరమణీ మణున్దలచి | 1 |
| ధర్మో రక్షతి రక్షితః | 2 |
| ఏక దంత ముపాస్మహే | 3 |
| తస్మై శ్రీ గురవేనమః | 4 |
| జయతు జయతు మంత్రం | 5 |
| పాలన చేయవె పద్మలోచనీ | 6 |
| దేశ భాషలందు తెలుగు లెస్స | 7 |
| దేశ భాషలందు తెలుగు లెస్స | 8 |
| విద్యా సర్వస్య భూషణం | 9 |
| విద్య వెలలేని దానంబు విశ్వమందు | 10 |
| విద్వాన్ సర్వత్ర పూజ్యతే | 11 |
| చతుర్థే కింకరిష్యతి | 12 |
| అవని విద్యయె మేలైన యాభరణంబు | 13 |
| విద్యబోలు ధనము పృధివికలదె | 14 |
| విద్య యొసంగు వినయంబు వినయమునను | 15 |
| విద్యా విహీనః పశుః | 16 |
| విద్యాదదాతి వినయం | 17 |
| విద్యా విహీనా నశోభంతే | 18 |
| విద్యాతురాణాం నసుఖం ననిద్రా | 19 |
| శతశ్లోకేన పండితాః | 20 |
| ఉత్తమంకుల విద్యాయా | 21 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| విలువ తెలిసి చదువు తెలుగు బిడ్డ | 22 |
| విద్వాంసమపి కర్షతి | 23 |
| విద్య కలవాని కెందును వింతలేదు | 24 |
| చదివిన సద సద్వివేక చతురత కలుగున్ | 25 |
| దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు | 26 |
| అక్షరంబు లోక రక్షితంబు | 27 |
| దశకం ధర్మలక్షణం | 28 |
| ఏషధర్మ సనాతనః | 29 |
| ఏషధర్మ సనాతనః | 30 |
| అహింసా పరమో ధర్మః | 31 |
| ధర్మ ఏకోహి నిశ్చలః | 32 |
| ఏష ధర్మ సనాతనః | 33 |
| ధర్మ కీర్తి ద్వయం స్థిరం | 34 |
| కర్తవ్యో ధర్మ సంగ్రహః | 35 |
| రామో విగ్రహవాన్ ధర్మః | 36 |
| రక్షేద్దారైపి ధనైరపి | 37 |
| దండం దశగుణం భవేత్ | 38 |
| పరహస్తం గతం గతః | 39 |
| అమృతం బాల భాషణం | 40 |
| కాలో గచ్ఛంతి ధీమతాం | 41 |
| కాలో గచ్ఛంతి ధీమతాం | 42 |
| ఆలస్యాదమృతం విషం | 43 |

| శ్లోకము | శ్లోకం నెం |
| --- | --- |
| కోటింత్యక్త్వా హరిం భజేత్ | 44 |
| షట్కర్మ యుక్తాకుల ధర్మ పత్నీ | 45 |
| స్త్రీణాం ద్విగుణ మహార్యం | 46 |
| యుద్ధతుల మధ్యపేదల కుండ తరమె | 47 |
| బొంక వచ్చు నఘము పొందదనఘ | 48 |
| తిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్యవేయేటికిన్ | 49 |
| తృప్తిం చెందని మనుజుడు - సప్త ద్వీపముల నయిన | 50 |
| మాట తిరుగలేరు మానధనులు | 51 |
| నాస్తి జ్ఞాన సమో సుఖం | 52 |
| దైవీ బలే దుర్బలే | 53 |
| పురాణం పంచలక్షణం | 54 |
| అతి సర్వత్ర వర్జయేత్ | 55 |
| అతి సర్వత్ర వర్జయేత్ | 56 |
| వైద్యానాం కింప్రయోజనం | 57 |
| త్రిపీడాస్తు దినే దినే | 58 |
| బ్రాహ్మణానా మనేకత్వం | 59 |
| శేషమన్నంన భోజయేత్ | 60 |
| పరోపకారాయ మిదం శరీరం | 61 |
| బ్రహ్మ జ్ఞానంతు బ్రాహ్మణః | 62 |
| నమాతుః దైవతం పరః | 63 |
| తత్రత్రీణి నకారయేత్ | 64 |
| హంతి సంగోమహాత్మనః | 65 |


లక్షాధికారివైనా, భిక్షాధికారివైనా - స్మశానంలో ఇద్దరూ సమానమేనని తెలుసుకో

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| తత్ఫలం మాతృవందనం | 66 |
| స్త్రీ బుద్ధిః ప్రళయాంతకం | 67 |
| అగ్నే జిహ్వాశ్చ సప్తధా | 68 |
| పరోపకారాయ పుణ్యాయ | 69 |
| భూషణే కిం ప్రయోజనం | 70 |
| స్మర నిత్యమనిత్యతా | 71 |
| షడైతే మమ బాంధవాః | 72 |
| బ్రహ్మయైన కూతు పట్టక మానదు | 73 |
| శ్వశుర గృహం స్వర్గ తుల్యంనరాణాం | 74 |
| కోపం బాపదల కెల్ల మూలము | 75 |
| దాతా భవతి వానవా | 76 |
| ధనము విద్య గూర్ప దలప వలయు | 77 |
| సద్గోష్ఠియె సిరి యొసగును | 78 |
| ఏక చక్ర సదాభోగీ | 79 |
| కన్యావర యితాం రూపం | 80 |
| ముదుపులిచ్చినంత ముక్తి రాదు | 81 |
| వశము కాదు త్రిపుర వైరికైన | 82 |
| నరకో నాత్ర సంశయః | 83 |
| దేహిమే భక్తవత్సల | 84 |
| దుర్లభం త్రయమేవైవ | 85 |
| అజ్ఞానేన వినామోక్షం | 86 |
| ముదియనివి రెండు దక్కెను | 87 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| కలౌ శక్తీ గృహే గృహే | 88 |
| యత్ర నార్యస్తు పూజ్యంతే | 89 |
| ధ్యాన తీర్థ మనుత్తమం | 90 |
| భోగే రోగ భయం | 91 |
| చత్వారో విత్త దాయాదా | 92 |
| నిరాధార మశోభంతే | 93 |
| జనులు మోక్షమునకు జనుదు రధిప | 94 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 95 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 96 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 97 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 98 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 99 |
| తస్మాజ్జాగ్రత జాగ్రత | 100 |
| కాతత్ర పరివేదన | 101 |
| కాతత్ర పరివేదన | 102 |
| కాతత్ర పరివేదన | 103 |
| కాతత్ర పరివేదన | 104 |
| త్రోవ వెదకి కొనుట దొడ్డ బుద్ధి | 105 |
| రామ ఇత్యక్షర ద్వయం | 106 |
| కలౌకేశవ నామ కీర్తనః | 107 |
| రామ రామేతి మంత్రం | 108 |
| నందోరాజా భవిష్యతి | 109 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| యయోస్తి మైత్రీ నత యోర్విదూరం | 110 |
| కావ్యార్థ సారోదకం | 111 |
| ఊరక రారు మహాత్ములు | 112 |
| సప్తైతే చిర జీవినః | 113 |
| త్వమేవ సర్వం మమ దేవ దేవ | 114 |
| కలుగ నేటికి తల్లుల కడుపు చేటు | 115 |
| ఛాయ పోలిక కుజన సజ్జనులమైత్రి | 116 |
| భూయో భూయో నమామ్యహం | 117 |
| కల్యాణంతత్ర వైధృవం | 118 |
| నచదైవాత్పరంబలం | 119 |
| తస్యస్తేషాం నకారయేత్ | 120 |
| మాంగల్యం తంతునా నేన | 121 |
| తధేవ లగ్నం సుదినంతధైవ | 122 |
| కృతఘ్నే నాస్తి దుష్కృతి | 123 |
| యత్ర భ్రాతా సహోదరా | 124 |
| సుకృతం దుష్కృతం చైవ చత్వారః సహభాగినః | 125 |
| తెలియని నరుతెల్ప బ్రహ్మ దేవుని వశమే | 126 |
| మూర్ఖజన చిత్తము తెల్ప నసాధ్యమేరికిన్ | 127 |
| జేరి మూర్ఖుల మనసు రంజింప రాదు | 128 |
| గతమయ్యో నితాంత గర్వమున్ | 129 |
| సాధు సంగంబు సకలార్ధ సాధకంబు | 130 |
| ప్రకృతి జన్య గుణంబులు పూరుషాళికిన్ | 131 |

| శ్లోకము | శ్లోకం నెం |
| --- | --- |
| అధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్ | 132 |
| జగతిన్ లభించు కడు పుణ్యము చేశిన యట్టి వారికిన్ | 133 |
| జగతినుప కర్తలకునిది సహజ గుణము | 134 |
| పరహితార్ధ ప్రాపకుల్ సజ్జనుల్ | 135 |
| మిత్రుడీ లక్షణంబుల మెలగుచుండు | 136 |
| మహాత్ముల మైత్రి యీ గతిన్ | 137 |
| లెక్కకు రానీయడు కార్య సాధకుడు | 138 |
| తాప మందరు సాధు జనులు | 139 |
| రక్షంతి పుణ్యాని పురాకృతాని | 140 |
| నిల్లు గాలుతరి దాలిమి నూతులు ద్రవ్వుటొప్పునే | 141 |
| లబలబ లాడు వేళల దలంపగ శక్యమె రామ నామమున్ | 142 |
| పరమ భక్తుల మనో లతల జిక్కె | 143 |
| సరసుల తోటి ముచ్చటలు ఎంత తీపో | 144 |
| రెండే వచ్చిన పోవు పోయిన యెడన్ రావు | 145 |
| వాక్చమత్కారము లేని ప్రజ్ఞ | 146 |
| పోకన్ మానదు దేహమే విధమునన్ | 147 |
| పాదస్పర్శం క్షమస్వయే | 148 |
| జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ | 149 |
| తత్ర తిష్టామి దేవతా | 150 |
| జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ | 151 |
| సంసార విష వృక్షస్యద్వేఫలే అమృతోపమే | 152 |
| కాలో గచ్ఛంతి ధీమతాం | 153 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| దుఃఖ రాశి బాసి తొలగి పోవు | 154 |
| అష్టాదశైతే గంభీర జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకాః | 155 |
| వృక్ష రాజాయతే నమః | 156 |
| శమీ శమ యతే పాపం | 157 |
| పాపీ చిరాయుః సుకృతీ గతాయః | 158 |
| ధనమూల మిదం జగత్ | 159 |
| ఉత్తమేస్వార్జితం విత్తం | 160 |
| కృషితో నాస్తి దుర్భిక్షం | 161 |
| ప్రస్తావ సదృశం వాక్యం | 162 |
| గోమాతా నమోస్తుతే | 163 |
| శిష్య పాపం గురుర్వజేత్ | 164 |
| దరిద్రే యవ్వనం వృథా | 165 |
| అశ్వమేధ సమం విదుః | 166 |
| అతి వినయం ధూర్త లక్షణం | 167 |
| ధర్మ కీర్తి ద్వయం స్థిరం | 168 |
| తోలు గప్పిన చందమై తోచినట్లు | 169 |
| సంతోషో నందనం వనం | 170 |
| నీకు విరోధి లేడొకడు నేర్పున జూడుము దానవేశ్వరా | 171 |
| కమల నయను దలుప కలుషహరము | 172 |
| భక్తిని చిక్కిన క్రియనచ్యుతుండు సిద్ధము సుండీ | 173 |
| గోవు వెంట తగులు కోడె భంగి | 174 |
| ధన మధాందుల కొలువేల తాపసులకు | 175 |

| | |
|---|---|
| శ్లోకము | శ్లోకం నెం |
| పుత్రులు శత్రులుగాక మిత్రులే | 176 |
| సర్వస్య గాత్రస్య సిరః ప్రధానం | 177 |
| దూరతః పరి వర్జయేత్ | 178 |
| త్యక్తలజ్జా సుఖీ భవేత్ | 179 |
| సుపుత్రః కుల దీపకాః | 180 |
| నాయకంబహు నాయకం | 181 |
| లోభశ్చేదగుణేనకిం | 182 |
| చింతా జ్వరో మనుష్యాణాం | 183 |
| ఉత్తమం క్షణ కోపస్య | 184 |
| త్యజన్తి భార్యా దశ పుత్ర మాతరం | 185 |
| క్షమా రూపం తపస్వినాః | 186 |
| స్త్రీణాం ప్రత్యక్ష రాక్షసాం | 187 |
| మర్దయేద్గుణ వృద్ధయే | 188 |
| భార్యా రూపతీ శత్రూ | 189 |
| దశమే స్వర్గ యోనయః | 190 |
| అణిమా మహిమాచైవా | 191 |
| నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి | 192 |
| వృద్ధస్యతరుణీ విషం | 193 |
| అష్టభోగాః ప్రకీర్తితాః | 194 |
| ఆయే దుఃఖం వ్యయే దుఃఖం | 195 |
| సర్వాంగా దుర్జనే విషం | 196 |
| మిత్రదండ మభాషణం | 197 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| తల్లికల్గిన యాత్రల తలపు లేల | 198 |
| సంఘే శక్తీ కలౌయుగే | 199 |
| మగువ కేలనగలు మనసిచ్చు మగడున్న | 200 |
| విలువ తెలిసి చదువు తెలుగు బిడ్డ | 201 |
| నరుడు మెచ్చెనేని నారాయణుడు మెచ్చు | 202 |
| నాల్క దాటిన మాటలు నగరు దాటు | 203 |
| కాము శక్తి నోర్వ గలరె జనులు | 204 |
| పుట్టినింటికి కడుగూర్చు పొలతియెపుడు | 205 |
| మగనిపై కూర్మి అధికంబు మగువకెపుడు | 206 |
| ఇంతింతై వటుడింతయై | 207 |
| పరమేశా గంగ విడువు పార్వతిచాలున్ | 208 |
| కుంజర యూధంబు దోమకుత్తుక జొచ్చెన్ | 209 |
| ఉభయం నాశమే దినం | 210 |
| మౌనాత్సత్యం విశిష్యతే | 211 |
| మాతా గౌరవేణాతిరిచ్యతే | 212 |
| సర్వ వర్ణేషు సాక్షిభిః | 213 |
| జాయంతే వర్ణ సంకరాః | 214 |
| గురుతల్ప సమం విదుః | 215 |
| కవితా వనితా చాపి బలాత్కారం నసహ్యతే | 216 |
| నవగోప్యామనీషిభిః | 217 |
| చత్వారస్స హజాగుణాః | 218 |
| జూములు లెక్కకెక్కునటు సల్పనికాలములెల్ల వ్యర్థముల్ | 219 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| బ్రహ్మచారీ నమోస్తుతే | 220 |
| వినాశకాలే విపరీత బుద్ధి | 221 |
| బుద్ధిః కర్మాను సారిణి | 222 |
| బుద్ధిః కర్మాను సారిణి | 223 |
| బుద్ధిః కర్మాను సారిణి | 224 |
| దుర్బలస్య బలం రాజా | 225 |
| జనులు మోక్షమునకు జనుదు రధిప | 226 |
| యధా రాజా తథా ప్రజా | 227 |
| సప్తైతే మోక్షదాయకః | 228 |
| వినయము నివియెతెచ్చునుర్వీనాథా | 229 |
| విను మధురాహారంబు గొనుటయు | 230 |
| సప్త వ్యసనముల జనదుతగుల | 231 |
| సర్వే గుణాం కాంచన మాశ్రయంతి | 232 |
| సీలం పరం భూషణం | 233 |
| ఏడు విడిచి వర్తించు వాడు వివేక ధనుడు | 234 |
| సత్యం నాస్తి పరం వరం | 235 |
| వందనీయా నిరంతరం | 236 |
| కీర్తనం కలినాశనం | 237 |
| దుస్వప్నం తస్య నశ్యతి | 238 |
| దానమేకం కలౌయుగే | 239 |
| అతోధన్య తమోమతః | 240 |
| గౌరీ తుల్యాం పతివ్రతా | 241 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| స్వర్గే సౌఖ్యాని భుజంతే | 242 |
| మతములందున వేదాంత మతమె మతము | 243 |
| నిత్యం పాదాభి వందనం | 244 |
| ఏతత్పండిత లక్షణం | 245 |
| జలేస్మిన్ సన్నిధింకురు | 246 |
| ప్రభాతే కర దర్శనం | 247 |
| భరత ఖండంబు చక్కని పాడియావు | 248 |
| పూర్వ జన్మ కృతం పాపం | 249 |
| పంచైతే పితర స్మృతాః | 250 |
| లలాట లిఖితారేఖా పరిమాష్టుం నశక్యతే | 251 |
| క్రోధము తపమున్ జెరచును | 252 |
| బ్రహ్మతేజో బలం బలం | 253 |
| శత హస్త సమాహారః | 254 |
| శాంతి తుల్యం తపోనాస్తి | 255 |
| మనుష్యా జీవిత క్షయం | 256 |
| త్యజాశు కోపం సుఖ ధర్మ నాశనం | 257 |
| సర్వం క్రోధోప కర్షతి | 258 |
| బుద్ధిం రూపం బలం పుత్రాన్ | 259 |
| ధన్య మాతా పితా ధన్యో | 260 |
| వకారః పంచ కోపేతః | 261 |
| యధా మాంసం యాధా సురా | 262 |
| గురుస్థానే వినశ్యతి | 263 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| గురు శాపము తీర్పలేరు కుంభినిలోనన్ | 264 |
| సుసీలో భవ ధర్మాత్మా | 265 |
| గచ్ఛన్ పిపీలికో యాతి యోజ నానాం శతైరపి | 266 |
| విదితే చాపి కర్తవ్యం | 267 |
| షడ్విధం మిత్ర లక్షణం | 268 |
| పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్ | 269 |
| సుఖస్యానం తరం దుఃఖం | 270 |
| క్షణం చిత్తం క్షణం విత్తం | 271 |
| వినుమెన్ని ఉపాయములను వెదలునె అధిపా | 272 |
| ధర్మ సంతాన వర్ధనః | 273 |
| చెల్లి ఉండియు సైరణ చేయునతడు | 274 |
| వైద్య రాజ నమస్తుభ్యం | 275 |
| అహింసా ప్రథమం పుష్పం | 276 |
| అహో దుర్జన సాంగత్యం | 277 |
| వృద్ధా శిష్యా గురుర్యువా | 278 |
| యాదృశీ భావనా యస్యా త్తస్మాద్భవతుతాదృశీ | 279 |
| యధానన్నైవ జాయతే | 280 |
| అసం సర్గేణ ధీమతాం | 281 |
| శరీర మాధ్యంఖలు ధర్మ సాధనం | 282 |
| శరీర మాధ్యంఖలు ధర్మ సాధనం | 283 |
| నహివంధ్యా విజానాతి | 284 |
| కలౌకేశవ కీర్తనాత్ | 285 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| పునర్జన్మ నవిద్యతే | 286 |
| పరోపకారాయ పుణ్యాయ పాపాయ పరపీడనం | 287 |
| శ్లోకార్ధేన ప్రవక్ష్యామి | 288 |
| ఉత్తమం తత్వ చింతాచ | 289 |
| వైద్యో నారాయణో హరిః | 290 |
| తరుణి తోడ పొత్తు తగదు తగదు | 291 |
| జకారా పంచ దుర్లభాః | 292 |
| యతో ధర్మస్థతో జయః | 293 |
| మరణాంతంచ జీవితం | 294 |
| అపుత్ర స్యర్గతిర్నాస్తి | 295 |
| ఉద్యోగం పురుష లక్షణం | 296 |
| అవస్య మనుభోక్తవ్యం | 297 |
| బ్రాహ్మణో భోజన ప్రియః | 298 |
| సంశయాత్మా వినశ్యతి | 299 |
| సాధూనాం దర్శనం పుణ్యం | 300 |
| దుశ్శీలో మాతృదోషేణ | 301 |
| ధన్యా మాతా పితా ధన్యా | 302 |
| ఐశ్వర్యస్య సమగ్రశ్య | 303 |
| జిహ్వాదగ్ధా పరాన్నేన | 304 |
| విద్యా మిత్రం ప్రవాసేషు | 305 |
| చండాలః పక్షిణః కాకః | 306 |
| విదేశేహి ధనం విద్యా | 307 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| అదాన దోషేణ భవేద్దరిద్రః | 308 |
| అన్నాశ్రితాని భూతాని | 309 |
| జ్ఞాన వృద్ధా వయోవృద్ధా | 310 |
| మద్వయం భద్వయం చైవ | 311 |
| బృహ దారణ్యకం దశ | 312 |
| యేన బద్ధో బలీరాజా | 313 |
| బదరీసదృశం తీర్థం నభూతో నభవిష్యతి | 314 |
| కృతే ముక్తి ప్రదాప్రోక్తా | 315 |
| అశ్వమేధ సహస్రాణి | 316 |
| పురాణాంతేశ్మశానాంతే శృంగారాంతే యామతిః | 317 |
| వసవో నామభిస్తృతాః | 318 |
| ద్రాజానం దైవతం గురుమ్ | 319 |
| జకారాః పంచ దుర్లభాః | 320 |
| హతమ శ్రోత్రియం శ్రాద్ధం | 321 |
| మోక్ష మిచ్ఛేద్ జనార్దనాత్ | 322 |
| గతిస్త్వం గతిస్త్వంత్వమైకా భవాని | 323 |
| విద్యాం వివాదాయ ధనం మదాయ | 324 |
| ఆస్థానా యుషియుజ్యతే | 325 |
| రాజర్షిశ్చ క్రమావరాః | 326 |
| ఉపతిష్టంతి సిద్ధయః | 327 |
| శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే | 328 |
| యోమే గర్భ గతస్యాపి | 329 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| కృతాయాం క్షణి కాశాపం | 330 |
| అత్యుత్కటైః పుణ్య పాపైరిహైవ ఫలముచ్యతే | 331 |
| సభా సప్తాంగ లక్షణం | 332 |
| లక్షణం సుఖ దుఃఖయోః | 333 |
| ఏక సంధాన కర్తవ్యం | 334 |
| ధర్మస్యచ ధనస్యచ | 335 |
| మకారా దశచంచలాః | 336 |
| అశ్రద్ధా పరమం పాపం | 337 |
| క్షమా దానం క్షమా యజ్ఞః | 338 |
| నా విష్ణు పృథివీ పతిః | 339 |
| మర్జాల భక్షితే దుఃఖం | 340 |
| సకారః సప్త దుర్లభాః | 341 |
| యవ్వనాని ధనానిచ | 342 |
| అనాచార హతం కులం | 343 |
| పంచరత్నాని భారతే | 344 |
| హిరణ్యాయ నమోనమః | 345 |
| కన్యకు నారు కుచంబులు | 346 |
| సీమన్తినీషు కాకాన్త | 347 |
| హర్ష స్థాన సహస్రాణి | 348 |
| శిష్య వృత్తాప కారకాః | 349 |
| కేశవం ప్రతి గచ్ఛతి | 350 |
| కథా లోకేషు ప్రచరిష్యతి | 351 |

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| నాపగానాం మహోదధిః | 352 |
| ధర్మాద్రాజ్యం ధనం సౌఖ్యం | 353 |
| యాన్తి న్యాయ ప్రవృత్తిస్య | 354 |
| సత్యాచార మనుష్యాణాం | 355 |
| తత్రమిత్ర నవస్తవ్యం | 356 |
| వక్తాశ్రోతాచ దుర్లభాః | 357 |
| మాన ధాతా భవేందింద్రా | 358 |
| పంచలకారాం భార్యాం | 359 |
| కళత్రే భోజనే ధనే | 360 |
| కామేశ్వరాయ కామాయ | 361 |
| తతఃస్సిద్ధిం నగచ్ఛతి | 362 |
| యస్యార్థాస్సచ పండితాః | 363 |
| ఏష ధర్మ సనాతనః | 364 |
| బ్రహ్మ సత్యం జగన్మిధ్య | 365 |
| శ్రీరామో బ్రహ్మతారకం | 366 |
| రూపస్యా భరణం గుణః | 367 |
| నమస్కార ప్రియోభాను | 368 |
| ఆదిత్యస్య నమస్కారం | 369 |
| మోక్షద్వారే ద్వార పాల | 370 |
| నదాతా నరకంవ్రజేత్ | 371 |
| మరణ్య సదృసం గృహం | 372 |
| బ్రతికి ఉండిన శుభములు బడయవచ్చు | 373 |


ముందు చూపు లేని వారిని ముప్పు యెప్పుడూ వెంటాడుతుంది

| శ్లోకము | శ్లోకం నెం |
|---|---|
| రావణేన సురక్షితః | 374 |
| కలిస్తస్య కరోతికిమ్ | 375 |
| వసంతే యవ్వనా వృక్షాః | 376 |
| సీలమే వాత్ర కారణం | 377 |
| కవినా విభునాచ విభాతి సభా | 378 |

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు



మరువబోకు మీవు మంచి మాట అను పుస్తకమునకు మాజీ ప్రధాని సోదరుడు పి.వి. మనోహర్ రావు గారితో త్యాగరాయ గాన సభలో ఉత్తమ గ్రంధంగా అవార్డు ఇచ్చి సన్మానం చేయు సందర్భంలోని చిత్రం

# అంకితం




ఇలవేల్పు ఆరాధ్య దైవం

## శ్రీ తిరుమల రాయస్వామి గార్కి

ఆధ్యాత్మిక గురువు

## కీ.శే. శ్రీ తిమ్మయ్య స్వామి గారి

పాద పద్మాలకు సవినయంగా సమర్పిస్తున్నాను

# మహనీయుల మహితోక్తుల మణిహారం


| | | |
|---|---|---|
| రచయిత సేకరణ | - | సన్నిధి జనార్దన స్వామి<br>ధర్మ ప్రచారకులు, జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు<br>వనస్థలిపురం, హైదరాబాద్. ఫోన్: **9949996942** |
| ప్రచురణ/కాపీరైటు□ | - | చెరుకూరి గ్రూప్, వనస్థలిపురం,<br>హైదరాబాద్-70. |
| ప్రథమ ముద్రణ | - | **1000** ప్రతులు |
| ప్రతులకు | - | సన్నిధి జనార్దన స్వామి<br>**H.No. B-978,**<br>ఎన్.జి.వోస్ కాలనీ,<br>వనస్థలిపురం, హైదరాబాద్ - **500070.**<br>Ph : **9949996942** |
| **DTP,** ముఖచిత్ర<br>కళా రూప కల్పన | - | చి॥ షబ్బీర్ అహ్మద్,<br>సీనియర్ ఎగ్జిక్యూటివ్, చెరుకూరి గ్రూప్ |
| వెల | - | రూ॥**100/-** |

శ్రీరస్తు శుభమస్తు

శ్రీ రామ చంద్ర పరబ్రహ్మణేనమ

## ముందు మాట

యీ మహనీయుల మహితోక్తుల మణిహారం వ్రాయుటకు ముందు నుండి మంచి మంచి శ్లోకాలు నీతివంతమైన పద్యాలు వ్రాశి పెట్టుకునే వాడిని. ఇటీవల ఒకరోజు మా బంధువు శేషాచార్యులు గారు "ధర్మో రక్షతి రక్షిత" అను వాక్యానికి పూర్వాపరాలు ఏమి, ఈ వాక్యం ఎక్కుడున్నదని అడిగెను, మళ్ళీ చెబుతానని అంటిని. దైవికంగా రామాయణం నా ముందర ఉండడం దానిని అలా త్రిప్పుతుండగా రామాయణంలో యీ శ్లోకం కనుపించడం। ఇలా మనం మాట్లాడే ప్రతి వాక్యానికీ మూలాలు ఉన్నవి కనుక అవి అన్ని సేకరించాలనే సంకల్పం కలుగడం అవి శ్రీయుతులు శ్రీ రామారావు గార్కి చూపించి కొన్ని వినిపించగా వారు చాలా ఆనందం చెంది ఇటువంటి మహాత్ముల సూక్తులు సేకరిస్తే బాగుంటుందనుకుంటూ ఉండేవాడను, ఆ పని మీరు చేసినారు చాలా బాగుంది, నేను ప్రచురణ చేస్తాననడం జరిగింది. యీ గ్రంథం యీ విధంగా రూపుదిద్దుకోవడం జరిగింది. నాకు మొదటి నుండి మంచిని తెల్పాలని, మార్పు రావాలనీ నాకు కొండంత ఆశ. అందువల్లనే దివ్య సూక్తులు అను పేరుతో 108 సూక్తులను ఏరి 1996లో భాగవతం పూర్తి అయిన సందర్భంలో వేయి పుస్తకాలు ప్రింటు చేసి భక్తులకు పంచడం జరిగింది. తర్వాత ఒక సందర్భంలో తారా మనోహర్ గారు ఏమయ్యా! "మాట మాట్లాడితే పద్యాలు వ్రాస్తావే, ఒక గ్రంథం వ్రాయరాదా" అని నన్ను కార్యోన్ముఖుని చేయడం "మరువ బోకు మీవు మంచి మాట" అను 200 పద్యాలతో పుస్తకం వ్రాయడం, దానికి విశ్వసాహితీ సంస్థ వారు ఉత్తమ గ్రంథంగా ప్రకటించి, త్యాగరాయ గాన సభలో సన్మానం చేసి, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారి తమ్ముడు పి.వి. మనోహర్ రావు గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేయడం 2500లు బహుమతి ఇవ్వడం జరిగింది.

తర్వాత హైదరాబాదులో అనేక సందర్భాలలో అనేక సభలలో ఉపన్యసించడం, మా ఉపన్యాసాలు దూరదర్శన్‌లో ప్రసారాలు జరగడం, సన్మానాలు పొందడం జరిగింది. ఇంత తొందరగా మా ద్వితీయ గ్రంథం ముద్రణ జరగడమునకు, కారణము దైవనిర్ణయమో లేక ప్రజలకు మంచి సూక్తులు లభించే అవకాశాలు నా నుండి అందించే అవకాశం కల్పించిన భగవంతునికి సర్వదా కృతజ్ఞతలు తెల్పుతున్నాను. ఏమి జరిగినా దైవానుగ్రహం గాక వేరే ఏమున్నది యీ గ్రంథాన్ని గూర్చి. యీ గ్రంథం గొప్పతనాన్ని గూర్చి నేను చెప్పుట కంటే మా మిత్రులు అభిప్రాయాలు వ్రాసిన వారే బాగా తెలియజేసినారు. యీ గ్రంథానికి అభిప్రాయాలు అడిగిన వెంటనే వ్రాసి యిచ్చిన పండితులు శ్రీ దత్తాత్రేయ శర్మ శతావధాని గారు మంచి సూచనలు ఇచ్చారు. వీరికి శ్రీయుతులు శ్రీ శేషం రామానుజా చార్యులు గార్కి అష్టావధాని శ్రీయుతులు శ్రీ ధనంజయ గార్కి, శ్రీ పాండురంగ ప్రసాద్ గార్కి, శ్రీ తారా మనోహర్ రావు గార్కి, శ్రీయుతులు గ్రంథ రచనానికి ప్రథమ కారకులైన శ్రీ శేషాచార్యులు గార్కి, శ్రీయుతులు ఆచార్య వేణు సారు గార్కి, శ్రీయుతులు శ్రీ ఆచార్య వాసుదేవ గార్కి, శ్రీ వి. రామశేషయ్య గార్కి, గౌరవనీయులైన వీరందరికి పేరు పేరున సవినయంగా నమస్సుమాంజలులు సమర్పించుకుంటున్నాను.

చివరిగా చిన్న మాట నేను కనీసం ఎలిమెంటరీ స్కూలుకు కూడా వెళ్ళలేదు. కవిత్వం జ్యోతిష్యము ఇవి అన్నీ ఇంటిలో మా తండ్రి దగ్గరనే విద్యనభ్యసించినాను వారి ఆశీర్వాదం వల్లను దైవానుగ్రహం వల్లను కవిగా పండితునిగా జ్యోతిష్యునిగా ఉపన్యాసకుడుగా నేను రాణిస్తున్నానంటే ఇదంతా వారి ఆశీర్వాదమేనని నమ్ముచున్నాను.

**1972** ఎన్.టి. రామారావును గూర్చి పద్యాలు వ్రాయడం వారి చేత ప్రశంసింపబడడం **1995** జూన్‌లో శతావధాని శ్రీ దత్తాత్రేయ శర్మ గారితో ధర్మ ప్రచారకులు, అను బిరుదుతో ఘనంగా సన్మానం పొందడం ఎప్పుడూ మరువలేని మధుర ఘట్టాలు. మా రచనల ద్వారా కొంత మందైనా సాత్విక సంపన్నులై న్యాయ మార్గంలో ధర్మ మార్గంలో నడుచుకోవడానికి దోహద పడినాయంటే నా జన్మకు సార్థక చేకూరినట్లు సంతృప్తి పడగలనని సవినయంగా

మనవి చేసుకుంటున్నాను.

దీనిని యీ గ్రంధాన్ని చక్కగా అందంగా DTP తయారు చేయడంలో ఎంతో కృషి చేసిన చి॥ షబ్బీర్ అహ్మద్, ముస్లిం అయినా వేద ప్రామాణికమయిన యీ సర్వ శాస్త్ర సారమయిన ఉత్తమ గ్రంధాన్ని తయారు చేసి ఇచ్చిన కబీర్ లాంటి షబ్బీర్‌కి భగవంతుడు ఆయురారోగ్యంబులు, సుపుతృలను, అర్ధికాభివృద్ధిని కలిగించాలని దేవుని ప్రార్ధిస్తూ మనఃస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

వదాన్యులు శ్రీయుతులు శ్రీ చెరుకూరి రామారావుని గూర్చి సవినయంగా కొన్ని విషయాలు. వారు వారి మాటలలో ఎంతో గొప్ప నీతి ప్రజలు బాగు పడాలనే తపన వారికేదో చేయాలనే ఆలోచనలు గల గొప్ప దాత. ఆ ఆలోచనతో ఎంతో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదలి అందరికీ చేతనైనంత మేలు చేయాలనే తపనతో చెరుకూరి గ్రూప్ కంపెనీలు, చెరుకూరి ఫైనాన్సు, చెరుకూరి స్వర్ణాంజలి (బంగారు షాపులు), చెరుకూరి రియల్ ఎస్టేట్, చెరుకూరి మీ-సేవ లాంటి సంస్థలు ప్రారంభించి అన్నింటిలో అభివృద్ధిని గాంచుటే గాక ఎందరికో ఉపాధి కల్పిస్తూ ఎందరికో ఆదర్శవంతంగా సుఖ జీవితం గడుపుతున్న ఆదర్శవంతులు. వారి మాటలలో ఎన్నో గొప్ప శాస్త్ర ప్రమాణాలు గోచరించును అందులో ఒకటి రెండు మాత్రం ఉదహరిస్తాను. చాలా మంది దానం చేస్తే ధనహీనులమౌతా మనుకుంటుంటారు అది చాలా పొరపాటు దాత ఎప్పుడూ దరిద్రుడు కాడు అలా దరిద్రులయ్యే అవకాశాలే ఉంటే శిబి చక్రవర్తి దానకర్ణుడు బలిచక్రవర్తి, రఘు మహారాజు దరిద్రులు కాలేదే, కారు కూడా, ఒక రైతు ఒక బస్తా ధాన్యం భూమిలో విత్తితే వంద బస్తాల ధాన్యం వస్తుంది. విత్తనం విత్తడానికి పిసనారివైతే నీకు ధాన్యం ఎలా వస్తుంది అని అంటుంటాడు యీ భావాన్ని చాలా మంది పాటించలేకపోతున్నారు. ఇంకో విషయం ఆయన కార్లో ప్రయాణించునప్పుడు రోడ్డుపై కుక్కలు కుందేళ్ళు లాంటి అడవి జంతువులు వాహనాల క్రింద పడి మరణించే వాటిని గురించి చాలా బాధతో కార్లో పార గునపం

పెట్టుకోవాలనిపిస్తుంది అని అన్నాడు దీనికి శాస్త్రాధారంలో

శ్లో॥ దరిద్రాయ కృతం పాపం, శూన్యలింగస్య పూజనం
అనాథ ప్రేత సంస్కారం - అశ్వమేధ సమం విదుః

తా॥ అని చెబుతుంది శాస్త్రం. దిక్కులేని శవాన్ని ఖననం చేయడం అశ్వమేధ యాగం చేసినంత పుణ్యమని శాస్త్రం చెబుతుంది వారి మాటలు వారి ఆచరణలు అందరికీ ఆమోద యోగ్యమైనవి అవి నాకు చాలా సంతోషాన్ని చేకూర్చినది ఇలాంటివి చెప్పాలంటే కోకొల్లలు ధనవంతులకు దాతృత్వం ఉండడం చాలా అరుదు.

గీ॥ ధనము కలవారు యెందరో - ధరణి కలరు
దాన గుణమున్నవారలు - ధాత్రిలేరు
ఒకటి గాకను రెంటిని, వదలకుండ
పుస్తకాలను ముద్రించె. పుణ్య మూర్తి

గీ॥ రామరావను పుణ్యుండు. రయముతోడ
పుస్తకంబును ముద్రించె. పుణ్యుడతడు
నాదురచనలు రెండింటి. నాణ్యముగను
అడుగకుండనె ముద్రించె. ఆఢ్యుడతడు

గీ॥ వారికేమివ్వగలవాడ. వసుధ నేను
వారి యభివృద్ధి కాంక్షింతు. వదలకుండ
దేవదేవుని ప్రార్థింతు. దినదినంబు
పరగ చెరుకూరి సంస్థల బాగుకోరి

ఇట్లు

**సన్నిధి జనార్దన స్వామి**
జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు
ఫోన్ - 9949996942

# రచయిత సన్నిధి జనార్దన స్వామి సంక్షిప్త పరిచయం

| | | |
|---|---|---|
| జననము | - | **6-9-1943** |
| స్వగ్రామం | - | కర్నూలు జిల్లా కర్లకుంట (కళలకుంట) గ్రామం |
| సహధర్మ చారిణి | - | శ్రీమతి కోకిలవేణమ్మ |
| సంతానం | - | పుత్రికా, పుత్రుడు |
| పుత్రిక | - | లక్ష్మిదేవమ్మ - భర్త లోకనాథ స్వామి, దత్త పీఠాధిపతి గురువు. వీరి సంతానం భాను ప్రకాష్, శ్రీరంగ ప్రసాద్, శ్రీవిద్య |
| పుత్రుడు | - | సన్నిధి శ్రీకాంత్ వీరి ధర్మపత్ని అంజనీ దేవి వీరి పుత్రిక శ్రీవిద్యాధరి |

పుత్రుడు కర్నూలు మునిసిపల్ హై స్కూలులో తెలుగు పండితుడు. ప్రస్తుతం నేను ఎన్.జి.వోస్. కాలనీలో జ్యోతిష పండితుడుగా జాతకాలు వ్రాయడం ఉపన్యాసాలలో పాల్గొనడం గ్రంథ రచనలు.

ముద్రిత గ్రంథములు

1. మరువబోకు మీవు మంచి మాట - రెండు వందల పద్యాలతో పద్య రచన
2. మహనీయుల మహితోక్తుల మణిహారం - రచన సేకరణ

అముద్రిత గ్రంథాలు

3. రామాయణంలో రహస్యాలు రసమయంగద్య రచన
4. శ్రీమద్భగవద్గీతామృత పానం భవ సాగర తీరం వచనంలో
5. ప్రాచీన గ్రంథాలు ఏమంటున్నాయి, ఆగండి ఆడపిల్లల పేర్లు ఆలోచించి పెట్టండి.

ఇవి గాక అనేకానేక పత్రికలలో వ్యాసాలు, అనేక గ్రంథాలకు అభిప్రాయాలు వ్రాయడం అనేకానేక సన్మానాలు శ్రీయుతులు శ్రీ గండ్లూరి దత్మాత్రేయ శర్మ శతావధాని గారితో **1995** ధర్మ ప్రచారకులు అను బిరుదుతో సన్మానం పొందడం ఇంకా అనేకానేక సన్మానాలు పొందడం జరిగినవి.

అముద్రిత రచనల ముద్రణకు దాతల సహకారం కోరుచున్న

మీ **సన్నిధి జనార్దన స్వామి**

ధర్మ ప్రచారకులు, వనస్థలిపురం, హైదరాబాద్.

## హితేన సహితం సాహిత్యం

### (ప్రచురణకర్త మనోగతం)

హితేన, హితముతో (మంచి) కూడిన సాహిత్యము, మంచిని పెంచేదే సాహిత్యము గద్యము, పద్యము, నాటకము, కావ్యము, శ్లోకము, గేయం ఇవియన్నియు, సాహిత్య రూపాంతరములే. ఇపుడు మీ చేతిలోనున్న పుస్తకము, ఉదాహృత లేక ఉదాహరణల సంకలనమే (స్వీయ రచన కాదు). రామాయణ, భారత, భాగవత, భగద్గీత, వేద పురాణాది కావ్యములలో చెల్లా చెదరుగా శ్లోక పద్య, సూక్తి, సుభాషితముల నన్నింటిని, మనలో మంచిని పెంచేవి, మనలోని అజ్ఞాన తిమిరాన్ని పారదోలటానికై వెలింగించే విజ్ఞాన జ్యోతులే, మన జీవితానికి మార్గ దర్శకాలే, అలనాటి వ్యాస వాల్మీకి, విదుర, శుక శౌనకాది, ఋషుల కాళిదాసాది మహాకవుల హితోక్తుల మణిహార రూపమే యీ ఉద్గ్రంథము.

ఈ గ్రంథ సంపాదకులు శ్రీమాన్ సన్నిధి జనార్దన స్వామి గారు, సార్థక నామధేయులు. సత్+నిధి = సన్నిధి (మంచినిధి) జనార్దనః = సముద్ర మధ్య మందుండెడి నసురలను పీడించువాడు, జనార్ధనుడని అమర కోశము చెబుతున్నది, నేటి ఆధునిక సమాజములోని, రాక్షసత్వాన్ని, తుదముట్టించి, మానవునిలో దైవీ భావాన్ని ఆవిష్కరించాలనే సత్ సంకల్పంతో ఎంతో శ్రమకోర్చి, మూడు వందలకు పైగా, హితోక్తులనే మంచి ముత్యాలను సేకరించి, అర్ధ సందర్భ యుక్తంగా, మనకు అందజేసిన స్వామి వారు, సార్ధక నామధేయులని నా అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఈ కాలనీ వాసులైన వారితో నాకు **20-25** సం॥ పరిచయమే కాదు, సాన్నిహిత్యం ఏర్పడింది. వీరు జ్యోతిష్య, వాస్తు శాస్త్రజ్ఞులే కాదు మంచి పౌరాణికులు, భగవద్గీత, రామాయణాది కావ్యాలలోని శ్లోకాల, బాహ్యార్ధంతో బాటు, అంతరార్ధాన్ని అందులోని రహస్యాలను విడమరిచి, నాలాంటి సామాన్యులకు కూడా అర్ధమయ్యే విధంగా, వ్యాఖ్యానించగల మేధావిగా నేను భావిస్తాను. ఆ పరాత్పరుడే వరదానంగా ప్రసాదించిన, వారి కంచు కంఠ స్వరంలో ఏదో వశీకరణ మంత్రం అందరినీ, పరవశింపజేస్తుంది.

గతంలో "మరువబోకు మీవు మంచిమాట" అనే మకుటంతో వ్రాసిన వారి శతకము ఉత్తమ శతకముగా, ప్రశంసలకు పాత్రమైనందుకు, ప్రచురణ కర్తలుగా, మేము ఆనందిస్తూ, వారిని అభినందిస్తున్నాను.

నేటి ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక సమాచార యుగంలోని సమాజంలో, అవినీతి, అభద్రత, అన్యాయాల వలయంలో జనులు విల-విల లాడుతున్న తరుణంలో, ఊరికే సమాజాన్ని తిట్టుకుంటూ కూర్చోకుండా, మనకు సాధ్యమయ్యే మంచిని పంచాలనే నా ప్రయత్న ఫలితమే స్వామి వారి సంకలన ప్రచురణ.

ఫలశృతి

ఇందులోని **378** హితోక్తులలో కనీసం ఒక సుభాషితాన్నైనా, జీర్ణించుకొని జీవితంలో ఆచరిస్తే చాలు, మా ప్రయత్నం ఫలించిందని ఆనందిస్తాను. శుభం భూయాత్.

లోకాః సమస్తా సుఖినో భవంతు।
సమస్త సన్మంగళానీ భవంతు॥

తథాస్తు

ఇట్లు మీ
**చెరుకూరి రామారావు**
చెరుకూరి గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు

# ధర్మో రక్షతి రక్షిత

ఈ సకల చరాచర సృష్టికి కర్తయైన సర్వాంతర్యామి, పరాత్పరుడు, కేవలం మానవునికి మాత్రమే తన మనోభావాలను వ్యక్తపరిచే అపురూప శక్తి, 'వాక్' శక్తిని ప్రదానం చేశాడు. ఆ శక్తినే మనం 'భాష' అంటాము. మానవుడు తన మనోబావాలను తోటి మానవునికి వ్యక్తపరుచునపుడు చేసే సార్థక ధ్వనినే 'భాష'యని మన భాషా శాస్త్రజ్ఞులు నిర్వచించారు.

ఈ భాష మాధ్యమంగా నేటి నవ నాగరిక మానవుడు వక్తగా, ప్రవక్తగా, పౌరాణికుడుగా, పీతాధిపతిగా, ఉపాధ్యాయుడిగా, గాయకుడిగా, తన ఉపన్యాస శక్తితో శ్రోతలను, శిష్యులను దర్శకులను ప్రభావితం చేస్తున్నాడు.

వక్త లేక ఉపన్యాసకుడు తన మనోభావాలను వ్యక్తపరుచునపుడు, తన భావాల సమర్థనకై లేక నిజ నిర్ధారణకై, మహనీయుల హితోక్తులను (ఉదాహృతాలు) సంధర్భోచితంగా ఉటంకించి తన అభిప్రాయానికి అర్థ భావ వైశాల్యాన్ని ఇచ్చి, శ్రోతలను, శిష్యులను, అభిమానులను, దర్శకులను ప్రభావితం చేసి, తన వాక్పటిను ఇనుమడింప జేస్తున్నాడు. గౌరవాన్వితుడవుతున్నాడు.

ఈ క్షేత్రంలో కార్యరతులైన వారి సౌలభ్యం కొరకే, శ్రీమాన్ సన్నిధి జనార్దన స్వామి గారు, ఎంతో శ్రమకోర్చి "మహనీయుల మహితోక్తుల మణిహారం" శీర్షికతో, కల్పవృక్షము, కామధేనువు లాంటి ఉదాహృత కోశాన్ని వెలుగులోకి తేవడం ఎంతో ముదావహము.

ఈ సంకలన గ్రంథము కేవలము భాషా పండితులకే కాదు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలోని అన్ని వర్గాల వారి "రెడి-రెఫరెన్స్" గా, ఉపయోగపడే పసందైన సంకలనం, సభా సమావేశాలకే కాదు సాధారణంగా జరిపే మన, మాట-ముచ్చటల్లో, ఇందలి కొటేషన్స్‌ను ప్రయోగిస్తే, వక్త యెడ శ్రోతకు గౌరవభావం ఇనుమడిస్తుంది.

ఈ సంకలన గ్రంథంలో మరో విశేషం

ఉదా॥ "ధర్మో రక్షతి - రక్షిత"
"పరోపకార పుణ్యాయ।
పాపాయ పర పీడనం"

"కృషితో నాస్తి దుర్భిక్షం" లాంటి ఏకపాద ఉదాహృతాలనే మనం ప్రయోగిస్తాం. కాని స్వామి గారు, శ్లోకం పూర్తి పాదాలను పూరించి సమయ సందర్భాన్ని, తాత్పర్యాన్ని వివరించడం విశేషం.

రామాయణ, భారత, భాగవతం, వేదోపనిషత్తులు, విదుర, కౌటిల్య నీతులనే పవిత్ర భారతీయ సంస్కృతి, సంప్రదాయ సలిలాలను 'కడవలో కడలిని' నింపిన చందాన, పాఠకునికి అందించిన సన్నిధి వారు ప్రశంసనీయులు.

సనాతన ధర్మాలంటే అభిమానించి, గౌరవించి, ఆచరించే సహృదయులైన మిత్రులు చెరుకూరి రామారావు గారు యీ గ్రంథాన్ని ప్రచురించడం వలన సంకలన కర్త శ్రమకు సార్థకతతో బాటు సనాతన నైతిక ధర్మాలకు తిలోదకాలిస్తున్న నేటి ఆధునిక సమాజానికి, కరదీపిక కాగలదని, చంద్రునికో నూలుపోగుగా వారి ప్రయత్నాన్ని, నిండైన మనస్సుతో గుండె లోతులోంచి తనివిదీరా అభినందిస్తున్నాను.

సర్వేజనా సుఖినో భవంతు।
సర్వే సుజనా సుఖినోభవంతు॥
సమస్త సన్మాంగాళాని భవంతు

తథాస్తు

ఇట్లు

**టి. తారా మనోహర్**

విశ్రాంత అధ్యాపకులు

ఎన్.జి.వోస్. కాలనీ, వనస్థలిపురం, హైదరాబాదు - 70.

## బ్రహ్మశ్రీ ఫణిదెపు పాండురంగ ప్రసాద్

బి.యే., హెచ్.డి.సి

ప్రముఖ కవి, విశ్రాంత ఆఫీసరు
ఆంధ్రప్రదేశ్ సచివాలయము
హైదరాబాదు.

ఇంటి నెం. **6-3-1238**,
యన్.జి.వోస్. కాలనీ,
వనస్థలిపురం, హైదరాబాద్ - **70.**


## అభినందన మందారాలు

"మహనీయ మహితోక్తుల మణిహారం" అనే గ్రంధాన్ని శ్రీమాన్ సన్నిధి జనార్ధన స్వామి గారు సంకలనం చేసి రచించారు. ఇందులో మహర్షి వాల్మీకి రచించిన సంస్కృత రామాయణం, వ్యాస మహర్షి రచించిన సంస్కృత మహా భారతం, ఇంకా భాగవతం, నీతి శాస్త్రం, పంచ తంత్రం, కాళిదాస చరిత్రము, అమరము, మానవ ధర్మ చంద్రిక, సాముద్రిక శాస్త్రం, వివేక చూడామణి, వివాహ మంత్రాలు, భర్తృహరి సుభాషితాలు, శ్రీనాధ చరిత్ర, గయోపాఖ్యానం, మనుస్మృతి, జీ,బ్ర,రా, సారామృతం, శ్రీకృష్ణ కర్ణామృతం, మొల్ల రామాయణము, అధర్వణ వేదం, ఉపనిషద్వాక్యము, శ్రీ కృష్ణ రుక్మిణీ సంవాదము, కుమార సంభవము, ఆది శంకరాచార్య బోధనలు, ముక్తి కోపనిషత్తు, నిరాలంబోపనిషత్తు, బోధాయన ధర్మ సూత్రాలు, భక్తి నివేదన మాస పత్రికలు, గరుడ పురాణం, విష్ణు పురాణం, వరాహ పురాణం, స్కాంద పురాణం, వామన పురాణం, మత్స్య పురాణం, అనర్ఘ రాఘవం, ఇంకా, ఇంకా ఎన్నో గ్రంధాలు సంప్రదించి నేటి మానవునికి జీవిత గమనంలో ఉపయోగపడే **283** సంస్కృత శ్లోకాలు, **70**కి పైగా తెలుగు పద్యాలు సేకరించి, వానికి భావయుక్తమైన తాత్పర్యమును అనుసంధానించి ఈ రచన పూర్తి చేసి గొప్ప సాహసమే చేశారు శ్రీ జనార్ధన స్వామి గారు.

వీరు ఇంతకు పూర్వం శ్రీకాళహస్తిలో ఉండి ఆంధ్ర దేశమంతా భక్తి ఉద్యమాన్ని బహుళంగా ప్రచారం చేసిన శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారి శిష్యగణములోని వారు. వీరికి ఆధ్యాత్మిక చింతనము సంబంధించిన గ్రంధములతోను, మహామహులతోను విశేషమైన పరిచయం కలదు. వీరు

అక్కడక్కడ భక్తి ఉద్యమాలలో కూడ పాల్గొని, చక్కని ఉపన్యాసాలిచ్చి భక్తులను రంజింపజేసిన ఖ్యాతి వీరికి గలదు. ప్రస్తుతం వీరు వనస్థలిపురంలో జ్యోతిష పండితునిగా చెలామణి అవుతున్నారు. వీరు ఈ గ్రంథ రచనలో సేకరించిన మానవోపయోగ మహితోక్తులు పాఠకులకు బాగా ఉపయోగ పడగలవనుటలో ఎటువంటి సందేహము లేదు.

ప్రస్తుత కాలంలో నేటి యువత ఇన్ని గ్రంథాలను సంప్రదించటం గాని, చదివే సాహసం చేయుటకు గాని అవకాశాలు లేవు. ఇట్టి పరిస్థితులలో ఒకే గ్రంథంలో, అనేక గ్రంథాలలోని మానవోపయోగ మహితోక్తులను పాఠకులు చదివి, ఆకళింపు చేసుకొని, తమ నడతలను తగిన విధంగా చక్కబరచుకొనుటకు ఎంతో ఉపయోగపడుతుంది ఈ రచన. ఇన్ని గ్రంథాలు సంప్రదించి, ఇంత సమాచారాన్ని సేకరించి, పాఠకులకు అర్థమయ్యే విధంగా తాత్పర్యమును రచించి, అన్వేషకులకు అందిస్తున్న శ్రీమాన్ సన్నిధి జనార్ధన స్వామి గారి కృషిని బహుదా అభినందిస్తూ, వారికి భగవంతుడు ఇతోధిక శక్తినిచ్చి, వారి జీవితం ధన్యత జెందునట్లు ఆశీర్వదించుగాక! యని అభినందన మందారాలు అందజేయుచున్నాను.

ఇట్లు

**ఫణిదెపు పాండురంగ ప్రసాద్**

# మహనీయుల మహితోక్తుల మణిహారమునకు అభినందనలు

**ఆచార్య వాసుదేవ**
M.Sc., M.Phil., Ph.D., B.Ed.,
ప్రముఖ విద్యా-సామాజిక ఆధ్యాత్మిక శ్రేయోభిలాషి

శ్రీమాన్ సన్నిధి జనార్ధన స్వామి గారు నాకు ఎంతో ఆత్మీయులు. చాలా కాలము నుండియు సుపరిచితులు. సంస్కారవంతమయిన ఆద్యాత్మిక, ధార్మిక వంశమున జన్మించిన జ్యోతిష, వాస్తు, ధర్మ ప్రచారక పండితులు. తెలుగు సాహిత్యంలో పద్యానికి సంబంధించిన పదాలను ఎలా కావాలనుకుంటే అలా పలికించగల అనుభవజ్ఞులు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారి ద్విసహస్రావధానంలో పృచ్ఛకునిగా పాల్గొని అందరి ప్రశంసలు అందుకొనిరి. భగవద్గీత, భాగవతం, రామాయణములపై ధార్మిక ప్రవచనములు గావించిరి. అంతటి చరిత్ర కలిగిన “నిధి” వంటి సన్నిధి జనార్దన స్వామిగారు ఎంతో ప్రామాణికత కలిగిన వాల్మీకి, వ్యాస మహర్షి, భర్తృహరి, శ్రీనాధుడు, తెనాలి రామకృష్ణ కవి వంటి మహనీయుల మనసులను హారముగా చేసి వారి మనసుల హారాన్ని “మణిహారం”గా సంకలనము చేసి సూక్తులను చక్కని వివరణతో అందించిరి. వీరి కృషి ఎంతగానో అభినందించ దగినది. “ధర్మో రక్షతి రక్షిత” అని అందరికీ తెలుసు. పూర్తి శ్లోకం చాలా మందికి తెలియదు. అది ఎక్కడిదో కూడా తెలియదు. ఇటువంటి వివరణలు సుమారు 370 వరకూ అందించిరి.

భారతీయ సంస్కృతి పట్ల ఆదరణ, అవగాహన తగ్గిపోతూ అవహేళన పెరిగిపోతున్న నేటి ఆధునిక కాలంలో, తెలుగు వ్యవహార భాషకు కూడా దూరమవుతూ “టెక్నో” పేరుతో బి.టెక్, ఎమ్.టెక్‌లు పూర్తి చేసుకొని హైటెక్ పరుగులు తీస్తున్న యువతకు, వయసులో పెద్దలు అయిననూ భారతీయ సంస్కృతీ, ఆధ్యాత్మిక అనుభవములందు బాలురు మాత్రమే అయిన ఎందరికో ఇది పెద్దబాల శిక్ష వంటి ఉత్తమ గ్రంధముగా పేర్కొన వచ్చును. ముఖ్యముగా విద్యా నిలయములు అయిన పాఠశాలలు, కళాశాలలు యందు ప్రతి తెలుగు అధ్యాపకులు ఈ పుస్తకమును తప్పక కలిగి ఉండవలసినదే. 1. విద్వాన్ సర్వత్ర

పూజ్యతే 2. విద్యా దదాతి వినయం 3. ఆలస్యాదమృతం విషం 4. అతి సర్వత్ర వర్జయేత్ 5. తస్మాజ్జాగ్రత జాగ్రత 6. మాంగల్యం తంతు నానేన 7. జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ 8. గోమాతా నమోస్తుతే 9. అతి వినయం ధూర్త లక్షణం 10. ధన మదాంధుల కొలువేల తాపసులకు 11. పునర్జన్మ న విద్యతే 12. యతో ధర్మస్తతో జయ 13. సంశయాత్మా వినశ్యతి 14. సాధూనాం దర్శనం పుణ్యం వంటి సూక్తుల వివరణ నన్ను ఎంతగానో ఆకర్షించినది. వీటిని భయంకరమయిన కలియుగము నందలి నేటి ఆధునిక సమాజములో జాగ్రత్తగా చక్కని నైపుణ్యముతో అన్వయించుకొనిననాడు ఎన్నో సామాజిక సమస్యలు పరిష్కరించబడి శాంతి నెలకొనగలదు. నేడు వ్యక్తికి సమాజానికి శాంతి ఎంతో అవసరం. అందుకు ఈ పుస్తకము మార్గదర్శకత్వము వహించగలదని నా విశ్వాసము. అభినందనలు ఇక

ఆ॥వె॥ వారి జాక్షులందు వైవాహికము లందు
ప్రాణ విత్తమాన భంగమందు
జకిత గోకులాగ్ర జన్మ రక్షణ మందు
బొంక వచ్చు నఘము పొంద డనఘ

దీనిని శుక్రనీతి అందురు అని కూడ పేర్కొనిరి. ఈ నీతి ప్రకారము చెప్పిన సందర్భములలో ఇంచుమించుగా అన్ని రంగములు స్త్రీలు, వివాహములు, ధనము (బిజినెస్), ప్రాణ (హత్యలు), మాన (మానభంగములు), గోవులు, బ్రాహ్మణులు చేరిపోగా ఇంచుమించుగా అబద్ధాలు అడవచ్చును పర్వాలేదు, పాపం చుట్టుకోదు అని సందేశం ఇచ్చినట్టు అయినది. నా తండ్రిగారయిన శ్రీమత్తిరుల వేంకట శ్రీనివాసాచార్యులు గారు మరియు మా వంశ గురువు అయిన వేదమూర్తి బ్రహ్మశ్రీ అనుశ్రుత వైజ్ఞానిక పండితులు చల్లా కృష్ణమూర్తి శాస్త్రి గారు ప్రవచించిన మాటలు ఈ విధముగా ఉన్నవి.

శుక్రనీతి వక్రనీతి ఆయన అసురులకు గురువు గాని దేవతలకు కాదు.

మృత సంజీవనీ విద్య తన దగ్గర ఉన్నా, గురువు అయి ఉండి ఒక్క అసురుని కూడా కాపాడుకోలేకపోవడం, దేవతల చేతిలో సంహరించబడకుండా రక్షించలేక పోవడం శుక్రాచార్యుని నీతి నైపుణ్యములకు తార్కాణం. కావున, అటువంటి నీతిని ఎంతో దోషభూయిష్టము అయిన నేటి ఆధునిక సమాజములో అనుసరించరాదు అన్నదే సందేశము. ఎటువంటి సందర్భములలోను అసత్యము పలుకరాదు. కానిచో, విచారణలు ఎదుర్కోవలసివచ్చును. నిజము ఎన్నటికీ దాగదు. తరువాత తలదించుకోవలసి వచ్చును. దీనికన్నా, ఆచరించే నియమ, నిబంధనలలో స్పష్టముగా అంగీకారము కుదుర్చుకొనుట ఎంతైనా మంచిది. సత్య హరిశ్చంద్రుని జీవిత చరిత్రయే పాఠకులకు అందరకూ ఆదర్శము.

ఈ పుస్తకము సామాజిక సేవా దృక్పథమును కలిగి ఉన్న చెరుకూరి గ్రూపు వారిచే ముద్రించబడుచున్నదని తెలుసుకొని ఎంతో ఆనందించాను. చెరుకూరి గ్రూపు ఛైర్మన్ చెరుకూరి రామారావు గారు వారి కుటుంబ సభ్యులు డబ్బు మనిషికి ఎంత వరకో అంతవరకూ అవసరమేగాని డబ్బే మనిషి, డబ్బే లోకం కారాదు. సామాజిక-ఆధ్యాత్మిక విలువలు ఇంతకన్నా ముఖ్యమయినవి అనే మనస్తత్వంతోనే అందరి విశ్వాసాన్ని పొందగలుగుతున్న వ్యక్తులు. వారి సామాజిక కృషికి అభినందనలు. శ్రీమాన్ సన్నిధి జనార్ధన స్వామి గారికి ధన్యవాదములు తెలియజేస్తూ వీరిని "ఆధునిక మహనీయుల మణిహారం"గా లక్ష్మీ సరస్వతుల సమన్వయముగా భావిస్తున్నాను.

"సర్వే జనాః సుఖినో భవన్తు"

**ఆచార్య వాసుదేవ**

అష్టావధాని పరవస్తు ధనంజయ
M.A. (తెలుగు), M.A. (జ్యోతిషం), M.Ed.,
రిటైర్డ్ ప్రిన్స్‌పాల్

# మంగళాశాసనములు

ఉ॥ పువ్వుల నేరినట్లు, మరుమోహన వాహనగీతియట్లు, బల్
ముువ్వల మంజునాదములు పొల్పెసలారగ మ్రోగినట్లుగా
కవ్వము తోడజిల్కుచు నిగారపు వెన్నను దీసినట్లుగా
నివ్విధి సూక్తి మౌక్తికము లింపుగ మాలగ వాణికిచ్చితే!

ఆ.వె॥ పువ్వు పువ్వు నుండి మోదంపు మకరంద
మాని, తేనె తెట్టెనల్లినట్లు
బహుళ కావ్యవిషయ పఠనంబు గావించి
బుధుల నలరజేయు విధమునీది

తే.గీ॥ ఈ జనార్దన స్వామిని నాజనార్ద
నుందు సర్వతో భద్రత మెందునిచ్చి
ఆయురారోగ్య మైశ్వర్యమనిశమిచ్చి
బ్రోచుగావుత! నిశ్చింతగాచు గాత!

తే.గీ॥ మతిని మహనీయ మహితోక్తి తతులనిట్లు
పొందుపరచిన సరసంపుడెందమిదియ
పదను పెంచుచు రచనల పసను పెంచి
యెన్నొ కృతులను చేయుత! యితడు ఘనుడు.

**పరవస్తు ధనంజయ**

శ్రీ స్వామిగారికి పాదాభివందనాలు సమర్పిస్తూ అభినందిస్తున్నాను

శ్రీయుతులు స్వామిగారు నాకు గురుతుల్యులు. నాకు, ఎప్పుడు ఏ సంశయం కలిగినా స్వామి గారి ద్వారా సంశయ నివృత్తి చేసుకునే వాణ్ణి. ఒక తూరి జకిత గోకులాగ్రణి జన్మరక్షణ మందు బొంకవచ్చు పాప ముండదని శాస్త్రంలో ఉన్నది. గోకులాగ్రణి అనగానేమి అని స్వామి గారి నడుగగా గోవుల విషయం లోను, కులాగ్రణి బ్రాహ్మణున్ని గోవుల బ్రాహ్మణుల రక్షించునపుడు అబద్ధమాడినా దోషం కాదని అర్థం చెప్పెను. ఇలాంటి వెన్నో నేను అడగడం వారు చెప్పడం పరిపాటి ఆ పద్ధతి ప్రకారంగానే "ధర్మోరక్షతి రక్షితః" అను వాక్యం ఇది ఎక్కుడున్నదని అడగడం జరిగింది. ఆ ఒక్క వాక్యం ఇంత గొప్ప గ్రంథం బయటకి వచ్చే యోగం కలిగినది.

ఈ గ్రంథం వెలువడడానికి నేను కారకుడనైనందుకు ఎంతో సంతోషిస్తున్నాను. పూర్వం అంటారు శ్రీ రాముడు దుఃఖిస్తే వశిష్ట గీత బైటకు వచ్చింది. పరీక్షిత్తు దుఃఖిస్తే భాగవతం బైటకు వచ్చింది. అర్జునుడు దుఃఖిస్తే భగవద్గీత బైటకు వచ్చింది. నా చిన్న ప్రశ్నతో యీ గ్రంథం బైటకు వచ్చింది అది ఎంత భాగ్యమో ఎంత పుణ్యమోనని సర్వదా స్వామి గారికి ఋణ పడి ఉంటాను. యీ మహనీయ మహితోక్తుల మణిహారం అందరితో ఆదరింపబడుతుంది అని నమ్ముచున్నాను.

స్వామిగారి కలం నుండి ఇంకా ఎన్నో గ్రంథాలు వెలువడాలని వారికి భగవంతుడు ఆ శక్తిని ప్రసాదించాలని మరియు మహాదాత శ్రీయుతులు శ్రీ చెరుకూరి రామారావు గారు మహాదాత, స్వామిగారి యీ గ్రంథంతో రెండు గ్రంథాలు ముద్రణ జేయించిన ధన్యులు వారికి భగవంతుడు సర్వధా ఆయురారోగ్యంబులు కలిగి ఉండుటేగాక వారి చెరుకూరి వ్యాపార సంస్థలు ద్విగుణీకృతంగా దినదినాభివృద్ధిగా అభివృద్ధి చెందాలని భగవంతున్ని ప్రార్థిస్తూ రచయిత గారికి రామారావు గారికి నమస్సులు సమర్పిస్తూ ముగిస్తున్న.

మీ

**పి. శేషాచార్యులు,** సాంప్రదాయ పౌరోహితులు

నందీపురం క్యాంపు, సిరిగుప్ప తాలుక, బళ్ళారి జిల్లా.

## పరిణితిసారం - మహనీయుల మహితోక్తులు

అనుభవసారం లోనుండి వెలువడినవే సూక్తులు అవి సార్వకాలికంగా సార్వదేశికంగా నిలుస్తాయి. అలాంటి పెద్దలు అనుభవజ్ఞులు పలకించిన సహజసిద్ధ ఉక్తులే మహనీయుల మహితోక్తులు.

శ్రీమాన్ సన్నిధి జనార్దన స్వామి గారు నాకు అత్యంత ఆప్తులు, జ్యోతిష వాస్తు ఆధ్యాత్మిక రంగంలో కూలంకషమైన పాండిత్యం గలిగినవారు. వారు చిరంతనంగా పెద్దల నాలుకలపై నడయాడుతున్న సూక్తులను ఏర్చికూర్చి భావితరాలకు కానుకగా "మహనీయుల మహితోక్తుల మణిహారం" అన్న కృతిని వెలువరిస్తున్నారు. ఇలాంటి కృతులు భావి తరాలకు కరదీపికలుగా పని చేస్తాయని విన్నవించుకొంటున్నాను.

శ్రీ చెరుకూరి రామారావు గారు సమాజహితం కోసం పాటుపడుతున్న మహా మనీషి. వారికున్న సంపద ద్వారా సమాజం బాగుపడాలన్న ఆరాటంతో ఆశయంతో కృషి చేస్తున్నారు. మృగ్యమైపోతున్న మానవ విలువలను తిరిగి కాపాడాలని అహర్నిశం కృషి చేస్తూ ప్రోత్సహిస్తున్న వారు.

శ్రీ రామారావు గారు గొప్ప వదాన్యులు. చేతికి ఎముక లేనట్లుగా ధార్మిక కార్యక్రమాలకు వితరణ చేస్తున్నారు. ఎన్ని మంచి గ్రంథాలు వచ్చినా వాటిని ఆదరించి అక్షర రూపం కల్పించి ముద్రణకు తోడ్పడుతున్నారు. "మహనీయుల మహితోక్తులు" అన్న గ్రంథ ప్రచురణకు తోడ్పడి సమాజార్పణం చేస్తున్నారు. ఈ రకంగా మంచి గ్రంథాన్ని కూర్చినందకు కృతి కర్తను, దాన్ని వెలువరించడానికి తోడ్పడిన వదన్యులను మనసారా అభినందిస్తున్నాను.

ఇట్లు

బుధజన విధేయుడు

**డా॥ ఆచార్య వేణు**

ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గోషామహల్, హైదరాబాద్.

# మహితోక్తుల మణిహారం

## నా మాట

శేషం రామానుజా చార్యులు

మానవ సమాజానికి ఆదర్శవంతమైన, జీవన సౌలభ్యానికి దోహదపడే నీతి సూక్తుల అవసరాన్ని గుర్తించి, ఎందరో మహానుభావులు చక్కని మాటలు చెప్పారు. మాటలలో మహిమ వుంటుంది, మాటల చేత దేవతలను మెప్పించి వరాలు పొందవచ్చు. మాటల చేత భూపతులను పొగడి ధన ధాన్యములు పొందవచ్చు. మాటల చేత మగువల మానసములను వశపరచుకోవచ్చు, ఇవన్నీ మంచి మాటల చేత చెడు మాటల చేత శతృత్వం పెరుగుతుంది, వైరిజనం ఎక్కువౌతారు. ఇది లోక సహజం.

సమాజంలో మన నడక కత్తి మీద సాము వంటిది. దుర్జన-సుజనుల మధ్య జీవిస్తున్నాం. మన దారిలో సర్పములు రావచ్చు, కుటిల వర్తనులు రావచ్చు, మందబుద్ధి గల ఏనుగుల వంటి వారూ ఎదురు పడవచ్చు. మరి మన జీవన యాత్ర ఎలా సాగాలి? ఒడుదుడుకులు లేకుండా, ఎవరితో మాట పడకుండ, ఎవరినీ దూషించకుండా నిర్మలమైన జీవితం గడపాలని శాస్త్రం వివరిస్తుంది.

మన మనస్సు 'ఆకర్దమజలం'లా వుండాలి, బురదలేని నీటివలె, అంటే ఏ మాత్రం కాలుష్యం లేకుండా, స్వచ్ఛంగా జీవితం మెరిసి పోవాలి. జీవితం తెల్ల కాగితంలా వుండాలంటే సాధ్యమా! అవును సాధ్యమే. సాధనము వల్ల సాధించవచ్చు.

జీవనము పావనముగా సాగాలన్నదే మనందరి తాపత్రయం. లోకంలో నీతి గల జనులకే సభా మర్యాద రాజ గౌరవం లభిస్తాయి. నీతి శాస్త్రాలు బోధించిన సూత్రాలను అధ్యయనం చేయాలి. మనకు భారతీయ సాహిత్య, ఇతిహాసాలన దగిన, భారత, రామాయణములు, భగవద్గీత, ఉపనిషత్తులు, పురాణాలు, కావ్యాలు, చారిత్రక కావ్యాలు, జానపదుల గాధలు మొదలగు సాహితీ విభాగాలలో వేలకొలది నీతి వాక్యాలు లభిస్తాయి. వీటిని సేకరించి ఒకచోట చేర్చి, చక్కని నీతి వాక్యాల మణిహారం కూర్చి అందిస్తే ఎంత బాగుండునని అనుకునే తరుణంలో కవి, రచయిత, వక్త, పురాణ ప్రవచనులైన

శ్రీమాన్ సన్నిధి జనార్దన స్వామి గారు ఈ పనిలో కృత కృత్యులైనారు. వారు ఏరికూర్చిన ఆణిముత్యాలు ఈ సంకలనంలో వున్నాయి. ఇందులోని అన్ని శ్లోకాలు వారికి కంఠతా ఉన్నాయి. శతశ్లోకేన పండితా అన్నది వీరి పట్ల యధార్థము.

శ్రీ సన్నిధి జనార్దన స్వామి వారు లోకజ్ఞులు. మన పురాణ సాహిత్య నిధి నుంచి రత్నములను రాశి పోసిన ఘనత వీరిది. ముఖ్యంగా వీరు ఎన్నుకున్న అంశాలు అన్నీ మానవ కుటుంబాలకు అత్యంత సన్నిహితంగా ఉన్న సామాజిక జీవన స్థితిగతులే. ఉదా॥ 'విద్య' యొక్క అవసరాన్ని, గొప్పదనాన్ని వివరించే **16** శ్లోకాలను సేకరించారు. విద్వాంసుణ్ణి ప్రపంచమంతా గౌరవిస్తుందనేది వాస్తవం. విద్యకు వినయం అవసరం - దానికి గురుశుశ్రూష కూడా తోడుండాలి. ఈ విషయంతో పాటు 'గురుభక్తి'తో ఎలాంటి వారిని సేవించాలి, గురువును- గురువుగా చూడాలి - గురువును లఘువుగా చూడవద్దు అనే నీతి వాక్యాలను ఉదాహరించడం ముదావహం.

విద్యలేని వాడు వాసనలేని మోదుగు పువ్వుతో సమానం. చూడడానికి అందంగా వుంటుంది, కాని పరిమళం? సమాజంలో మనకు యిలాంటి వాళ్లే తారసపడుతున్నారు. అందం కాదు కావలసింది 'చదువు' అని చెప్పారు. ఇక ధర్మం గురించిన **10** శ్లోకాలున్నాయి, ఇందులో మానవ ధర్మాలసారం వుంది. విద్య, నచోరహార్యం, నచరాజహార్యం, నభ్రాతృభాజ్యం విద్యాధనం సర్వ ధన ప్రధానమ్, కనుక ఎవరూ తస్కరించలేరు. 'మాహింస్యాత్ సర్వభూతాని' అని వేదంలో వుంది. ఎవరినీ హింస చేయరాదనే అహింసా ధర్మం గురించిన సూక్తులున్నాయి. మనిషికి జీవితంలో కొన్ని అమృత ఘడియలు కొన్ని విషఘడియలుంటాయి. ఆలస్యం అన్నింటికంటే విషము, అంతకంటె భయంకరమైనది సోమరితనం. స్త్రీలకు బుద్ధి నాలుగింతలు, సాహసం ఎనిమిదింతలు కనుకనే నేడు అన్ని రంగాలలో పురుషుల కంటె ముందున్నారు. నాడు అబల - నేడు సబల. క్రీడా జగత్తును ఆధునిక మహిళలు శాసిస్తున్నారు. నేడు ఇదే నీతి శాస్త్రం చదవడం వల్లనే వచ్చిన ఫలితాలు, కృషితో నాస్తి దుర్భిక్షం - జపతోనాస్తి పాతకం, కృషియే అన్నింటికి మూలమని గ్రహించాలి.

మనిషికి ఉండవలసిన గుణాలు, వాటి తత్త్వములను తెలిపే మంచి మాటల మల్లెమూట ఇందులో వుంది. ఆరోగ్యం గురించి, ఆహారం గురించి, భార్య గురించి, పుత్రుల గురించిన మాటలున్నాయి. ఎలాంటి పుత్రుడు వంశ కీర్తిని నిలుపుతాడో, ఎవడు కుపుత్రుడో, ఎలా సంస్కారవంతంగా జీవించాలో తెలిపే శ్లోకాల వల్ల లోకజ్ఞానం పెరుగుతుంది. తల్లికి ప్రదక్షిణం చేయడం, భూప్రదక్షిణ కంటె కాశీ యాత్రకంటె, సముద్ర స్నానం కంటె గొప్పదనే సూక్తిని పాటిస్తే, మన తల్లులందరికీ గౌరవమే. కొడుకు చెడ్డ కావచ్చు కాని తల్లి చెడ్డది కాదనే సూక్తులు సమాజాన్ని మార్చగలవేమో.

'భయం' గురించి ఒక శ్లోకం వుంది. ఒక్క వైరాగ్యమే అభయం మిగతావన్ని భయ కారణాలే. డబ్బున్న వాడికి దొంగల భయం, గెలుపుకు ఓటమి భయం, నీతికి అవినీతి భయం, చివరకు యీ దేహం ఎప్పుడు యమధర్మ రాజు చేతిలో పతనమౌతుందో అనే భయం. ఈ భయాలను పోగొట్టేది స్వామి యిచ్చే అభయమే అని తాత్పర్యం. ఇందులో రామనామ శక్తి గురించి, ముక్తి గురించి, తల్లిదండ్రుల మీద భక్తి, స్నేహబంధం, మంచి పనులు, చెడు పనులు, కృతజ్ఞుడు, కృతఘ్నుడు, మహాత్ముల మైత్రి, పాలు నీరు సంబంధం, కార్య సాధకుడెలా ఉండాలి అనే వివిధ అంశాలు, ధర్మాలను వివరించే అందమైన సులభంగా అర్థమయ్యే శ్లోకాలనుదాహరించి చక్కని వివరణ యిచ్చారు.

ఎవరు శత్రువులు, ఎవరు మిత్రులో, ఎవరితో ఎలా ఉండాలో తెలిపే సూక్తులు ఉన్నాయి. బాగవతం, భారతంలోని మంచి మంచి పద్యాలు చోటు చేసుకున్నాయి ఇందులో. కృత, త్రేత, ద్వాపర, కలియుగ ధర్మాలు, 'కలౌ సంఘేశక్తి' అనే మంచి నినాదం యిందులో వున్నాయి. చాలా వరకు ప్రజల నాలుకల మీద నాట్యం చేసే మాటలే ఇందులో నీతి బావికి ఊటలయ్యాయి. నిజంగా ఈ సంకలనం అందరి చేతులలో గైడ్‌గా ఉండవలసినది. ఇందులో లేనిది లేదు, మనిషి జీవన శైలి, మానవ అవసరాలు, మానవ సంబంధాలు, ఔచితీ అనౌచిత్యాలు స్త్రీల పట్ల ప్రవర్తించవలసిన నైతిక విలువలు, తల్లి, తండ్రి, గురువు దైవం - అన్నింటిని మించి ప్రత్యక్షంగా మనం ఉంటున్న సమాజం పట్ల మన విధానము మొదలగు శతాధిక అంశాలను, అరటిపండు ఒలిచి

యిచ్చినట్లు, ఈ సమాజానికి అందించి శ్రీ సన్నిధి జనార్దన స్వామి గారు గొప్ప సేవ చేస్తున్నందుకు అభినందిస్తున్నాను.

ప్రతి కార్యానికి ఒక ప్రేరకుడు, కారకుడు అవసరం. వక్త వేదిక మీద ఉన్నా, శ్రోతలు లేకుంటె ఎలా? పూలున్నాయి, మాలాకారుడు లేడు, భోజనం సిద్ధంగా వుంది తినేవారు లేరు, దేవుని గుడి వుంది పూజారి లేడు, ఈ స్థితిని ఊహించండి. అలాగే, కవులు, కళాకారులున్నారు. పోషకుల అవసరం వుంది, కవితా వనితాలతా, నిరాశ్రయంన శోభంతే అన్నట్లు కవులకు, వనితలకు, లతలకు ఆధారం కావాలని తాత్పర్యము. ఇక్కడు శ్రీ సన్నిధి జనార్దన స్వామికి అలాంటి కొరత లేదని, ఇతనికి 'కవిజనాశ్రయం' లభించిందనే చెప్పాలి. అదే కవులకు, కళాకారులకు కల్పకము శ్రీ చెరుకూరి రామారావు గారి ఔదార్య గుణ కల్పం. ఈ వరకే ఒక ద్విశతిని అందంగా అచ్చొత్తించి యిచ్చిన వదాన్యులు. వీరి గురించి ఒక మాట చెప్పాలి "శ్రోత్రం శ్రుతీనైవ, దానేన పాణిర్మతు కంకణేన, అన్నట్లు దానము చేతనే చేతికి గౌరవం, చెవులకు పురాణ శ్రవణమే అందం – ఇతరులకు ఉపయోగమే, శరీర ధర్మం, అక్షరాలా యీ మాటలకు నిలువుటద్దం శ్రీ చెరుకూరి రామారావు గారు. వీరు నిజంగా యిలాంటి ధర్మ కార్యాలకు ముందు వరుసలో ఉంటారు. వీరి చేతికి ఎముకలు లేవని అందరూ అంటారు. ఇప్పుడు ఈ "మహితోక్తుల మణిహారం" పనిలో వున్నారు. పండితులు, కవుల పట్ల తమకున్న పక్షపాతాన్ని చూపిస్తున్నారు. ఈ వనస్థలిపురంలో ఎన్నో సంస్థలు వారి అండదండలతో కళకళలాడుతున్నవి. వృత్తి రీత్యా వ్యాపారము, ప్రవృత్తి చేత కవితా కళావ్యాపారము. రెండు చిత్త వృత్తులతో విజయ యాత్ర సాగించడం వారి జీవిత వ్యాపారము. ఆయన హృదయమే మంచి మనస్సు అనే కొలనులో విహరించే కలహంస యానము. చెరకు ఎక్కడ చిదిమినా మధుర రసం చిప్పిల్లినట్లు, ఎప్పుడు ఏ వేళలో, ఏ సందర్భమైనా, సాహితీ పిపాసకుల హృదయాలలో చెరుకు రసం ద్రవింప చేస్తారు. ఈ ప్రయత్నమే కాదు, అన్నింటా వీరికి లక్ష్మీ, సరస్వతుల అనుగ్రహం లభించు గాక.

శ్రీ సన్నిధి జనార్దన స్వామి వారి పేరు పంచ జకారములలో ఒకటిగా

ఉండడం విశేషం. జనుల గురించి తాపత్రయ పడే గుణ వరిష్ఠులు కనుకనే "మరువబోకు మీవు మంచిమాట" అంటూ గతంలో రెండ వందల పద్యాల సంకలనం ఒకటి సమాజానికందించారు. సరళమైన రీతిలో 200 ద్విశతి ఆటవెలదులతో వేమన్నను తలపించారు. శైలి సులభగ్రాహ్యం, స్వయం బోధకత్వ గుణం అన్నింటిలో నిండు వుంది

ఉదా॥ భూమి కన్న గొప్ప - భువి యందు తల్లియే
అన్ని ధర్మములను ఆచరింప
మహిని పేరు తెచ్చు - మంచి పుత్రుండును
పూర్వ జన్మ చేయు - పుణ్యాల వల్లనే
కోపమెంత చెడుదౌ - కొంపలు ముంచును
లోభివైన నీకు లోకమే దూరమౌ
ఇంటి పేరు పెరుగు - ఇల్లాలి వల్లనే
కులము పేరు పెరుగు - కొడుకు వలన
ఆత్మగాంచు వాడె - అన్నిట ఘనుడౌను
మంచి మాట వినుట - మానవ ధర్మంబు అంటూ

చిన్ని చిన్ని మాటలలో నీతి ముత్యాల మూటను పాఠక లోకానికి సమర్పించిన ధన్యులు. వీరు మంచి వక్తలు, వక్తృతా నైపుణి వీరి సంభాషణలో కన్పిస్తుంది. లోక మర్యాద తెలిసిన వారు అనేక సభలలో అనర్గళంగా మాట్లాడి సభానురంజనం చేసిన ప్రజ్ఞాన్వితులు, వీరి అనర్గళ కవితా ధార, మరింత మధురంగా, హృదయంగమంగా, హృద్యంగా, రసనిష్యందంగా తెలుగు సహృదయ పాఠకులనలరించి, తెలుగు భాషాభిమానులకు చేతి పుస్తకంగా కలకాలం నిలవాలని ఆకాంక్షిస్తూ, యీ నాలుగు మాటలు వ్రాసే అవకాశం కల్పించినందులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

భవదీయుడు

**శేషం రామానుజా చార్యులు**

## మణుల కంటే మిన్న యీ మహితోక్తులు

సన్నిధి జనార్ధన స్వామి నాకు అన్న

యీ పుస్తకం అన్నింటికన్నా మిన్న మణుల కంటే మహనీయములీ ఉక్తులు. అవును మహనీయ మహితోక్తులు వ్యక్తులందరకివి యవ్యక్తములైన ఆర్యోక్తులు. యిది చదివిన వారు కడుధన్యులు రుక్కలని భావించిన వారు రుషితుల్యులు.

ఇందులోని మహితోక్తులు సర్వజన శ్రేయోదాయకములు సంసారికి మహాజ్ఞానికి రాగికి విరాగికి పండిత పామరులకు బాల్య కౌమార యవ్వన వృద్ధావస్థల యందున్న వారికి స్త్రీ పురుషులకు వారు వీరన నేల అందరికీ అత్యంత అత్యవసర ప్రయోజన కారణములైన వీయార్యోక్తులు ఇందులో కొన్ని ఉదాహరణలు

విద్యబోలు ధనము పృధివి కలదె
విద్యాద దాతి వినయం
యుద్ధతుల మధ్య పేదల కుండ తరమె
తృప్తిన్‌చెందని మనుజుడు సప్తద్వీప ములనైన చక్కంబడునే
నాస్తిజ్ఞాన సమోసుఖం పరోపకారార్ధ విదంశరీరం.
పుట్టని చావని త్రోవవెదకి కొనుట దొడ్డబుద్ధి
చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు
సంఘే శక్తీ కలౌయుగే
సత్యాన్నాస్తి పరంపద
శరీర మాద్యంఖలు ధర్మ సాధనం
అదాన దోషేణ భవేద్దరిద్ర

ఇలాంటి సూక్తి మణులనన్నింటినీ ఒకే చోట కూర్చి మనకందిచ్చిన శ్రీ సన్నిధి వారు "సత్ నిధిలాంటి వారు (సత్ నిధి జ్ఞాన నిధి మాత్రమే) జ్ఞానమునకు భాండాగారమని వారి ఇంటి పేరు కదా, దానికి సార్ధకృత చేకూర్చిన వారీ స్వామి వారు. వారు అందుకే అందరికీ ప్రాత స్మరణీయులు

జీవితాన్నంతా శోధించి **378** సూక్తులను ఒక్కచోట పొందుపరచటం అసాధ్య, ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేశి చూపిన అఘటనా, ఘటనా సమర్థులు శ్రీ స్వామి వారు.

యిలాంటి మరెన్నో సురచనల నందించటానికి స్వామి అమృత పుత్రులగుదురు గాక. యిలాంటి ప్రయోజన కరశ్రేష్ట రచనలు సమాజములో వెలుగు చూడటానికి వదాన్యులుగా నిలిచిన, శ్రీ చెరుకూరి రామారావు గారు ఆహా ఎంత ధన్యులు. నూటికో కోటికో ఒకరు వదాన్యులు ఉందురని స్వామి యీ మణి హారంలో **76**వ శ్లోకంలో తెలియజేసినాడు కూడా. సార్థక జీవనులయ్యారు రావు గారు. సెబాష్ వీరికి నా హృత్పూర్వక ధన్యవాదములు.

ఇతి శుభం భూయాత్

ఇట్లు

**వైష్ణవ రామశేషయ్య**

డిగ్రీ కాలేజీ లెక్చరరుగా పదవీ విరమణ

తులాభార గ్రహీతలు

బనగానుపల్లె

ఓం

శ్రీరామ చంద్ర పర బ్రహ్మణేనమః

కృష్ణంవందే జగద్గురుం శ్రీ శారదా గురుభ్యోనమః

## కూర్పరి కోరిక

ఉ॥ శ్రీ రమణున్ మదిందలచి
శ్రేష్టులకెల్లను ఇష్టమై భువిన్
సారసమేతమై వెలుగు
సత్యము నందరు పల్కు సూక్తులన్
కూరిమియేరి కొవ్విరుల
కూర్చియు మాలగనల్లి భక్తితో చారు సరస్వతీ చర
ణ సారస పీఠి నలంకరించెదన్ 01

**ధర్మో రక్షతి రక్షితః** - మనుస్మృతి

శ్లో॥ ధర్మ ఏవ హతం హంతి ధర్మో రక్షతి రక్షితః
తస్మాత్ ధర్మో నహంతవ్య మానో ధర్మో హతో వధీత్ 02

తా॥ ధర్మము తన్ను హింసించిన వాణ్ణి నాశనం చేస్తుంది రక్షించిన వాణ్ణి తాను రక్షిస్తుంది. కాబట్టి ధర్మం ఏనాడూ ఎవరి చేతనూ నాశనం చేయదగ్గది కాదు. ధర్మం నశించి మనలను నశింప చేయకుండుగాక.

**ఏకదంత ముపాస్మహే**

శ్లో॥ అగజానన పద్మార్కం
గజానన మహర్నిశం।
అనేక దం తం భక్తానాం
ఏక దంత ముపాస్మహే। 03

తా॥ వినాయకుని ముఖం చూడగానే పార్వతీ దేవి ముఖం వికసిస్తుందట అనేక. దం.తం. అనగా అనేకమైన దం, ఆ యొక్క, తం, భక్తుల పాపములను హరించేటటువంటి ఏకదంతుడైన వినాయకునకు నా నమస్సులు అని భావం.

**తస్మైశ్రీ గురవేనమః** - గురుసంహిత

శ్లో॥ గురుబ్రహ్మా గురుర్విష్ణు
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా
తస్మై శ్రీ గురవే నమః॥ 04

తా॥ గురువు బ్రహ్మదేవుని వంటివాడు. గురువు విష్ణుస్వరూపుడు. గురుదేవుడు మహేశ్వరుడు. ఆ గురువే బ్రహ్మ స్వరూపుడు. అటువంటి గురుదేవులకు నమస్కారము.

**జయతు జయతు మంత్రం**

శ్లో॥ జయతు జయతు మంత్రం జన్మ సాఫల్య మంత్రం
జనన మరణ ఖేద క్లేశ విచ్ఛేద మంత్రం
సకల నిగమ మంత్రం, సర్వ శాస్త్రైక మంత్రం
రఘుపతి నిజమంత్రం, రామరామేతి మంత్రం 05

తా॥ మానవులకు జయం కలిగించే మంత్రం, వారి జన్మకు సార్ధకత చేకూర్చే మంత్రం. పుట్టుక, చావుల దుఃఖాన్ని ఛేదించివేసే మంత్రం. అన్ని వేదముల సారం ఈ మంత్రం. అన్ని శాస్త్రముల సారం ఈ మంత్రం. అది రఘువంశ సంజాతుడైన రాముని యొక్క సత్యనిరూపణ చేయు మంత్రం - అదే రామ, రామ అనే మంత్రం. రామ అనే మంత్రం అట్టి (తారక) మంత్రమునకు జయము జయము.

## పాలన చేయవె పద్మలోచనీ

ఉ॥ శారద వల్లకీ స్వరవి, శారద నారద మాతృమూర్తి। శ్రీ
భారతి నీ కృపారసము, పర్వుట చేసి కలంబు పూనితిన్
కోరుచునుంటినమ్మ కవి, కోకిల వాడిన సూక్తులేరగన్
భారము నీదె తల్లి యిక, పాలన చేయవె పద్మలోచనీ 06

తా॥ తల్లీ శారదా దేవీ నీ వీణా వాద్యంలో మురిపించే దేవీ నారదుని బ్రహ్మర్షిని పుత్రునిగా పడసిన దేవీ నీ కృపారసము నాపై ప్రసరించుటచే కలము చేత పట్ట గలిగినాను పూర్వకవులు వాడిన సూక్తులనేరుటకు సాహసించినాను, నా భారము నీ యందే ఉంచుతున్న నన్ను కాపాడమని వేడుచున్నాను.

## విద్యా వైభవాన్ని గూర్చి తెలుసుకుందాము

## బాల్యంలో విద్యా ధనాన్ని శ్రద్ధతో బాగా సంపాదించాలి

**దేశ భాషలందు తెలుగు లెస్స** - అముక్త మాల్యద

ఆ॥ తెలుగ దేలయన్న. దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ. తెలుగొ కండ
ఎల్లనృపులు కొలువ. నెరుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స 07

తా॥ తెలుగు ఎందుకు అంటారా। దేశము తెలుగుదే కదా। నేను తెలుగు రాజును. రాజులందరూ నన్ను తెలుగు చక్రవర్తియని కొలుచుచుండగా, చూచుట లేదా। భాషలందు తెలుగు గొప్పదని ఓ భాషాభిమానీ తెలుసుకో।

ఆ॥ జనని సంస్కృతంబు. సకల భాషలకును
దేశభాషలందు. తెలుగులెస్స
జగతితల్లికంటె. సౌభాగ్య సంపద
మెచ్చుటాడు బిడ్డ. మేలుగాదె 08

తా॥ అన్ని భాషలకు సంస్కృతము తల్లివంటిది అన్ని భాషల కంటే తెలుగు

భాష శ్రేష్ఠంగా ఉండును పిల్లలకు తల్లిపై ప్రేమ ఉన్నట్లు మనము మన భాషను గౌరవించుట మంచిది.

## విద్యా సర్వస్య భూషణమ్

శ్లో॥ సుందరోపి సుశీలోపి - కులీనోపి మహాధనః
శోభతేన వినావిద్యా - విద్యా సర్వస్య భూషణమ్ 09

తా॥ సుందరుడైనా సౌశీల్యవంతుడైనా బీదవాడైనా ధనవంతుడైనా విద్య లేనివాడు శోభించడు విద్య అందరికీ శ్రేష్టమైన భూషణము

## విద్య వెలలేని దానంబు విశ్వమందు

గీ॥ విరుగతరుగదు, తరుగదు. వీసమైన
రాలిపోవ దేనాటికి. కూలిపోదు
విద్య వెలలేని దానంబు. విశ్వమందు
అట్టి దానంబు చేసిన. యతడె ఘనుడు 10

తా॥ ఎందరికి పంచినా విద్య తరుగదు పైగా పెరుగుతుంది. అగ్నికి గురై కాలిపోదు కూలిపోదు కనుక అన్ని దానాల కంటే విద్యా దానము శ్రేష్టమైనది దాని విలువ చెప్ప సాధ్యము కానిది అటువంటి విద్యా దానంచేయు వాడు ఉత్తమోత్తముడు

## విద్వాన్ సర్వత్ర పూజ్యతే

శ్లో॥ స్వగృహే పూజ్యతే మూర్ఖః
స్వగ్రామే పూజ్యతే ప్రభుః
స్వదేశే పూజ్యతే రాజా
విద్వాన్ సర్వత్ర పూజ్యతే 11

తా॥ అవివేకులు తన ఇంట్లో గౌరవింప బడతారు. స్వగ్రామంలో ప్రభువు గౌరవింపబడుతాడు, మహారాజు తన దేశంలో గౌరవింపబడుతాడు. విద్వాంసుడు అన్ని దేశాలలోను గౌరవింపబడుతాడు కనుక విద్యా

ధనాన్ని శ్రద్ధగా సంపాదించుము.

### చతుర్థే కిం కరిష్యతి

శ్లో॥ ప్రథమే నార్జితా విద్యా. ద్వితీయే నార్జితా ధనం
తృతీయే నార్జితం పుణ్యం. చతుర్థే కింకరిష్యతి 12

తా॥ మానవుడు బాల్యంలో విద్యాభివృద్ధి చేసుకోవాలి తర్వాత ధనం సంపాదించాలి ఆ ధనంతో పుణ్య కార్యాలు చేసి పుణ్యం సంపాదించాలి ఇలా చేయకుండిన మానవుని జీవితం వ్యర్థము.

### అవని విద్యయె మేలైన యాభరణము

గీ॥ కనకమయ కుండలంబులు. కావు నగలు
నాణెముగ వెండి వస్తువుల్. నగలు కావు
పూవు గుత్తులతైలముల్. కావు నగలు
అవని విద్యయె మేలైన యాభరణము 13

తా॥ బంగారు చెవి ఆభరణాలు నగలు కావు వెండి వస్తువులు ఆభరణములు కావు సుగంధ తైలాలు ఆభరణములు కావు భూమిపై విద్యయే గొప్పదైన ఆభరణము.

### విద్యబోలు ధనము పృధివి కలదె

ఆ॥ దొంగ పాలు కాదు దొడ్డకీర్తినితెచ్చు
పరమ సౌఖ్యమిచ్చు భద్రమిచ్చు
యాచకులకునీయ యావంత తరుగదు
విద్యబోలు ధనము పృధివి కలదె 14

తా॥ విద్యా ధనాన్ని దొంగలు దోచుకోలేరు, అది కీర్తి గౌరవ మర్యాదలు చేకూర్చును సుఖ శాంతులు చేకూర్చును దానిని ఆశించే వారికి ఎంత మందికి విద్యా దానం చేసినా కొంచం కూడా తరుగదు కనుక విద్యకు సమానమైన ధనము భూమిలో వేరే ఏదీ లేదు.

**విద్య యొసగును వినయంబు వినయము నను** - భారతము

గీ॥ విద్య యొసగును వినయంబు వినయమునను
బడయు పాత్రత, పాత్రత వలన ధనము
ధనము వలనను ధర్మంబు దాని వలన
ఐహికాముష్మిక సుఖంబు లందు నరుడు

తా॥ విద్య వినయము నిచ్చును, వినయము వలన అర్హత సమకూరును, యోగ్యత వలన ధనము సమకూరును ధన సంపాదన వలన ధర్మ కార్యాలు చేయగలడు ధర్మ కార్యాలు చేయుట వలన ఈ లోకము మరియు పరలోకములలో పుణ్య ఫలములను పొందును. కనుక విద్య ఉత్తమోత్తమము.

**విద్యావిహీన : పశుః** - భర్తృహరి

శ్లో॥ విద్యా నామనరస్యరూప మధికం
ప్రచ్ఛన్న గుప్తం ధనం
విద్యా భోగకరీ యశస్సుఖ కరీ
విద్యా గురూణాం గురుః
విద్యా బంధు జనే విదేశగమనే
విద్యా పరాదేవతా
విద్యా రాజసు పూజ్యతే నహి ధనం
విద్యా విహీనః పశుః 16

తా॥ విద్య మానవునకు అలంకార ప్రాయమైనది. గుప్తంగా దాచిన ధనంతో సమానమైనది విద్య। విద్య భోగ భాగ్యాలను కీర్తి ప్రతిష్టలను పెంచుతుంది విద్య గురువులకు గురువు వంటిది. విద్య విదేశాలకు వెళ్ళినప్పుడు బంధువువలె ఆదరించును విద్య పరా దేవతా స్వరూపము విద్య రాజ పూజ్యత చేకూర్చును, విద్య ఉన్న వానికి

ధనంతో పని లేదు ఇంత పవిత్రమైన విద్యను నేర్వని వాడు పశువుతో సమానము.

**విద్యా దదాతి వినయం** - భారతం

శ్లో॥ విద్యా దదాతి వినయం - వినయాన్ యాతి పాత్రతా।
పాత్ర త్వాత్ ధనమాప్నోతి. దదాత్ ధర్మం తతస్సుఖం॥ **17**

తా॥ విద్య వలన వినయయు, వినయము వలన యోగ్యత, యోగ్యత వలన ధనము ఆ ధనము వలన ధర్మ కార్యాలు చేయడం ధర్మ కార్యాల వలన సుఖ సౌఖ్యాలు బొందుదురు.

**విద్యా విహీనా నశోభంతే** - నీతి శాస్త్రం

శ్లో॥ రూపయౌవన సంపన్నాః - విశుద్ధకుల సంభవాః।
విద్యా విహీనానశోభంతే. నిర్గంధా ఇవ కింశుకాః॥ **18**

తా॥ రూపము, యౌవనము సంపన్నత్వము మంచి కులమునందు జన్మించినా విద్యనేర్వకుండిన శోభించవు అట్టి వాడు సుగంధం లేని మోదుగ పూవుతో సమానము.

**విద్యా తురాణాంన సుఖం ననిద్రా** - నీతి శాస్త్రము

శ్లో॥ విద్యా తురాణాం నసుఖం ననిద్రా. క్షుదాతురాణాం నరుచిర్న పక్వం
అర్థాతురాణాం నగురుర్నబంధు. కామాతురాణాం నభయం నలజ్జాః **19**

తా॥ విద్యాపేక్ష గల వానికి సుఖము లేదు నిద్ర ఉండదు. ఆకలి గొన్న వానికి రుచి పక్వము తెలియదు. ధనాశ గల వానికి గురువులు బంధువులు కనిపించరు, కామా పేక్ష గల వానికి భయము సిగ్గు ఉండదు.

**శత శ్లోకేన పండితః** - నీతి శాస్త్రము

శ్లో॥ శత నిష్కోధనాఢ్యశ్చ - శత గ్రామేణ భూపతిః

శతాశ్వః క్షత్రి యోరాజ - శత శ్లోకేన పండితః 20

తా॥ నూరు నాణెములు కలవాడు ధనవంతుడు నూరు గ్రామములు గలవాడు భూపతి నూరు గుర్రములు కలవాడు రాజు నూరు శ్లోకములు వచ్చిన వాడు పండితుడగును అని ఈ నీతి శాస్త్ర శ్లోకార్ధము.

**ఉత్తమంకుల విద్యయా**

శ్లో॥ ఉత్తమంకుల విద్యయా - మధ్యమం కృషి వాణిజాం
అధమం సేవకావృత్తిః - మృత్యుశ్చౌర్యోపజీవనాత్ 21

తా॥ కులాచార వృత్తితో జీవించుట ఉత్తమం. వ్యవసాయ వ్యాపార వృత్తితో జీవించుట మధ్యమం సేవకా వృత్తి చేయడం అధమం, దొంగతనం చేయడంతో జీవించుట మృత్యువుతో సమానము

**విలువ తెలిసి చదువు తెలుగు బిడ్డ**

ఆ॥ గడిచి పోయినట్టి క్షణము తిరిగి రాదు
కాలమూరకెపుడు గడువబోకు
దీపమున్న యపుడె। దిద్దుకోవలెనిల్లు
విలువ తెలిసి చదువు తెలుగుబిడ్డ 22

తా॥ గడిచిపోయిన సమయం తిరిగి రాదు కనుక సమయం వృధా చేయక శ్రద్ధగా చదివి భవిష్యత్తు బాగుచేసుకోవలెను. దీపమున్నపుడే యిల్లు సర్దుకోవలెను గదా.

**విద్వాంస మపి కర్షతి** - భారతం

శ్లో॥ మాత్రా స్వస్రా దుహిత్రావా। న వి విక్తాసనోభవేత్।
బలవాన్నింద్రయగ్రామో। విద్వాంస మపి కర్షతి॥ 23

తా॥ ఇంద్రియములు చాలా బలమైనవి వానిని నిగ్రహించుకొనుట

విద్వాంసునకును కూడా చాలా కష్టము. అందుచే పురుషుడు ఏ సమయములో గాని తల్లితో గాని చెల్లితో గాని పుత్రికతో గాని ఏకాంతంగా కాలం గడుపరాదు

**విద్య గల వాని కెందును వింతలేదు** - పంచ తంత్రము

గీ॥ విద్య గలవాని కెందును వింతలేదు
వరలు ప్రియవాదికిని శాత్రవంబు లేదు
అతి సమర్థుల కిల నసాధ్యంబు లేదు
పోలనుద్యోగికిని దూర భూమి లేదు 24

తా॥ విద్యా వంతునకు ప్రపంచంలో వింతలు విశేషాలు ఉండవు. ప్రియంగా మాటలాడు వారికి శతృత్వం ఉండదు. మంచి సమర్థులకు సాధించరానిది లేదు. ఉద్యోగస్థులకు దూర భూమి అంటూ ఉండదు.

**చదివిన సద సద్వివేక చతురతకలుగున్** - భాగవతం

కం॥ చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక। చతురతకలుగున్
చదువగ వలయును జనులకు
చదివించెద నార్యులొద్ద - చదువుము తండ్రీ 25

తా॥ చదువురాని వాడు అజ్ఞాని అగును - చదువుకున్నవాడు మంచి చెడు తెలుసుకోగల చాతుర్యము కల వాడగును. కనుక బాగా చదువుకోవలయును. నాయనా 'ప్రహ్లాదా' పెద్దల దగ్గర చదివిస్తాను బాగా చదవుకో కుమారా అని హిరణ్యకశిపుడు కుమారునితో చెప్పాడు.

**దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు**

ఆ॥ దొరలు దోచలేరు. దొంగలెత్తుకపోరు
భ్రాతృ జనము వచ్చి పంచుకోరు

విశ్వవర్ధనంబు. విద్యా ధనమ్మురా
లలిత సుగుణ జాల తెలుగు బాల 26

తా॥ విద్యా ధనాన్ని దొరలు స్వాధీనం చేసుకోలేరు, దొంగలు దోచుకొని పోలేరు, సోదరులు పంచుకోలేరు అది ప్రపంచమును వృద్ధి నొందించునది. శ్రేష్ఠమయినది విద్యా ధనము దీనికి సమానమైనవేవీ లేవు అని సున్నితమైన సుగుణాల తెలుగుబాల తెలుసుకొనుము.

### అక్షరంబు లోక రక్షితంబు

ఆ॥ అక్షరంబు వలయు. కుక్షి జీవనులకు
అక్షరంబు జిహ్వ కిక్షురసము
అక్షరంబు తన్ను రక్షించుగావున
అక్షరంబు లోక రక్షితంబు 27

తా॥ పొట్ట పోసికొనే మానవునకు చదువు అవసరము. అది నాలుకకు చెరుకు రసము వంటిది. చదువు మనుష్యులను రక్షిస్తుంది కాబట్టి దానిని మనం రక్షించుకోవాలి.

మీకు యింత వరకు బాల్య జీవితానికి ముఖ్యమైన విద్యా ధనాన్ని గురించి విద్యా వైభవాన్ని గూర్చి విద్యా విశిష్టతను గూర్చి విపులంగా తెలియ చేయడమైనది. విద్య బాల్య జీవితంలోనే సంపాదించాలి బాల్యంలో విద్యాభివృద్ధి చేసుకోకుండిన వారు అసంతృప్తిగానే జీవించవలసి వస్తుంది. కనుక బాల్యంలో సంపాదించవలసింది విద్యాధనం అని మరువవద్దు.

### దశకం ధర్మ లక్షణం

శ్లో॥ ధృతిః క్షమా దమోస్తేయం శోచమింద్రియ నిగ్రహః।
ధీర విద్యా సత్య మక్రోధో - దశకం ధర్మ లక్షణం॥ 28

తా॥ ధైర్యము, ఓర్పు, మనస్సును నిగ్రహించుట, దొంగతనం చేయకుండుట, శుచిత్వము, ఇంద్రియ నిగ్రహము, విద్య నార్జించుట, సత్యమునే భాషించుట, క్రోధము లేకుండుట యీ పది ధర్మ లక్షణాలు.

**ఏష ధర్మ స్సనాతనః**

శ్లో॥ సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్।
నబ్రూయాత్ సత్యమ ప్రియమ్॥
ప్రియంచ నా నృతం బ్రూయాత్।
ఏష ధర్మ స్సనాతనః॥ 29

తా॥ సత్యమునే మాటలాడవలెను, ప్రియంగా మాటలాడవలెను, సత్యమైనను, ఇష్టము కానిచో చెప్పకూడదు. ప్రియంగా ఉంది కదాయని అబద్ధాలు చెప్పకూడదు. ఇదియే సనాతన ధర్మము.

**ఏష ధర్మ స్సనాతనః**

శ్లో॥ అకృత్యం నైవకర్తవ్యం - ప్రాణ త్యాగే సుసంస్థితే।
నచకృత్యం పరిత్యాజ్యం - ఏషధర్మ స్సనాతనః॥ 30

తా॥ ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడినా చేయకూడని పని చేయకూడదు, చేయవలసిన మంచి పని మానకూడదు. ఇదియే సనాతన ధర్మము.

**అహింసా పరమో ధర్మః**

శ్లో॥ అహింసా పరమో ధర్మః - అహింసా పరమం తపః।
అహింసా పరమం దానం - ఇత్యూ చుర్మునయస్తథాః॥ 31

తా॥ యే జీవికీ హాని చేయకుండుట పరమ ధర్మము అది పరమ పవిత్రమైన తపస్సు. అహింసయే శ్రేష్టమైన దానం. యీ ధర్మాన్ని మునులు ఇట్లని ప్రశంసించిరి.

## ధర్మ ఏకో హి నిశ్చలః

శ్లో॥ చలంలక్ష్మీ చలం ప్రాణం। చలం మానవ జీవితం।
చలాచ్చేలతి సంసారో। ధర్మ ఏకో హి నిశ్చలః॥ 32

తా॥ ఐశ్వర్యం, ప్రాణం మానవ జీవితం శాశ్వతం కాదు. సంసారం అనేది ఉంటూ పోతూ ఉండును. ధర్మము మాత్రమే నిశ్చలమైనది శాశ్వతమయినది, సత్యమైనది.

## ఏష ధర్మ సనాతనః

శ్లో॥ గృహస్థ పాలయాదారాన్. విద్యామభ్యాసనేత్సుతాన్।
గోనమే స్వజనాన్బంధుః. ఏష ధర్మ సనాతనః॥ 33

తా॥ గృహస్థుడు భార్యను పోషించవలయును, పుత్రులను చదివించవలెను, స్వజనులను బంధువులను కాపాడ వలయును ఇదియే సనాతన ధర్మము

## ధర్మ కీర్తి ద్వయం స్థిరం

శ్లో॥ అస్థిరం జీవనం లోకే - అస్థిరం యౌవనం ధనం।
అస్థిరం దార పుత్రాది - ధర్మ కీర్తి ద్వయం స్థిరం॥ 34

తా॥ లోకంలో జీవనం స్థిరమైనది కాదు, వయస్సు స్థిరమైనది కాదు, ధనం స్థిరమైనది కాదు, భార్యా పుత్రులు మొదలగునవి స్థిరమైనవి కావు. ధర్మము, కీర్తి మాత్రము స్థిరము శాశ్వతము అయినవి.

## కర్తవ్యో ధర్మ సంగ్రహః - నీతి శాస్త్రం

శ్లో॥ అనిత్యాని శరీరాణి - విభవో నైవ శాశ్వతః।
నిత్యం సన్నిహితో మృత్యు - కర్తవ్యో ధర్మ సంగ్రహః॥ 35

తా॥ దేహములు శాశ్వతములు కావు భోగభాగ్యాలు శాశ్వతములు గావు ఎల్లప్పుడు మృత్యువు మన వెంటనే ఉండును కావున శాశ్వతమయిన

ధర్మమునే ఆశ్రయించుట మంచిది.

**రామో విగ్రహవాన్ ధర్మః** - రామాయణం

శ్లో॥ రామోవిగ్రహవాన్ ధర్మః – సాధుః సత్య పరాక్రమః।
రాజా సర్వస్యలోకస్య – దేవానా మివవాసవః॥ 36

తా॥ యీ సూక్తి రావణునితో మారీచుడు పలికినది. రావణా! శ్రీరాముడు ధర్మమే స్వరూపంగా కలవాడు అతడు సాధు శీలుడు సత్య పరాక్రమవంతుడు.

**రక్షేద్దారైపి ధనైరపి**

శ్లో॥ ఆపదర్థం ధనే రక్షేత్ – దారా రక్షే ధనైరపి।
ఆత్మానం సతతం రక్షే – ద్దారైరపి ధనైరపి॥ 37

తా॥ ఆపద నుండి రక్షించుకొనుటకు ధనమును కూర్చుకోవలెను. భార్యా పిల్లలను ఆర్తులను రక్షించుటకు ధనమే కావలయును తనను ఎల్లప్పుడు రక్షించేది ధనమే. అందులకు స్త్రీని కూడా లెక్క చేయవలశిన పనిలేదు. తాను రక్షణ కల్గి యున్నచో ధనమును భార్యను సంపాదించుకోవచ్చును అందుచే ఆత్మ రక్షణకు అత్యంత ప్రాధాన్యత నీయవలెను.

## యిక్కడి నుండి విజ్ఞాన దాయకమైన సూక్తులు తెలుసుకొందాము

**దండం దశగుణం భవేత్**

శ్లో॥ విశ్వా మిత్రోహి పశుషు – కర్ధమే విషమస్థలే।
అంధే తమసి వార్ధక్యే – దండం దశ గుణం భవేత్॥ 38

తా॥ వి–పక్షి గ్రద్ద. శ్వ–కుక్కలు అమిత్రః–శతృవులు అహి–పాము

పశుషు-పశువు. కర్ధమే-బురద, విషమస్థలే ఎగుడు దిగుడు నేల. అంధే-గ్రుడ్డితనం, తమసి చీకటి। వార్ధక్యే ముసలి తనము, యీ పది విషయాలలో దండం (చేతి కర్ర) ఉపయోగపడుతుందని భావము (దీనిని పండిత జగన్నాధ రాయలు వ్రాశాడు)

### పరహస్తం గతం గతః

శ్లో॥ పుస్తకం వనితా విత్తం - పరహస్తం గతం గతః।
అధవా పునరాయాతం - జీర్ణం భ్రష్టాచ ఖండశః॥ 39

తా॥ పుస్తకము, ధనము, స్త్రీని వేరే వారికి ఇవ్వరాదు అట్లు ఇచ్చినచో అవి తిరిగి రావు ఒక వేళ వచ్చినా పుస్తకం జీర్ణమై వచ్చును, స్త్రీ భ్రష్టురాలై వచ్చును, ధనము కొద్ది కొద్దిగా వచ్చును.

### అమృతం బాల భాషణం

శ్లో॥ అమృతం సద్గుణా భార్యా - అమృతం బాల భాషణం।
అమృతం రాజ సన్మానం - అమృతం మాన భోజనమ్॥ 40

తా॥ సద్గుణవంతురాలైన భార్య అమృతంతో సమానం. చిన్న పిల్లల ముద్దు మాటలు అమృతంతో సమానం. ప్రభువులతో సన్మానాలు పొందటం అమృతంతో సమానం. ఆప్యాయత అనురాగంతో పెట్టే భోజనం అమృతంతో సమానం.

### కాలోగచ్ఛతి ధీమతాం

శ్లో॥ ప్రాత ద్యూత ప్రసంగేణ। మధ్యాహ్నే స్త్రీ ప్రసంగతః
రాత్రే చోర ప్రసంగేణ। కాలోగచ్ఛతి ధీమతామ్ 41

తా॥ ఉదయం జూదం విషయాల గూర్చి చర్చించాలి అనగా భారతం చదువ వలెను. మధ్యాహ్నము నందు స్త్రీ సంబంధమైన రామాయణం చదువ వలెను. రాత్రిపూట చోర ప్రసంగాలు అనగా వార్ధక్యములో కృష్ణుని బాలలీలా విశేషాలు చదువ వలెను ఇలా బుద్ధి మంతుల

కాలం గడిచిపోతుంది.

శ్లో॥ కావ్య శాస్త్ర వినోదేన. కాలో గచ్ఛంతి ధీమతాం
వ్యసనేన చమూర్ఖాణాం. నిద్రయా కలహేనవా 42

తా॥ వివేకవంతుడు కావ్య శాస్త్రాలతో ప్రసంగాలు వినోద విజ్ఞానాలతో కాలం గడుపుతాడు. మూర్ఖుడు, వ్యసనాలతోనూ, నిద్రతోనూ కొట్లాటలతోనూ కాలక్షేపం చేస్తుంటాడు.

## ఆలస్యం అమృతం విషం

శ్లో॥ సిద్ధమన్న ఫలం పక్వం - నారీ ప్రథమ యౌవనం
కాలక్షేపం న కర్తవ్యం - ఆలస్యం అమృతం విషం 43

తా॥ మంచిగా వంటలు తయారైన తర్వాత ఆలస్యమయితే అందులో యీగలు దోమలు పడవచ్చు, పిల్లికుక్కలు మూతి పెట్టవచ్చు బల్లులు లాంటి విష పురుగులు పడవచ్చు. తర్వాత స్త్రీకి యౌవనం వచ్చిన వెంటనే వివాహం చేయాలి అట్లు చేయకుండినచో ఆనందమయంగా ఉండవలసిన జీవితం యే విధంగా పొరపాటు జరిగినా ఆమె జీవితం విషమం కాగలదు. కావున సమయాన్ని వృధా చేయరాదు. ఆలస్యమయితే అమృతం విషము కాగలదు అని గ్రహించాలి. కావున ఆలస్యం చేయవద్దు.

## కోటింత్యక్త్వా హరింభజేత్

శ్లో॥ శతం విహాయ భోక్తవ్యం - సహస్రంస్నానమాచరేత్
లక్షం విహాయ దాతవ్యం - కోటింత్యక్త్వా హరింభజేత్ 44

తా॥ నూరు పనులుండినా వదలి సమయమునకు భోజనం చేయాలి. వెయ్యి పనులుండినా వదలి సమయమునకు స్నానం చేయాలి. లక్ష పనులుండినా వదలి సమయమునకు దానం చేయాలి. కోటి

పనులుండినా వదలి సమయమునకు దైవ ధ్యానం చేయాలి.

### షట్కర్మయుక్తా కుల ధర్మపత్ని - నీతి శాస్త్రం

శ్లో॥ కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
రూపేచలక్ష్మీ క్షమయా ధరిత్రీ
భుక్తేషు మాతా। శయనేతు రంభా
షట్కర్మయుక్తాకుల ధర్మ పత్నీ। 45

తా॥ ఇంటి పనుల యందు దాసి వలెను, రూపము నందు లక్ష్మి వలెను ఓర్పులో భూమి వలెను, భోజనము పెట్టుట యందు తల్లి వలెను, శయన మందిరంలో రంభ వలెను ఆలోచనలు సల్పుట యందు మంత్రి వలెను యీ ఆరు గుణంబులతో నుండు స్త్రీ కుల ధర్మ పత్ని యనబడును.

### స్త్రీణాం ద్విగుణమాహార్యం

శ్లో॥ స్త్రీణాం ద్విగుణ మాహార్యం - బుద్ధిశ్చాపి చతుర్గుణా
సాహసం షడ్గుణంచైవ - క్షమో ష్ట గుణముచ్యతే 46

తా॥ పురుషుని కంటే స్త్రీకి అలంకరించుకునే స్వభావం రెండింతలు. బుద్ధి తెలివి తేటలు నాల్గు భాగాలు సాహసం ఆరు భాగాలు ఓర్పు ఎనిమిది భాగాలు ఎక్కువ.

### యుద్ధతుల మధ్యమున పేద కుండ తరమె

గీ॥ ఒత్తుకొని వచ్చు కటికుచో ద్వృత్తి జూచి
తరుణి తను మధ్యమెచటికో తరలిపోయె
ఉండెనేనియు కనపడ కున్నె అహహ
యుద్ధతుల మధ్యమున పేద కుండ తరమె 47

తా॥ స్త్రీకి వయస్సు వచ్చు కొలది వక్ష స్థలము నడుము క్రింది భాగము

ఎదుగుతూ వస్తూ వుంటే వాటి మధ్య నున్న నడుము భాగం ఉండీ లేనట్లుగా ఉండునట్లు బలవంతుల మధ్య బలహీనులు ఎదగలేరని భావము.

**బొంక వచ్చు నఘము పొందదనఘ** - భాగవతం

ఆ॥ వారి జాక్షులందు వైవాహికములందు
ప్రాణవిత్తమాన భంగమందు
జకిత గోకులాగ్ర జన్మరక్షణమందు
బొంక వచ్చు నఘము పొందదనఘ॥ 48

తా॥ స్త్రీల విషయముల యందు, వివాహ విషయముల యందు ప్రాణ రక్షణ మందు, ధన సమస్యల విషయాలలోనూ మాన సంరక్షణ మందును, గోవులను బ్రాహ్మణులను రక్షించే సందర్భంలోనూ బొంక వచ్చును. పాపముండదు (దీనిని శుక్ర నీతి అని అందురు)

**తిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్యవేయేటికిన్** - భాగవతము

మ॥ నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన। దు
ర్మరణంబైన కులాంత మైన నిజమున్ రానిమ్ము కానిమ్ము, పో
హరుడైనన్ హరియైన నీరజ భవుండభ్యాగతుండైన. నౌ
తిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్యవేయేటికిన్ 49

తా॥ ఓ శుక్రాచార్యా నాకు నరకం దాపురించినా సరే వామనునితో నేను నిర్బంధింపబడినా సరే యీ భూమి కృంగినా కృంగవచ్చు నాకు దుర్మరణం జరిగినా జరుగవచ్చు నా రాక్షస వంశం అంతరించినా సరే ఏమి జరిగినా జరుగవచ్చు యీ అభ్యాగతుడు హరియైనా కాని హరుడైనా కాని ఆ బ్రహ్మనే వచ్చి అభ్యర్థించిన అంత కంటే భాగ్యం ఇంకేముండును. ప్రాణాలు పోయినా, నా మాటకు తిరుగు లేదు అంటున్నాడు బలి చక్రవర్తి ఎంత సత్య సంధుడో.

**తృప్తించెందని మనుజుడు సప్తద్వీపములనైన చక్కంబడునే** - భాగవతం

కం॥ వ్యాప్తింబొందక వగవక
ప్రాప్తంబగులేశమైన. పదివేలనుచున్,
తృప్తిన్ చెందని మనుజుడు
సప్తద్వీపములనైన. చక్కంబడునే 50

తా॥ అబ్బింది కొంచెమైనా అదే పది వేలుగా భావించి తృప్తి బొందాలి. అలా తృప్తి పడనివానికి సప్త ద్వీపాలలో నున్న సంపదంతా వచ్చినా తృప్తి ఉండదు కదా!

**మాట తిరుగలేరు మాన ధనులు** - భాగవతం

ఆ॥ బ్రతుకవచ్చుగాక బహుబంధనములైన
వచ్చుగాక లేమి వచ్చుగాక
జీవ ధనములైన చెడుగాక పడుగాక
మాట తిరుగలేరు మాన ధనులు 51

తా॥ జీవుడు అనేక విధాలుగా జీవించవలశి రావచ్చు గాక అనేక రకములైన చిక్కులు ఏర్పడ వచ్చును గాక, సంపద రావచ్చు పోవచ్చు ఉన్న ధన రాసులన్నీ పోవచ్చు రావచ్చు అయినా మాన ధనులు మాట తప్పరు అపకీర్తి తెచ్చుకోరు.

**నాస్తి జ్ఞాన సమో సుఖం**

శ్లో॥ నాస్తి కామోసమో వ్యాధిః - నాస్తి క్రోధ సమోవహ్ని।
నాస్తి లోభ సమశ్శతృ - నాస్తి జ్ఞాన సమోసుఖమ్॥ 52

తా॥ మానవునకు కామానికి సమానమైన రోగం లేదు. కోపానికి సమానమైన అగ్ని లేదు. లోభం (అనగా) పిసనారి తనానికి మించిన శత్రువు లేదు. జ్ఞానంతో సమానమైన సుఖం లేదు.

## దైవీ బలే దుర్బలే

శ్లో॥ జాతో బ్రహ్మకులే గ్రజో। ధన పతిః కుంభ
కర్ణానుజాః। పుత్రః శక్రజితః। స్వయందశ
శిరాః। పూర్ణా భుజోవింశతి, దైత్యః కామ
చరా రథాశ్వ విజయే। సాముద్ర మధ్యే గృహం
సర్వం నిష్ఫలితం తథైవ విధినా దైవీ బలే దుర్బలే 53

తా॥ రావణుడు బ్రహ్మ వంశస్థుడు. అందరిలో పెద్దవాడు ధనపతి కుబేరుడు అన్న - రావణుని కుమారుడు మహా పరాక్రమవంతుడు బాల్యంలోననే ఇంద్రుని జయించిన మహా వీరుడు స్వయంగా పది శిరస్సులు, బలమైన ఇరవై చేతులు, రాక్షస విద్యలలో చాలా గొప్ప వాడు, అతని రథం ఎదురులేనిది ఎక్కడికైనా ప్రయాణం చేయగలదు, సముద్ర మధ్యలో లంకా నగరం బలపరాక్రమవంతుడైన తమ్ముడు కుంభకర్ణుడు ఇన్ని ఉండి కూడా నిష్ఫలమైనాయి. దైవబలం లేనప్పుడు ఎన్ని బలాలున్నా నిరర్ధకమని మనకు తెలుస్తున్నది.

## పురాణం పంచ లక్షణం - అమరము

శ్లో॥ సర్గశ్చ ప్రతి సర్గశ్చ - వంశో మన్వంత రాణిచ
వంశాను చరితం చేతి - లక్షణా నాంతు పంచకం 54

తా॥ పురాణమునకు పురాణ గ్రంధానికి అయిదు లక్షణాలు ఉండాలట. అవి సర్గలు, ప్రతి సర్గలు, వంశవృక్షాలు, వంశ చరిత్రలు, మన్వంతరం గూర్చి వంశ చరిత్రలను గూర్చి యీ అయిదు లక్షణాల గూర్చి తెలిపేది పురాణం.

## అతి సర్వత్ర వర్జయేత్

శ్లో॥ అతి రూపేణవై సీతా - అతి గర్వేణ రావణః
అతి దానాబలిర్బంధ - అతి సర్వత్ర వర్జయేత్ 55

తా॥ అతి రూపవతి అయినందున సీతాదేవి చాలా సమస్యలు అనుభవించక తప్పలేదు. అతి గర్వంతో నాకు సాటే లేరనే అహంకారంతో సర్వ నాశనం అయినాడు రావణుడు. అతిగా దానం చేసి బలి చక్రవర్తి పరాజితుడయ్యాడు. కనుక అతియేదీ మంచిది కాదని గ్రహించాలి.

## అతి సర్వత్ర వర్జయేత్

శ్లో॥ అతి దానో బలిర్బంధో - అతి మానా సుయోధనా।
వినష్టో రావణోతాద్యాత్. అతి సర్వత్ర వర్జయేత్॥ 56

తా॥ అతి దానంతో బలి చక్రవర్తి బంధింపబడినాడు. అతి అభిమానంతో దుర్యోధనుడు పతనమైనాడు అహంకారంతో రావణుడు హతుడైనాడు కనుక అతి ఏదీ మంచిది కాదు.

## వైద్యానాం కిం ప్రయో జనం

శ్లో॥ పక్షః క్షౌరం త్రిభిః స్నానం. పంచభిః ర్దంత ధావనం
మాసే మాసే సదానస్యం. త్రిమా సంచవిరేచనం
షణ్మాసం వమనం కుర్యాత్. సంగమంచ దినత్రయం
భుక్త్వాశత పదంగత్వా - తాంబూలం తదనంతరం
శయనం వామ భాగేతు - వైద్యానాం కింప్రయోజనం 57

తా॥ నెలకు రెండు తూర్లు క్షౌరం చేయించుకొనుట, రోజుకు మూడు తూర్లు స్నానం చేయుట, రోజుకు అయిదు తూర్లు పండ్లు తోముట, నెలకు ఒక తూరి నశ్యం వాడి తుమ్ములు తుమ్ముట, మూడు నెలలకు ఒక తూరి విరేచనమునకు తీసుకోవడం, ఆరు నెలలకు ఒక తూరి వమనం చేయడం, అనగా బాగా కక్కడం స్త్రీ సంగమం మూడు రోజులకు ఒక తూరి చేయడము, రాత్రి భోంచేసిన తర్వాత నూరు అడుగులు నడువడము, తర్వాత తాంబూలం వేసుకోవడం, రాత్రి ఎడమ భాగం క్రిందికి చేసి శయనించినచో, వ్యాధులే రావు, వైద్యునితో పని ఉండదు.

**త్రిపీడాస్తు దినే దినే** - కాళిదాస ప్రకరణం

శ్లో॥ ఆసనే పుత్రపీడాచ - బంధు పీడాచ భోజనే।
శయనే భర్తృపీడాచ - త్రిపీడాస్తు దినే దినే॥ 58

తా॥ కూర్చుండినప్పుడు పుత్రులు అవీ ఇవీ కావాలని పీడింతురుగాక। భోజన సమయాలలో బంధువులకు ఒడ్డించుటలో శ్రమ పొందుదువు గాక శయన మందిరంలో భర్తచే పీడింప బడుదువు గాక ఇవి ప్రతిదినం ఉండే శుభ పీడలు అని భావము.

**బ్రాహ్మణా నా మనేకత్వం**

శ్లో॥ బ్రాహ్మణానా మనేకత్వం - సర్పాణామతి నిద్రితః।
గజానా మందబుద్ధిశ్చ - త్రిభిః లోకోపకారకాః॥ 59

తా॥ బ్రాహ్మణుల యందైక్యత లేక పోవుట పాములకు అతి నిద్ర ఉండుట, ఏనుగులకు మంద బుద్ధి కలిగి యుండుట, ఇవి లోకోపకారణమైనవి.

**శేషమన్నం నభోజయేత్** - మానవ ధర్మచంద్రిక

శ్లో॥ ఏక పంక్త్యుపవిష్టానాం - విప్రాణాం సహ భోజనే।
యద్యేకోపిత్యజేత్పాత్రం - శేషమన్నం నభోజయేత్॥ 60

తా॥ ఏక పంక్తిగా కూర్చొని భోంచేయునప్పుడు, విప్రులు కూడి భుజించు నపుడు ఎవరు గాని ముందుగా లేవరాదు. అందరు భోజనము చేయుట పూర్తి అయిన తర్వాతనే లేవవలయును అలా గాక ఎవరైనా లేచిన యెడల మిగతావారు భోజనము చేయరాదని శాస్త్రము.

**పరోపకారాయ మిదం శరీరం**

శ్లో॥ పరోపకారాయ వసంతి సద్యః।
పరోపకారాయ ఫలంతి వృక్షః॥

పరోపకారాయ దహంతి గావః।
పరోపకారార్థ మిదం శరీరం॥ 61

తా॥ పరుల ఉపకారం కొరకు నదులు ప్రవహిస్తున్నాయి. పరోపకారం కొరకు చెట్లు పండ్లను ఇస్తున్నాయి. పరోపకారం కొరకు గోవులు పాలు ఇచ్చుచున్నవి, నదులు తమ నీరు అవి త్రాగవు, చెట్లు పండ్లు తాము తినవు, గోవులు పాలు తాము ఉపయోగించుకోకుండ ఇతరులకై సేవ చేస్తున్నవి. జడ పదార్థాలు జ్ఞానం లేని జంతువులు ఇతరులకు సేవ చేస్తున్నవి. మానవుడు పరోపకారం కొరకు తన శరీరాన్ని ఉపయోగించాలి.

### బ్రహ్మ జ్ఞానంతు బ్రాహ్మణః

శ్లో॥ జన్మనాజాయతే శూద్రా. కర్మణా జాయతే ద్విజః।
వేద పాఠస్తు విప్రాణాం. బ్రహ్మ జ్ఞానంతు బ్రాహ్మణః॥ 62

తా॥ పుట్టుకతో ప్రతి ప్రాణీ శూద్రుడే. గాయత్రీ మంత్రో పాసనతో ఉపనయనంతో ద్విజుడు అయ్యాడు వేదాధ్యయనం చేయుటచే విప్రుడు అయ్యాడు. కావున బ్రహ్మ జ్ఞానం కలవాడే బ్రాహ్మణుడు అని భావము.

### నమాతుః దైవతంపరః - నీతి శాస్త్రం

శ్లో॥ నాన్నోదక సమందానం - నగాయత్రీ పరంమంత్రం
నద్వాదశ్యా పరంవ్రతం - నమాతుః దైవతం పరః 63

తా॥ అన్నము నీరు ఇచ్చుట కంటే గొప్ప దానం లేదు. గాయత్రిని మించిన మంత్రం లేదు. ద్వాదశీ వ్రతాన్ని మించిన వ్రతం లేదు తల్లిని మించిన దైవం లేదు.

### తత్ర త్రీణి నకారయేత్

శ్లో॥ వాగ్వాద మర్థ సంబంధం - పరోక్షే దార భాషణం।

యత్ర మిత్రత్వ గచ్ఛంతి - తత్రత్రీణి నకారయేత్॥ 64

తా॥ స్నేహితము బంధుత్వము శాశ్వతంగా ఉండాలంటే యీ మూడు విషయాలలో జాగ్రత్తగా ఉండవలెను అవియేవనగా కఠినంగా మాట్లాడరాదు, మిత్రుడు ఇంటి దగ్గర లేనప్పుడు వారి భార్యతో మాట్లాడరాదు, ధనము ఇవ్వరాదు ఇప్పించుకోరాదు అప్పుడు మాత్రమే మిత్రత్వం బంధుత్వం చాలా కాలం కొనసాగును.

**హంతి సంగో మహాత్మనః**

శ్లో॥ గంగా పాపం శశీతాపం - దైన్యం కల్పతరు స్థథా।
పాపం తాపంచ దైన్యంచ - హంతి సంగో మహాత్మనః॥ 65

తా॥ గంగా స్నానంతో పాపాలు పోవును. చంద్రుని వల్ల తాపం నశించును, కల్పతరువు వల్ల దరిద్ర బాధలు తొలగి పోవును, మహాత్ముల సాంగత్యము వలన పై వన్నీ తొలగి పోవును.

**తత్ఫలం మాతృ వందనం**

శ్లో॥ భూప్రదక్షిణ షట్కేన - కాశీ యాత్రాం శతాయచ
సేతు స్నానంశతైర్యశ్చ - తత్ఫలం మాతృ వందనం 66

తా॥ ఆరు తూర్లు భూప్రదక్షిణ చేసిన ఎంత పుణ్యమో నూరు తూర్లు కాశీ యాత్ర చేసిన ఎంత పుణ్యమో సేతు స్నానం రామేశ్వరంలో నూరు తూర్లు స్నానం చేస్తే ఎంత పుణ్యమో, అంత పుణ్యం తల్లికి నమస్కారం చేసిన కలుగును.

**స్త్రీ బుద్ధిః ప్రళయాంతకం** - నీతి శాస్త్రం

శ్లో॥ ఆత్మ బుద్ధి సుఖంచైవ - గురు బుద్ధిర్విశేషతః।
పరబుద్ధిర్వినాశాయ - స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః॥ 67

తా॥ తన బుద్ధి ప్రకారంగ నడుచుకోవడం సుఖము నిచ్చును గురువు చెప్పిన

ప్రకారంగా నడుచుకోవడం విశేష సుఖము నిచ్చును ఇతరులు చెప్పినట్లు నడచిన వినాశనం కలుగును, స్త్రీలు చెప్పినట్లు నడుచుకోవడం చాలా ప్రమాదాలు కలుగజేయునని భావము

### అగ్నే జిహ్వాశ్చ సప్తధా

శ్లో॥ కరాలీ, ధూమనీ, శ్వేతా, రోహితో, నీలలోహితా।
సువర్ణా పద్మరాగాఖ్యా - అగ్నే జిహ్వాస్త సప్తధా॥ 68

తా॥ అగ్నిహోతృనకు ఏడు నాల్కలు గలవు వాటి పేర్లు చెప్పబడినవి అర్థం సులభం.

### పరోపకారాయ పుణ్యాయ

శ్లో॥ శ్లోకార్థేన ప్రవక్ష్యామి, యదుక్తం గ్రంథకోటిభిః।
పరోపకారాయ పుణ్యాయ, పాపాయ పరపీడనం॥ 69

తా॥ భోజరాజు సభలో అనేక గ్రంథాల సారాంశాన్ని ఒక శ్లోకంలో ఎవరైనా చెప్పగలరా యని అడుగగా అందరూ సాధ్యం కాదన్నారు అప్పుడు కాళిదాసు అర్ధ శ్లోకంలో చెబుతానని చెప్పినాడు. పరులకు ఉపకారం చేయుట పుణ్యము, పరులను పీడించడం పాపం.

### భూషణే కింప్రయోజనం

శ్లో॥ హస్తస్య భూషణం దానం, సత్యం కంఠస్య భూషణం।
శ్రోతస్య భూషణం శాస్త్రం, భూషణే కింప్రయోజనం॥ 70

తా॥ చేతులకు దానము భూషణం. సత్యము కంఠానికి భూషణం, శాస్త్రములు ధర్మ విషయాలు వినడం చెవులకు భూషణము, ఇది సత్యమైన భూషణాలు. యివి శాశ్వతానందాన్ని చేకూర్చునవి కాని నగలు భూషణాలు శాంతి సుఖ సౌభాగ్యాలను అందచేయక పోగా కష్టాలు తెచ్చిపెట్టును.

## స్మర నిత్యమనిత్యతా

శ్లో॥ త్యజ దుర్జన సంసర్గం - భజసాధు సమాగమం।
కురు పుణ్యమహో రాత్రం - స్మరనిత్యమనిత్యతా॥ 71

తా॥ దుర్జన సహవాసములను వదలవలెను, సాధు సత్పురుషులతో సంబంధాలు మైత్రిని పెంచుకోవాలి పుణ్యకార్యాలు ధర్మ కార్యాలు ఎల్లప్పుడూ చేయాలి. సత్యమేది అసత్యమేది ఏది శాశ్వతము ఏది అశాశ్వతమని బాగా ఆలోచించాలి.

## షడైతే మమబాంధవాః - నీతి శాస్త్రం

శ్లో॥ సత్యం మాతా పితా జ్ఞానం। ధర్మో భ్రాతాదయా సఖా।
శాంతిః పత్నీ క్షమా పుత్రః। షడైతేమమబాంధవాః॥ 72

తా॥ సత్యమే తల్లి జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు, దయ స్నేహితుడు, శాంతి భార్య, ఓర్పు పుత్రుడు, యీ ఆర్గురే నిజమైన బంధువులు.

## బ్రహ్మయైన కూతు పట్టక మానడు

ఆ॥ పొలతి దావవహ్ని. పురుషుదాద్య ఘటంబు
కలియకుండరాదు. కలిసెనేని
బ్రహ్మయైన కూతు పట్టక మానదు
వటున కింతిపొత్తు వలదు వలదు 73

తా॥ స్త్రీ గంభీరమైన అగ్నితో సమానమైనది పురుషుడు నేతి పాత్ర. అవి రెండూ సమీపంగా ఉండరాదు. అట్లు సమీపంగా ఉండిన నేయి కరిగి అందులో కలుస్తున్నట్లుగానే స్త్రీకి సమీపంగా ఏకాంతంలో ఉండిన బ్రహ్మ అయినా కూతును పట్టక మానదు, కావున బ్రహ్మచారులు స్త్రీలతో పొత్తు పెట్టుకోవడం మంచిది కాదు.

## శ్వశుర గృహం స్వర్గతుల్యంనరాణాం

శ్లో॥ శ్వశుర గృహం స్వర్గ తుల్యం నరాణాం।
యది భవతు వివేకీ పంచమం షడ్దినం వా॥
దధి మధుర ఘృతలోపేనా మాసమేకం వసంతి ।
తదుపరి దినమేకం, పాదరక్షప్రయోగః॥ 74

తా॥ క్రొత్తగా పెండ్లి అయిన అల్లుడు అత్తగారింటికి వెళ్ళగా వారింట్లో విందు వినోదాలతో ఉబ్బితబ్బిబ్బయి, సంతోషం పట్టలేక స్నానాలగది గోడపై అత్తవారిల్లు స్వర్గంతో సమానమని వ్రాసెను యిది చూసిన అతని బావమరది రెండవ పాదం వ్రాసెను యీ విందులు అయిదు లేక ఆరు రోజులు మాత్రమే ఉండునని. దానిని చూసిన అల్లుడు పోనీలే పెరుగు నేయి తీపి వంటలు లేకున్నా నెలరోజులుంటానని ఇంకో పాదం వ్రాసెనట అది చూసిన బావమరది నాల్గవ పాదం వ్రాసెనట తర్వాత ఒక రోజు ఉన్నావంటే చెప్పుదెబ్బలు తప్పవని. అది చూసి వెంటనే చెప్పకుండనే అల్లుడు వారి గ్రామానికి వెళ్ళినాడట దీనినే మిడిమిడి ఆనందమంటారు.

## కోపం బాపదలకెల్ల మూలము - భాగవతము

కం॥ కోపులు గురువధ కోడరు
కోపులు పరనిందజేయ గొంకరు, యా
కోపం బాపదలకెల్ల మూలము
కోపము పాపములపొత్తు. కోపానలమున్॥ 75

తా॥ కోపిష్టులు గురు హత్యకు కూడా వెనుకాడరు, పరుల నిందించుటకు వెనుకాడరు అట్టి కోపము ఆపదలకు మూలము, కోపము పాపముల నిలయము, అది అగ్నితో సమానము అనగా కాల్చును.

## దాతా భవతి వానవా

శ్లో॥ శతేషు జాయతేశూర - సహస్రేషుచ పండితాః।
వక్తాదశ సహస్రాణి - దాతా భవతి వానవా॥ 76

తా॥ యీ జగత్తులో నూటికి ఒకరు వీరుడుండును, వేయి మందిలో ఒకరు పండితుడుండును, పది వేలకు ఒకరు ధారాళంగా ఉపన్యసించడం చేయగల వారు ఉందురు కాని। దాత దాన తత్పరుడు ఒక్కడు కూడా లభించుట కష్టము.

## ధనము విద్య గూర్ప దలపవలయు

ఆ॥ జరయుమృతియులేక జనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్య గూర్ప దలపవలయు
ధర్మమాచరింప దగుమృత్యు తలపట్టి
ఈడ్వబడినవాడు ఓలెపుడమి 77

తా॥ ప్రతి మానవుడు వృద్ధాప్యము మృత్యువును పొందనట్లు ధనమును విద్యను సంపాదింపవలెను. అదే ధర్మకార్యాలుచేయునప్పుడు, దానధర్మములు చేయునప్పుడు, తనకు మృత్యువు సమీపించినట్లు దేహం శాశ్వతం కాదని తలంచి ధారాళంగా ధర్మకార్యాలు చేయవలెను.

## సద్గోష్టియె సిరియొసగును

కం॥ సద్గోష్టియె సిరియొసగును
సద్గోష్టియె కీర్తి పెంచు. సంతుష్టనిచేయు నా
సద్గోష్టియె యొనగూర్చును
సద్గోష్టియె పాపములను. చంపుకుమారా. 78

తా॥ సద్గోష్టి (అనగా) శాస్త్ర ధర్మాలు పెద్దల ద్వారా వినవలె, ఆ సద్గోష్టి సంపదలు చేకూర్చును, ఆ సద్గోష్టియె కీర్తి ప్రతిష్టలను పెంచును, సంతుష్టని చేయును, ఆ సద్గోష్టియె పాపములను పోగొట్టును, కనుక

సత్సాంగత్యమును సంపాదించుకోవడం మంచిది.

### ఏక చక్ర సదాభోగీ

శ్లో॥ ఏక చక్ర సదాభోగీ. ద్విచక్రం రాజపూజితే।
త్రిచక్రంలోకసంచారీ. చాతుర్చక్రంచ పండితః॥ 79

తా॥ సాముద్రిక శాస్త్రంలో హస్త రేఖలలో ఒక చక్ర ముండిన మంచి భోగ పురుషుండగును, రెండు చక్రాలు ఉండిన రాజ పూజ్యుడగును, మూడు చక్రాలు ఉండిన లోక సంచారి అగును, నాల్గు చక్రాలు ఉండిన పండితుడగును, అని చెప్పబడినది.

### కన్యావర యితాంరూపం

శ్లో॥ కన్యావరయితాంరూపం మాతావిత్తం పితం శృతం
బాంధవాన్ కుల మిచ్ఛంతి పక్వాన్నమితరే జనాః 80

తా॥ వివాహ విషయాలలో కన్య అమ్మాయి వరుని రూప విశేషాలు చూస్తుంది, తల్లి వరుని ఐశ్వర్యము, సంపద చూస్తుంది, తండ్రి కీర్తి ప్రతిష్టలు చూస్తాడు, బంధువులు కులం గూర్చి ఆలోచించెదరు ఇతరులు పెండ్లిలో పెట్టే వంటకాలు గూర్చి ఆలోచించెదరు.

### ముడుపులిచ్చినంత ముక్తిరాదు

ఆ॥ పుష్కరిణినిమునుగ పూర్వపాపము పోదు
ముడుపు లిచ్చినంత ముక్తి రాదు
చిత్తశుద్ధి లేక దివ్యకీర్తియు రాదు
దివ్యమందహాస తిరుమలేశ 81

తా॥ పుష్కరిణిలో మునిగినంతనే చేసిన పాపాలు పోవు, ముడుపులు నిలువు దోపిడీలు ఇచ్చినంత మాత్రముననుముక్తి రాదు, చిత్తశుద్ధి లేకుండిన సుఖసౌఖ్యంబులు కీర్తియు రావని, కవి ఓ చక్కగా ఆనందంగా నవ్వుతూ ఉండేవాడా! ఓ తిరుమలలో నుండే శ్రీనివాసా! అంటూ

తెలియ చెప్పాడు.

### వశముగాదు త్రిపుర వైరికైన

ఆ॥ కాము గెలువవచ్చు కాలారి కావచ్చు
మృత్యుజయముగల్గి మెరయవచ్చు
ఆడువారి చూపు టంపర గెలువంగ
వశముగాదు త్రిపుర వైరికైన 82

తా॥ కామాన్ని గెలువవచ్చు, మృత్యు భయం నుండి తప్పించుకోవచ్చును, ఆడువారి చూపుల నుండి తప్పించు కొనుట ఈశ్వరునికైనా సాధ్యము కాదని భావము.

### నరకోనాత్ర సంశయః

శ్లో॥ అనుకూల కళత్రోయ. స్తస్యస్వర్గ ఇహైవహి।
ప్రతి కూలం కళత్రస్య. నరకో నాత్ర సంశయః॥ 83

తా॥ మానవునకు అనుకూలమైన భార్య ఉండినచో ఇక్కడే స్వర్గము స్వర్గ సుఖాలు ఉండును, అనుకూలవతి కాని భార్య ఉండిన నరకమిక్కడే ఉండును ఏ మాత్రము సంశయము లేదు.

### దేహిమే భక్తవత్సల

శ్లో॥ అనా యాసేన మరణం. వినాదైన్యేన జీవనం।
దేహాంతే తవసాయుజ్యం. దేహిమే భక్తవత్సల॥ 84

తా॥ ఒక భక్తుడు దైవాన్ని ఇలా కోరుకుంటున్నాడు దేవా ఆయాసము కష్టము లేకుండ నాకు మరణం కలుగవలె బ్రతికినంతకాలం ఒకరిని అర్థించకుండా ఒకరి చేతి క్రింద నా చేయి లేకుండ ఉండునట్లు బ్రతుకవలెను దేహం వదలిన తర్వాత నన్ను నీ సాన్నిధ్యానికి చేర్చుకోవలెనని కోరుకొంటున్నాను.

## దుర్లభం త్రయమేవైవ

శ్లో॥ దుర్లభం త్రయమేవైవ. దైవాను గ్రహ కారకాః।
మనుష్యత్వం ముముక్షుత్వం. మహాపురుష సంశ్రయః॥ 85

తా॥ మానవునకు ఈ మూడున్నూ లభించడం చాలా కష్టము అవి దైవానుగ్రహ ముండిననే లభించును. అవి ఏవనగా! లక్షల జీవులలో మానవుడుగా పుట్టుట అదృష్టము, మోక్షాభిలాష కలుగుట అదృష్టము, మహా పురుషులతో సాంగత్యము మహా పురుషుల అనుగ్రహం కలుగడం, ఎంతో పుణ్య ఫలితం వల్లనే జరుగును.

## అజ్ఞానేన వినామోక్షం

శ్లో॥ నధైర్యేణ వినాలక్ష్మీ. నశౌర్యేణ వినాజయః।
అజ్ఞానేన వినామోక్షం. నదానేన వినాయశః॥ 86

తా॥ ధైర్యం లేకుండిన సంపదలేదు. శౌర్య పరాక్రమంబులు లేకుండిన జయము లేదు, అజ్ఞానం ఉన్నంత వరకు మోక్షం లేదు, దానం లేకుండిన కీర్తి ప్రతిష్టలు లేవు.

## ముది యనివి రెండు దక్కెను

కం॥ ముదిశెనుదంతా వళియును
ముదిశెనుకేశములు తనువున్ ముదిశెన్
ముదియనివి రెండు దక్కెను
బ్రతికెడు తీపియును. విషయ పక్షస్పృహయున్॥ 87

తా॥ మానవునకు వయస్సు పెరిగే కొద్ది పండ్లు ఊడిపోవుచున్నవి, వెంట్రుకలు తెల్లబడిపోతున్నవి, శరీరం కృశించిపోవుచున్నది, కృశించనివి రెండు ఉన్నవి అవి ఏమనగా బ్రతకాలనే కోరిక, విషయ సుఖాల యందు కోరికలు మాత్రం తగ్గడములేదు.

## కలౌ శక్తీ గృహే గృహే

శ్లో॥ కృతాయాం రేణుకా శక్తి। త్రేతాయాం జానకీ స్తథా॥
ద్వాపరే పాండు పత్నీచ। కలౌ శక్తీ గృహే గృహే॥ 88

తా॥ కృతయుగంలో రేణుకా దేవి జమదగ్ని మహర్షి భార్య శక్తి, త్రేతా యుగంలో సీతా దేవి శక్తి, ద్వాపర యుగంలో ద్రౌపతీ దేవి శక్తి, కలి యుగంలో ఇంటింటా శక్తులేనట.

## యత్ర నార్యస్తు పూజ్యంతే

శ్లో॥ యత్ర నార్యస్తు పూజ్యంతే - రమంతే తత్రదేవతా।
యత్రైతాస్తు నపూజ్యంతే - సర్వాస్త్రత్రా ఫలంలభేత్॥ 89

తా॥ స్త్రీ ఎక్కడైతే పూజింప బడుతుందో అక్కడ దేవతలు నివసిస్తారు. ముఖ్యంగా లక్ష్మీ దేవి స్థిరంగా ఉంటుంది. ఎక్కడైతే స్త్రీని హింసిస్తూ బాధిస్తూ ఉంటారో అక్కడ దుఃఖాలు నష్టాలు తప్పక ఉండును.

## ధ్యాన తీర్థమనుత్తమం

శ్లో॥ క్షమాతీర్థం తపశ్చీర్థం - తీర్థమింద్రియ నిగ్రహాః।
సర్వభూత దయా తీర్థం - ద్యాన తీర్థమనుత్తమం॥ 90

తా॥ అందరూ తీర్థ యాత్రలలో స్నానం చేస్తుంటారు కాని అంత కంటే శ్రేష్టమైన తీర్థాలు ఉపయోగించుకొమ్మంటుంది శాస్త్రం. అవి ఓర్పు అనే తీర్థం, తపస్సనే తీర్థం, ధ్యానం అనే తీర్థం, ఇంద్రియ నిగ్రహం అనే తీర్థం, సర్వజీవుల యందు దయా ప్రేమ అనే తీర్థాలతో, సంబంధం పెట్టుకుంటే, ఆ బాహ్యా తీర్థాల కంటే యీ అంతరంగ తీర్థాలు శ్రేష్టమని భావించాలి, ఆచరించాలి.

## భోగే రోగ భయం

శ్లో॥ భోగే రోగ భయం - కులే చ్యుతి భయం

విత్తేనృపాలాద్భయం। మానే దైన్య భయం
బలేరిపు భయం। రూపే జరాయా భయం
శాస్త్రే వాద భయం। గుణేఖలు భయం
కాయే కృతాన్తా భయం। సర్వంవస్తుభయాన్వితం
భువినృణాం వైరాగ్య మేవా భయం॥ 91

తా॥ భోగాలు అనుభవించే వారికి రోగాల భయం। కులంలోని వారితో వెలివేస్తారనే భయం। ధనం ఐశ్వర్యంతో ప్రభుత్వ భయం, రూప వంతునకు వృద్ధాప్యం వస్తుందనే భయం, మాననీయుడై అహంకారం ఉన్న వారికి దీనత్వంతో ఎవరినైనా యాచించవలసి వస్తుందేమోనని భయం। బలవంతులకు శతృవుల వల్లనూ భయం. శాస్త్ర పండితునకు ఎవరితో వాదించ వలసి వస్తుందోనని భయం। గుణవంతునకు దుర్మార్గులతో భయం। యీ దేహం ఎప్పుడు యమధర్మరాజు చేతిలో పతనమౌతుందోననే భయం సర్వ వస్తువులకు సమస్త లోకాలకూ భయమున్నది కాని వైరాగ్యవంతునకు జ్ఞానికి భయమే లేదు.

### చత్వారో విత్త దాయాదా

శ్లో॥ చత్వారో విత్తదాయాదా। ధర్మభూపాగ్ని తస్కరాః
జ్యేష్టః భ్రాత్రవ మానేన. త్రయః కుప్యంతి సోదరాః 92

తా॥ మన ధనానికి మన ఐశ్వర్యానికి మనమే అధికారులమని అనుకుంటుంటాము కాని, ఆ ఐశ్వర్యాలకు మనకంటే ముందుగా నలుగురు సోదరులు భాగస్థులుగా ఉన్నారు. వారు ఎవరంటే ధర్మము, రాజు, అగ్ని, దొంగలు. మనము ధర్మ మనే పెద్ద అన్నతో సంబంధం పెట్టుకొని మంచిగా ఉండిన తమ్ములు మన ధనం జోలికి రారు మనము ధర్మాన్ని తిరస్కరించినట్టులైన అప్పుడు అది తమ్ముల పాలుగాక తప్పదు వారే రాజు (ప్రభుత్వం స్వాధీనం గాని) అగ్ని, దొంగలు.

## నిరాధార మశోభంతే

శ్లో॥ అనర్ఘమపి మాణిక్యం
హేమాక్షిక మపేక్షితే
నిరాధార మశోభంతే
పండితా వనితాలతా॥ 93

తా॥ మాణిక్యం లక్షలు విలువ చేశేదైనా బంగారు తోడు లేకుంటే శోభించదు. బంగారు కూడా రత్నాలు లేకుండ ధరిస్తే శోభించదు. అలాగుననే పండితునకు సన్మానంచేయు వారు లేకుండిన శోభించరు. స్త్రీకి పురుషుడు తోడు లేకుండిన శోభించదు తీగకు పందిరి లేకుండిన ఎదుగలేదు కనుక యీ ముప్వురికి తోడు చాలా అవసరము.

## జనులు మోక్షమునకు జనుదురధిప - భాగవతం

ఆ॥ బాంధవముననైన. పగనైన వగనైన
భీతినైన ప్రాణ భీతినైన
భక్తినైన హరికి పరతంత్రులై యుండు
జనులు మోక్షమునకు జనుదురధిప॥ 94

తా॥ భగవంతునితో ఏ మార్గంలో సంబంధం పెట్టుకున్నా మానవులు తరించగలరు. పాండవుల వలె బంధుత్వంతో తరించవచ్చు, శత్రుత్వంతో హిరణ్య కశిపుడు, రావణుడు, కంసుడు లాంటి వారు, దుఖంలో కుంతీ లాంటి వారు, భయంతో గజేంద్రుడు లాంటి వారు, భక్తితో రుషీశ్వరులు, నారదుడు, ప్రహల్లాదుడు లాంటి వారు, ఎవరైనా తరించగలరు.

## తస్మాజ్జాగ్రత జాగ్రత

శ్లో॥ ఆశయా బధ్యతేలోకే - కర్మణా బహుచింతయా।
ఆయు క్షీణం నజానాతి. తస్మాజ్జాగ్రత జాగ్రతః॥ 95

తా॥ ప్రతి జీవి ఆశా పాశాలచే బంధించబడి కర్మల వలయంలో చిక్కి సతమత

మవుతుండగానే ఇంకో ప్రక్క ఆయుస్సు క్షీణిస్తున్నది అది గమనించటం లేదు. జాగ్రత్త! కాలం సమీపిస్తుందని ముఖ్యమైన ధర్మ కార్యాలు చేసుకొమ్మని చెబుతుంది శాస్త్రం.

శ్లో॥ సంపదః స్వప్న సంకాశం। యౌవ్వనం కుసుమోపనం।
విద్యుత్ చంచల మాయుష్యం। తస్మాజ్జాగ్రత జాగ్రతః॥ 96

తా॥ యీ సంపదలు భోగాలు స్వప్న సదృశాలు। యవ్వనం పుష్పము చిగురించి ముకుళించి రాలి పడినట్లు పోతుంది. ఆయుస్సు మెరుపు తీగతో సమానం, కనుక తొందరగా జాగ్రత్త వహింపుము.

శ్లో॥ కామక్రోధశ్చలోభశ్చ. దేహే తిష్టంతి తస్కరాః।
జ్ఞాన రత్నాపహారాయ। తస్మా జ్జాగ్రత జాగ్రతః॥ 97

తా॥ ప్రతి వారిలోనూ కామక్రోధాదులనెడు ఆరుగురు దొంగలు సిద్ధంగా ఉన్నారు, నీలోని జ్ఞానమనే రత్నాన్ని దొంగలించగలరు. కావున జాగ్రత్తగా ఉండుము.

శ్లో॥ మాతా నాస్తి పితా నాస్తి. నాస్తి బంధు సహోదరా।
అర్ధం నాస్తి గృహం నాస్తి. తస్మాజ్జాగ్రత జాగ్రతః॥ 98

తా॥ తల్లి తండ్రులు శాశ్వతం కాదు. బంధువులు సోదరులు శాశ్వతం కాదు. ధనము భూమి గృహము శాశ్వతం కాదు. కనుక చాలా జాగ్రత్తగా పుణ్య కార్యాలు చేసి తరించుము.

శ్లో॥ జన్మ దుఃఖం జరా దుఃఖం – జాయా దుఃఖం పునః పునః।
సంసార సాగరం దుఃఖం – తస్మాజ్జాగ్రత జాగ్రతః॥ 99

తా॥ భూమిపై పుట్టడమూ దుఃఖమే, ముసలి తనము దుఃఖమే, భార్యా దుఃఖమే, సంతానం దుఃఖమే, సంసారాన్ని పెద్దలు సముద్రంగా పోల్చినారు దీనిని దాటడం దుఃఖమే, కనుక జాగ్రత్తగా ముందు చూపుతో పనులు చేసుకొమ్మంటుంది శాస్త్రము.

శ్లో॥ రుణాను బంధ రూపేణ పశుపత్నీ సుతాలయాః
రుణక్షయే క్షయంయాంతి. తస్మా జ్జాగ్రత జాగ్రతః 100

తా॥ రుణాను బంధం ఉన్నంత వరకే పశువులు, ఐశ్వర్యము, భార్యా, పుత్రులు, రుణాను బంధం తీరిపోగానే వారందరూ దూరమైపోతారు కనుక జాగ్రత్తగా యీ సత్యము నెరింగి జీవించుము.

## కాతత్ర పరివేదనా

శ్లో॥ ఏక వృక్ష సమారూఢా, నానా జాతి విహంగమాః
ప్రభాతే విది శోయాంతి. కాతత్ర పరివేదనా 101

తా॥ సాయం సమయంలో అనేక పక్షులు ఒకే చెట్టు మీదికి చేరుతాయి ఉదయం కాగానే దేని మార్గంలో అది వెళ్తుంది. అలాగే ప్రతి మానవుడూ భార్యా బిడ్డలనే సంసారంలో కలవడం మళ్ళీ వీడిపోవడం ఆ పక్షుల వలెనే జరుగుతుంది. కనుక ఆవేదన దుఃఖము చెందకుము.

శ్లో॥ ఇదం కాష్ట మిదం కాష్టం - నద్యాం వహతి సంగతః।
సంయోగాశ్చవియోగాశ్చ - కాతత్ర పరివేదనా॥ 102

తా॥ నదీ ప్రవాహంలో యీ ప్రక్క నుంచి ఒక పుల్ల వస్తుంది ఇంకొక ప్రక్క నుంచి ఇంకొక పుల్ల వస్తుంది. మధ్యలో రెండూ కలుసుకుంటాయి కొంత దూరం పోగానే మరలా వీడిపోతాయి. అలాగుననే మన జీవితంలో భార్యా బిడ్డలు బంధువులు కలువడం విడిపోవడం సహజం, కనుక వాటికై దుఃఖించకుము.

శ్లో॥ యావత్కాలం భవేత్కర్మ. తావత్తిష్టంతి జంతవాః।
తస్మిన్ క్షణే వినశ్యంతి - కాతత్ర పరివేదనా॥ 103

తా॥ మనకీ లోకంలో మనం చేయవలసిన పని పూర్తి అయిన వెంటనే మన పనీ పూర్తవుతుంది గనుక ఎందుకు ఆవేదన బాధ చెందెదవు.

శ్లో॥ పక్వానితరు పర్ణాని. పతంతి క్రమశోయధా।
తద్దైవ జంతపః కాలే. కాతత్ర పరివేదనా॥ 104

తా॥ చెట్టుకు పూచిన పూలు పండ్లు ఆకులు రాలి పోతుంటాయి క్రమంగా పండు మాగినప్పుడు, ఆకు పండుటాకు రాలినప్పుడు ఆ చెట్టు శోకించదే, క్రొత్త ఇగురు వస్తుందని సంతోషిస్తుంది ఆ జడ వస్తువుకున్న జ్ఞానమైనా మనకు ఉండనక్కరలేదా! ఆలోచించండి.

### త్రోవ వెదకి కొనుట దొడ్డబుద్ధి - భాగవతం

ఆ॥ దీన శుభము లేదు. దివ్య కీర్తియులేదు
జగతి పుట్టి పుట్టి. చచ్చి చచ్చి
పొరల నేల మనకు. పుట్టని చావని
త్రోవ వెదకి కొనుట. దొడ్డ బుద్ధి॥ 105

తా॥ మానవునకు జీవితంలో శుభము లేదు సుఖము లేదు కీర్తి లేదు యీ భూమిపై పుడుతూ చస్తూ దుఃఖ పడనేల, పుట్టని, చావని, త్రోవ వెదకు కోవడం చాలా మంచిది. "త్రోవ వెదకి కొనుట దొడ్డ బుద్ధి" అను వాక్యంలో పండ్రెండు అక్షరాలు గలవు యిది ద్వాదశాక్షరీ మహా మంత్రం. యిలాంటి మహా మంత్రాలు భాగవతంలో కోకొల్లలు గలవు.

### రామ ఇత్యక్షర ద్వయం

శ్లో॥ సప్త కోటి మహామంత్రం. చిత్త విభ్రమ కారకాః।
ఏక ఏవపరం మంత్రం 'రామ'. ఇత్యక్షరద్వయం॥ 106

తా॥ ఏడు కోట్ల మహా మంత్రాలు గలవు అవి అన్నీ మనసును సతమతం చేస్తాయి. కనుక ఒకే ఒక మంత్రం 'రామ' అనే రెండు అక్షరాల మహా మంత్రాన్ని జపించు శ్రద్ధతో తరించిపోతావు.

## కలౌ కేశవ నామ కీర్తనః

శ్లో॥ ధ్యాయంతు తేయజం। యజ్ఞైః త్రేతాయాం
ద్వాపరేర్చయం. యదాప్నోతి దదాప్నోతి
కలౌ కేశవ నామ కీర్తనః 107

తా॥ కృత యుగంలో తపస్సు, త్రేతా యుగంలో యజ్ఞ యాగాదులు, ద్వాపర యుగంలో అర్చనలు దాన ధర్మాలు, కలి యుగంలో నామ సంకీర్తన చేసిన చాలును.

## రామ రామేతి మంత్రం

శ్లో॥ దశరథ సుత మంత్రం. దైత్య సంహార మంత్రం
విబుధ వినుత మంత్రం. విశ్వ విఖ్యాత మంత్రం
ముని గణనుత మంత్రం. ముక్తి మార్గైక మంత్రం
రఘుపతి నిజ మంత్రం. రామరామేతి మంత్రం॥ 108

తా॥ శ్రీరామ నామ మంత్రము రాక్షస సంహారం చేసిన మంత్రం, బుద్ధిమంతులచే స్తుతింపబడే మంత్రము, ప్రపంచ ప్రసిద్ధిని గన్న మంత్రం. ముక్తికి మంచి మార్గమైన మంత్రం. రఘురామ చంద్రుని దివ్య మంత్రం అదే రామ రామ అనే మంత్రము.

## నందో రాజా భవిష్యతి

శ్లో॥ ఉత్తుంగ భుజనా శోవా। దేశకాల గతోపివా।
వేశ్యా వణిగ్వినాశోవా। నందోరాజా భవిష్యతి॥ 109

తా॥ ఉత్తుంగ భూపాలుడనే రాజు ఉండే వాడు అతడు వేశ్యాలోలుడై పట్టపు రాణిని కుమారుని ఊరు బయట ఒక ఇల్లు కట్టించి అందులో ఉంచాడు ఆ సమయంలో వేరే దేశం నుండి వజ్రాల వ్యాపారస్థుడు వచ్చి మాహారాణి మందిరానికి వెళ్ళుతాడు, అక్కడ మహారాణి లేదు ఊరు బయట పెట్టినాడు మహారాజని చెప్పగా చిరునామా తెలుసుకొని

మహారాణి దగ్గరకు వెళ్తాడు. ఆమెను దర్శించి నగలు తీసుకొమ్మని చెబుతాడు వద్దు నాయనా నా పరిస్థితులు బాగా లేవు అంటుంది మహారాణి, లేదు మహారాణీ మీరు తప్పక తీసుకోవాలి మీ హస్త వాసి మంచిదంటాడు నగల వర్తకుడు వద్దంటుంది ఆమె లేదు మహారాణీ మళ్ళీ వచ్చినప్పుడు ఇత్తురు తీసుకోండి అంటాడు. అప్పుడు దాసి చెప్పిన శ్లోకమిది తీసుకోండి మహారాణి అని అంటుంది దాసి, మనం డబ్బులు ఎలా ఇవ్వగలమనగా. మహారాణీ, ఇతడు మరల వచ్చునప్పటికి మహారాజు మరణించవచ్చు ఆయన మరణిస్తే నీ పుతృడు రాజౌతాడు. నీవు రాజమాతవు అవుతావు. దేశ కాలాలు ఎలా మారుతాయో। లేదా వేశ్యనే మరణించ వచ్చు. వేశ్య మరణిస్తే నీవు మహారాణివి అవుతావు లేదా యీ నగల వ్యాపారే మరణించవచ్చు. అప్పుడు అడిగే వారే ఉండరు. భవిష్యత్తులో ఎవరు ఏమి కానున్నారో ఎవరికి తెలుసు? కాబట్టి తీసుకో అని చెప్పిన సందర్భంలోనిది యీ సూక్తి.

## యయోస్తి మైత్రీ నత యోర్హి దూరం

శ్లో॥ గిరౌ మయూరోగగనేచ మేఘః।
లక్షాంతరేర్కః. సలిలేచ పద్మః॥
లక్ష ద్వయేగ్లౌ కుము దాని భూమౌ।
యయోస్తి మైత్రీ. నత యోర్హి దూరం॥ 110

తా॥ మైత్రి ఉంటే ఎంత దూరమైతే నేమి అంటుంది శాస్త్రం. పర్వతాల మీద నెముళ్ళు ఉంటాయి. ఆకాశంలో మేఘముంటుంది. అక్కడ మేఘం కప్పుకోగా ఇక్కడ నెముళ్ళు పురి విప్పి నాట్యం చేస్తాయి. లక్ష ఆమడల దూరంలో సూర్యుడు ఉదయించగానే యిక్కడ కమలములు వికసిస్తాయి. 2 లక్షల ఆమడల దూరంలో చంద్రుడు ఉదయించగానే ఇక్కడ కలువలు వికసిస్తాయి స్నేహితమునకు దూరం దగ్గర అనునవి లేవని భావము.

**కావ్యార్థం సారోదకం** - కాళిదాస చరిత్ర ప్రకరణం

శ్లో॥ కక్షేకిం తవపుస్తకం కి ముదకం కావ్యార్థ సారోదకం
పుచ్ఛంకిం నవతాళ పత్ర లిఖితం గంధం కిం
ఘనరామరావణ మహా సంగ్రామ రంగోద్భవం
కింపుస్తకం హేకవే రాజన్ భూసుర దైవతశ్చ
పఠితం రామాయణం పుస్తకం॥ 111

తా॥ భోజ కాళిదాసు కథలలోనిది చమత్కారంగా ఉన్నది. కాళిదాసుపై అసూయతో తోటి కవులు చాడీలు చెబుతారు భోజరాజుకు కాళిదాసు మాంసం తింటాడు, వ్యభిచారం చేస్తాడని, చెప్పగా ఆ మాట మీరు రుజువు చేయండి కాళిదాసును శిక్షిస్తానని చెప్పి పంపుతాడు. వీళ్ళంతా రుజువు చేశే ప్రయత్నంలో ఉండగా కాళిదాసు చేపల మార్కెట్టులో చేపలను కొని పై మీది చేలంలో చుట్టుకొని చంకలో పెట్టుకుంటూ ఉండగా వీరు వెళ్ళి ఇదే మంచి సమయమని కాళిదాసుని చుట్టు ముట్టి మహారాజు తక్షణం రమ్మన్నారు పద పోదాం అంటారు. అప్పుడు కాళిదాసు భయపడినట్లు నటిస్తూ తొందరగ ఇంటికి వెళ్ళి వస్తానంటాడు వీలు కాదని రాజు చెంతకు పిల్చుకొని వెళ్ళగా అప్పుడు రాజుకు కాళిదాసుకు సంస్కృతంలో జరిగిన సంభాషణ యిది.

టీ॥ కక్షేకిం - నీ చంకలో నున్నదేమి, తవపుస్తకం - ఇదిఒక పుస్తకం, కిముదకం - నీరు కారుచున్నదేమి, కావ్యార్థ సారోదకం - యీ గ్రంథంలో నున్న కావ్యం రసం కారుచున్నది, పుచ్ఛకిం - తోకలున్న వెందుకు, నవతాళ పత్ర లిఖితం - క్రొత్త తాటియాకులతో వ్రాయడమైనది, గంధంకిం - వాసన వచ్చుచున్న దెందుకు, ఘనరామ రావణ మహా సంగ్రామ రంగోద్భవం - రామ రావణ యుద్ధంలో పీనుగ పెంట లైనందున ఆ వాసన వస్తున్నది, కింపుస్తకం హేకవే - అది ఏమి పుస్తకం కవీ, రాజన్ భూసుర దైవ తశ్చ పఠితం రామాయణం పుస్తకం - రాజుల చేత బ్రాహ్మణుల చేత దేవతల చేత పఠించ దగిన

రామాయణమనే పుస్తకం అని అనగా అలానా ఇలా ఇవ్వండి అని భోజ రాజు అడుగగా ఇదుగో తీసుకోండి అని ఇస్తాడు కాళిదాసు మహారాజు చూడగా అది రామాయణమే అయివుండెను కాళిదాసు అంతటి గొప్ప ప్రతిభావంతుడు.

**ఊరక రారు మహాత్ములు** - భాగవతం

కం॥ ఊరక రారు మహాత్ములు
వారథముల ఇండ్లకడకు. వచ్చుట యెల్లన్
కారణములు మంగళములకు
నీరాక శుభంబు మాకు. నిజము మహాత్మా॥ 112

తా॥ ఓ! మహాత్మా! గర్గ మహామునీ! మీరు వూరక రారు. మీలాంటి గొప్ప వారలు మా ఇండ్లకు వచ్చుట మాకేదో మంచి జరిగే యోగ మున్నట్లున్నది. లేకున్న మీలాంటి వారు పిలవకనే వత్తురా అని అంటాడు నందుడు.

**సప్తైతే చిరజీవనః**

శ్లో॥ అశ్వర్థామ బలివ్యాసో. హనుమాంశ్చవిభీషణః।
కృపః పరశురామశ్చః సప్తైతే చిర జీవినః॥ 113

తా॥ అశ్వద్ధామ, బలిచక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపా చార్యులు, పరశురాముడు, యీ ఏడ్గురు చిరంజీవులు.

**త్వమేవ సర్వం మమ దేవ దేవ**

శ్లో॥ త్వమేవ మాతాచ పితాత్వమేవ। త్వమేవ।
బంధుశ్చ సఖాత్వమేవ। త్వమేవ విద్యా।
ద్రవిణంత్వమేవ। త్వమేవ సర్వం మమ దేవ దేవ॥ 114

తా॥ ఓ ప్రభూ నాకు తల్లివి తండ్రివి నీవే, బంధువు నీవే, మిత్రులు నీవే, విద్య నీవే, ధనము నీవే, అన్నీ నీవేనని, నిన్నే శరణు బొందుచున్నాను.

**కలుగనేటికి తల్లుల కడుపు చేటు** - భాగవతం

శ్లో॥ చేతులారంగ శివుని. పూజింపడేని
నోరు నొవ్వంగ హరికీర్తి. నుడువడేని
దయయు సత్యంబులోనుగా తలపడేని
కలుగ నేటికి తల్లుల. కడుపు చేటు॥ 115

తా॥ చేతులారా శివునికి అభిషేకం చేయడమూ నోరారా విష్ణువుని ధ్యానం చేయడం దయతో ధర్మంగా ప్రవర్తించడం సత్యం తప్పకుండ ఉండు వాడే ఉత్తముడు లేకున్న వాని పుట్టుక తల్లుల కడుపుకు చేటు తెచ్చును.

**ఛాయ పోలిక కుజన సజ్జనుల మైత్రి** - భత్తృహరి

గీ॥ మొదలు చూచిన కడుగొప్ప. పిదపకురుచ
నాది కొంచము తర్వాత. నధిక మగుచు
తనదు తన పూర్వపరి భాగ జనితమైన
ఛాయపోలిక కుజన సజ్జనుల మైత్రి॥ 116

తా॥ తన నీడ ఉదయం చాలా పెద్దదిగా ఉండి, మధ్యాహ్నానికి తన కాళ్ళ క్రిందకు వచ్చి అదృశ్యమౌతుంది. మధ్యాహ్నపు నీడ క్రమేణ క్రమేణా పెరిగిపోతుంది. మూర్ఖులతో స్నేహము ఉదయము నీడ వలె తగ్గుతుంది. ఉత్తముల స్నేహితం సాయంత్రం నీడ వలె అభివృద్ధి చెందుతుందని భావము.

**భూయో భూయోనమామ్యహం**

శ్లో॥ ఆపదామప హర్తారం. దాతారం సర్వసంపదాం।
లోకాభిరామం శ్రీరామం. భూయో భూయో నమామ్యహం॥ 117

తా॥ ఆపదలను పటాపంచలు చేయునది, అనేక సంపదలను చేకూర్చేది అదియేదనగా అదే శ్రీరామ నామం మరల మరలా ఆ రామ నామానికి నమస్కారం.

## కల్యాణం తత్రవైధృవం

శ్లో॥ సంతుష్టో భార్యయా భర్తా. భర్తా భార్యాతధైవచ।
యస్మిన్నేతత్కులం నిత్యం. కల్యాణం తత్ర వైధృవం॥ 118

తా॥ ఎక్కడ భార్యా భర్తలు అనురాగ వంతులై అన్యోన్యంగా ఉండి ప్రేమాభిమానాలతో వర్తింతురో, అక్కడ శుభములు ఐశ్వర్యములు స్థిరముగా ఉండును.

## నచ దైవాత్పరం బలం

శ్లో॥ నచవిద్యా సమో బంధు. ర్నచవ్యాధి సమోరిపుః।
నచాపత్యా సమస్నేహో. నచదైవాత్పరం బలం॥ 119

తా॥ విద్యతో సమానమైన బంధువు లేదు, వ్యాధితో సమానమైన శత్రువు లేదు. పుత్రుని వంటి స్నేహితుడు లేదు, దైవ బలంతో సమానమైన బలం లేదు.

## తస్మస్తేషాం నకారయేత్

శ్లో॥ రుణశ్శేషాగ్ని శేషాశ్చ - వ్యాధి శేషతధైవచ
పునశ్చవర్ధతేయస్మా - తస్మాచ్చేషం నకారయేత్ 120

తా॥ అప్పు కొంత కట్టి, కొంత మిగిలించుట, మంట కొంత ఆర్పి కొంత మిగిలించుట, అనగా రుణశేషం అగ్ని శేషం వ్యాధి శేషం ఉంచరాదు అట్లు ఉంచిన ఆ శేషం అనంతమై అంతా ముంచును.

## మాంగల్యం తంతునా నేన

శ్లో॥ మాంగల్యం తంతునానేన. మమ జీవన హేతునా।
కంఠే బధ్నామి శుభగే. త్వం జీవ శర ధాంశతం 121

తా॥ ఓ స్త్రీ రత్నమా యీ మాంగల్యం అనే సూత్రాన్ని నీ కంఠంలో ధరించు చున్నాను నీవు నా జీవిత భాగస్వామివై నాతో కూడి సుఖింపుము

నీవు నాతో హాయిగా నూరేండ్లు జీవించు అని మంగళ సూత్ర ధారణ చేస్తాడు ఆమె భర్త.

**తథేవలగ్న సుదినం తథైవ**

శ్లో॥ తథేవ లగ్నం సుదినంతథైవ।
తారా బలం చంద్ర బలంతదైవ॥
విద్యా బలం దైవ బలం తథేవ।
లక్ష్మీ పతే తేంఘ్రియుగం స్మరామి॥ 122

తా॥ వివాహ సమయాలలో యీ మంత్రం చెబుతుంటారు యిప్పుడు "యిక్కడ జరిగే ముహూర్తం యీ దంపతులకు మేలు చేకూర్చాలని, యీ లగ్నం మంచిదగు గాక, యీ దినం మంచిదగును గాక, తారా బలం చంద్ర బలం వీరికి చేకూరు గాక, అంతే గాక విద్యా బలం దైవ బలం చేకూరి, లక్ష్మీ నారాయణుల దివ్యానుగ్రహం వీరికి చేకూరాలని" అంటూ పురోహితుడు దైవ ధ్యానం చేస్తాడు.

**కృతఘ్నే నాస్తి దుష్కృతి** - రామాయణం

శ్లో॥ బ్రహ్మఘ్నేచ సురాపేచ
చౌర్యే భగ్నవ్రతే తథా
నిష్కృతిర్విహితో సద్భిం
కృతఘ్నే నాస్తి దుష్కృతి॥ 123

తా॥ బ్రహ్మ హత్యా పాపానికి పరిహారం ఉంది, కల్లు త్రాగి నందుకు, దొంగతనానికి, వ్రత భంగానికి పరిహారాలు ఉన్నాయి కాని కృతఘ్నుని పాపానికి నివారణ లేదు. కృతఘ్నుదనగా, మేలు చేసిన వానికి కీడు చేసినవాడు అని అర్థము.

**యత్రభ్రాతా సహోదరాః** - రామాయణం

శ్లో॥ దేశే దేశే కళత్రాణి - దేశే దేశేచ బాంధవాః
తంతుదేశం నపశ్యామి। యత్ర భ్రాతా సహోదరాః 124

తా॥ దేశంలో భార్య పోయిన భార్య లభించును దేశదేశాల్లో బంధువులు లభింతురు కాని లక్ష్మణుని వంటి తమ్ముడు, శ్రీరాముని వంటి అన్న లభించడం కష్టం.

**సుకృతం దుష్కృతం చైవ చత్వారః సమ భాగినః**

శ్లో॥ కర్తా కార యితా చైవ. ప్రేరకశ్చాను మోదకాః।
సుకృతం దుష్కృతం చైవ. చత్వారః సహభాగినః 125

తా॥ మంచి పని కాని, చెడు పనిగాని, చేయునప్పుడు ఆ పని చేయు వారికి అనగా, కర్తకు, కారకునికి, ప్రేరకునికి అనుమోదకునికి, యీ నలుగురకు పాపంలో, పుణ్యంలో సమాన భాగాలు ఉండునందురు.

**తెలియని నరు తెల్ప బ్రహ్మ దేవుని వశమే** - భర్తృ హరి

కం॥ తెలియని మనుజుని సుఖముగ
దెలుపందగు సుఖతరముగ. దెలుపగ వచ్చున్
తెలిసిన వానిం దెలిసియు
దెలియని నరుదెల్ప బ్రహ్మ. దేవుని వశమే॥ 126

తా॥ తెలియని మనుష్యునకు తెలుప వచ్చు తెలిసిన వ్యక్తికి ఇంకా సుఖ కరంగా తెలుపగ వచ్చును, కాని తెలిసీ తెలియని నరుదెల్ప బ్రహ్మ దేవునకైనను సాధ్యం కాదని భావము.

**మూర్ఖజన చిత్తము దెల్పన సాధ్యమేరికిన్** - భర్తృ హరి

చ॥ మకర ముఖాంతరస్తమగు. మానికమున్ పెకలింప వచ్చు పా

యకచల దూర్మికానికర. మైనమహోదధి దాటవచ్చు మ
స్తకమున పూవుదండవలె. సర్పమునైన ధరించవచ్చు, మ
చ్చిక ఘటియించి మూర్ఖజన. చిత్తము దెల్పనసాధ్యమేరికిన్॥ 127

తా॥ మకరము (ముసలి) నోటిలో నుండే మాణిక్యాన్ని తీయవచ్చును. భయంకరమైన సముద్రాన్ని దాటవచ్చును. విష సర్పాన్ని పూల దండవలె మెడలో వేసుకోవచ్చును కాని మూర్ఖుని చిత్తము తెలుసుకోవడం గాని మార్చడంగాని అసాధ్యము.

**జేరి మూర్ఖుల మనసు రంజింప రాదుః** - భర్తృహరి

గీ॥ తివిరి ఇసుమున తైలంబు. తీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు. ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
చేరి మూర్ఖుల మనసురం. జింపరాదు 128

తా॥ ఇసుకలో తైలము తీయవచ్చును. ఎండ మావులలో నీరు త్రాగవచ్చును, కుందేటికి కొమ్ములు సాధించవచ్చును. కాని మూర్ఖ జనుని యొక్క మనస్సును మార్చడం కష్టము.

**గతమయ్యెనితాంత గర్వమున్** - భర్తృహరి

ఉ॥ తెలివి యొకింతలేక యెడ
తృప్తుడనైకరి భంగిసర్వమున్
దెలిసితి నంచు గర్వితమ
తిన్ విహరించితి తొల్లియిప్పు, డు
జ్వల మతులైన పండితుల
సన్నిధి నించుక బోధ శాలినై
తెలియని వాడనై మెలగి
తిన్ గతమయ్యెనితాంత గర్వమున్॥ 129

తా॥ తెలివిలేక అహంకారముతో అన్నీ నాకే తెలుసుననే గర్వంతో మెలంగి

నాను ఇంతవరకు ఇప్పుడు మహా గొప్ప పండితులను జూచి వారి భాష చూచి నా అహంకారము గర్వము తగ్గిపోయినది వారి ముందు నేను చాలా అల్పుడనని గ్రహించ గలిగినాను.

**సాధు సంగంబు సకలార్థ సాధకంబు** - భర్తృహరి

గీ॥ సత్య సూక్తి ఘటించు. ధీజడిమ మాన్చు
గౌరవ మొసంగు జనులకు. కలుషమడచు
కీర్తి ప్రకటించు చిత్తవి స్ఫూర్తిజేయు
సాధు సంగంబు సకలార్థ సాధకంబు॥ 130

తా॥ మానవున్ని సత్యవంతునిగా జేయును, ధీరత్వము కలిగించును, గౌరవము పేరు ప్రతిష్టలు తెచ్చును, పాపములు పోగొట్టును మనస్సు ప్రకాశింప చేయును, ఇవి సాధు సత్పురుషుల సత్సాంగత్యము అన్నీ కలుగుటకు కారణము.

**ప్రకృతి జన్య గుణంబులు పూరుషాళికిన్** - భర్తృహరి

ఉ॥ ఆపదలందు ధైర్యగుణ
మంచిత సంపదలందు తాల్మియున్
భూప సభాంతరాళమున
పుష్కల వాక్చతురత్వమాజి, బా
హా పటు శక్తియున్ యశము
నందనురక్తియు విద్య యందు. వాం
ఛా పరివృద్ధియున్ ప్రకృతి
జన్యగుణంబులు పూరుషాళికిన్॥ 131

తా॥ ఆపదలలో కష్టాలలో ధైర్యం కలిగి ఉండాలి, విశేష సంపదలలో ఓర్పు కలిగి ఉండాలి, సభా స్థలిలో దారాళంగా మాట్లాడే తెలివి యుద్ధంలో విశేషమైన శక్తి ప్రదర్శించుట, కీర్తి ప్రతిష్టలయందు ఇష్టము కలిగి యుండుట, విద్యార్జన యందు విశేషమైన ఆపేక్ష కలిగి

యుండుట ఇవి అన్నియు ప్రతిభావంతులకు పుట్టుకతో వచ్చే సద్గుణాలు.

**అధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్** - భర్తృహరి

ఉ॥ నీరము తప్తలోహమున
నిల్చి యనామకమై నశించు, నా
నీరమె ముత్యమట్లునళి
నీ దళ సంస్థితమైతనర్చు। నా
నీరమె శుక్తిలో బడిమ
ణిత్వము గాంచు సమంచిత ప్రభల్
పౌరుష వృత్తులిట్ల ధము
మధ్యము నుత్తము గొల్చు వారికిన్॥ 132

తా॥ నీటి బిందువు వేడి పెనము పై బడి రూప నామాలు కోల్పోతుంది। ఆ నీటి బిందువే తామరాకుపై బడి ముత్యమట్లు ప్రకాశిస్తుంది. ఆ నీటి బిందువే చిప్పలో పడి మంచి ముత్యముగా మారి పోతుంది ఇలాగుననే తాను సేవించే వాని వల్ల తన జీవితం అధమునిగా గాని, మధ్యమునిగా గాని, ఉత్తమునిగా గాని మారిపోతుంది.

**జగతిన్ లభించుకడు పుణ్యము చేశిన యట్టి వారికిన్** - భర్తృహరి

ఉ॥ జనకుని పూజలన్ కడు ప్రసన్నుని చేయునతండు పుత్రు డే
వనిత మెలంగు భర్తృవశ వర్తినియై యది సత్కళత్ర యే
జనుడు విపత్తి సౌఖ్యముల సదృశ క్రియుడాతడు మిత్రు డీ
త్రయంబును జగతిన్ లభించుకడు పుణ్యము చేసిన యట్టి వారికిన్॥ 133

తా॥ తండ్రిని భక్తితో పూజించు వాడే పుత్రుడు, భర్తతో వినయంగా అనుకూలంగా ఉన్నదే ఉత్తమ భార్య। కష్టాలలో సుఖాలలో విడిపోకుండ సహకరించువాడే మిత్రుడు, ఇటువంటి పుత్రుడు, ఇటువంటి భార్య ఇటువంటి మిత్రుడు, పూర్వ పుణ్యము వల్లనే లభింతురు.

**జగతి నుపకర్తలకు నిది సహజ గుణము** - భర్తృహరి

గీ॥ తనువు లతిరస ఫల భార గురుతు గాంచు
నింగి వ్రేలుచు అమృత మొ సంగు మేఘ
దుర్దతులు గారు బుధులు సమృద్ధి జేయ
జగతి నుపకర్తలకు నిది సహజ గుణము॥ 135

తా॥ వృక్షాలు అతి భారమైన పండ్లను మోస్తూ వంగి ఉండును, జల భారముచే మేఘాలు వంగి ఉండును, సుజనులు సర్వ సంపదలతో తులతూగుతూ ఉన్నను గర్వ పడక సవినయంగా ఉందురు, పరోపకారా సక్తులకు వినయంగా ఉండటం సహజ గుణమై యుండును.

**పరహితార్థ ప్రాపకుల్ సజ్జనుల్** - భర్తృహరి

మ॥ తమ కార్యంబు పరిత్యజించియు పరార్థః ప్రాపకుల్ సజ్జనుల్
తమ కార్యంబు ఘటించుచున్ పరహితార్థ వ్యాపకుల్ మధ్యముల్
తమకై యన్యహితార్థ ఘాతుకజనుల్ దైత్యుల్ వృధాన్యర్థభం
గము గావించెడి వారలెవ్వరొ యెరుంగన్ శక్యమే యేరికిన్॥ 135

తా॥ తమ కార్యం వదలి పెట్టి ఇతరుల కార్యం చేయు వాడు ఉత్తముడు తమ కార్యంబులు చేయుచు ఇతరుల కార్యంబులు చేస్తూ తోడ్పడే వాడు మధ్యముడు, తన కొరకై ఇతరులకు నష్ట కష్టంబులు చేకూర్చే వాడు రాక్షసుడు, తనకేమీ ఉపయోగం లేకుండినా కష్టపడి ఇతరులకు కీడు చేసే వానిని ఏమనాలో తెలియుట లేదు మీరే అతనికి తగిన పేరు పెట్ట మంటుంది శాస్త్రం.

**మిత్రుడీ లక్షణంబుల మెలగుచుండు** - భర్తృహరి

గీ॥ అఘము వలన మరల్చు హితార్థకలితు
జేయు గోప్యంబు దాచు బోషించు గుణము

విడువ డాపన్నులే వడి వేళ నిచ్చు
మితృడీ లక్షణంబుల. మెలగుచుండు॥ 136

తా॥ మితృడు పాపాల నుండి రక్షించును, మంచి కోరుతూ మంచినే చేయును మితృని రహస్యములను గుప్తముగా ఉంచును సుగుణంబుల అభివృద్ధి చేయును. సహాయ సహకారములందించును. సుజనుడయిన మిత్రుడు ఇలాంటి మిత్రుని సంపాదించుకున్న వారు అదృష్టవంతులు.

**మహాత్ముల మైత్రియా గతిన్** - భర్తృహరి

ఉ॥ క్షీరము మున్నునీటి కొసగెన్ స్వగుణంబులు దన్నుచేరుటన్
క్షీరము తప్తమౌటగని చిచ్చురికెన్ వెతచే జలంబు. దు
ర్వార సుహృద్విపత్తి గని వహ్ని జొరంజనె దుగ్ధమంతలో
నీరముగూడి శాంతమగు నిల్చు మహాత్ముల మైత్రి యా గతిన్ 137

తా॥ పాలు నీరు మైత్రి చూడండి, ఎట్లున్నదో! పాలు తన్ను చేరిన నీళ్ళకు తన రంగు రుచి ఇచ్చిన తర్వాత, అగ్నిలో తపించ బడుతున్నపుడు పాలను కాపాడుటకై నీళ్ళు అగ్నిలో దుముకును, చల్లార్చుటకు ప్రయత్నం చేయగా మితృడైన నీళ్ళు అగ్నిలో పడుతుండగా చూచి బాధతో పాలు పైకి వచ్చి పొంగి నిప్పులలో పడి నీటికి సాహాయం చేస్తుంది. అప్పుడు మరలా తన మితృడు పాలు అగ్నిలో పడుతుండగా చూసి దుఖంతో మరలా పాలలో చేరి చల్లార్చుతుంది కావున సత్పురుషుల స్నేహం ఇలానే నిల్చి ఉంటుంది.

**లెక్కకు రానీయడు కార్యసాధకుడు** - భర్తృహరి

మ॥ ఒకచో నేలను పవ్వళించు యొకచో నొప్పారు పూసెజ్జపై
ఒకచో శాకములారగించు నొకచో నుత్కృష్టశాల్యోదకం
బొకచో బొంత ధరించు నొక్కొక యెడం యోగ్యాం బరశ్రేణి. లె
క్కకు రానీయడు కార్య సాధకుడు దుఖంబున్ సుఖంబున్ మదిన్। 138

తా॥ కార్య సాధకుడు నేలపై పండుకోగలడు, పూలపాన్పుపై పండుకోగలడు

ఒకతూరి ఆకు కూరలు తింటాడు ఒక తూరి మధుర పదార్థాలు భుజించును. ఒక తూరి బొంత ధరించును ఒక తూరి దుకూల వస్త్రాలు ధరించగలడు అయినా కార్య సాధకుడు ఇవేమీ లెక్కలో పెట్టుకోడు.

**తాప మందరు సాధు జనులు** - భర్తృహరి

గీ॥ ఖండితం బయ్యు భూజంబు వెండి మొలచు
క్షీణుడయ్యును నభివృద్ధి చెందుసోము
ఇవ్విధంబున విచారించి. యెదురగడుర
జనములకు దాపమందరు. సాధుజనులు॥ 139

తా॥ వృక్షాలను నరికినా మరలా మొలిచి పెరుగుతూనే యుండును చంద్రుడు తరుగుతూ పెరుగుతూ ఉండినా భీతి చెందదు. అలాగుననే కష్టాలు వచ్చినప్పుడు అధైర్య పడకూడదు. కృంగిపోక, నిదానంగా ఆలోచించినచో మరలా అభివృద్ధిలోనికి వచ్చెదరు.

**రక్షంతి పుణ్యాని పురాకృతాని** - భర్తృహరి

శ్లో॥ వనేరణే శతృజలాగ్ని మధ్యే
మహార్ణవే పర్వత మస్తకేవా
సుప్త ప్రమత్తం విషమస్తితం వా
రక్షంతి పుణ్యాని పురాకృతాని॥ 140

తా॥ ఎవరైనా అడవిలోనున్నా యుద్ధంలో నున్నా, శతృవుల మధ్యనున్నా, జలాల మధ్యనున్నా, అగ్ని మధ్యలో నుండినా, పర్వతాల పైనున్నా, నిద్రిస్తున్నా, వాని పూర్వ జన్మ పుణ్యాలు వానిని కాపాడును.

**నిల్లు గాలు తరి దాలిమి నూతులు ద్రవ్వటొప్పునే** - భర్తృహరి

చ॥ ధృతిగొని రోగముల్ జరయు దేహము నొంపక ముందెయింద్రియ
ప్రతి హతి లేక ముందె తన ప్రాణ విరామము కాకముందె. పం

డితజను డాచరింప దగు రీవి బ్రయత్నము ముక్తికిన్ మహో
ద్ధత శిఖ నిల్లు గాలుతరి దాలిమి నూతులు త్రవ్వుటొప్పునే॥ 141

తా॥ శరీరం ఆరోగ్యంగా యుండగానే, ఇంద్రియ పటుత్వం మంచిగా యుండగానే ఆయువు క్షీణింపక మునుపే తన శ్రేయఃస్సాధనములకై ప్రయత్నం చేయవలయును ప్రారంభంలో ప్రయత్నించక వృద్ధాప్యంలో ప్రయత్నించిన ఇల్లు అంటుకున్నపుడు బావిత్రవ్విన చందంగా ఉండును అని భావము.

**లబలబ లాడు వేళల తలంపగ శక్యమె రామనామమున్**

ఉ॥ ప్రబలి కఫంబు కంఠమున బాధలు పెట్టెడు వేళ చూపరుత్
గబగబ బైట పెట్టుడిక కార్యము లేదను వేళల కింకరుల్
దబదబ ప్రాణ వాయువుల లాగెడు వేళల నాలుచుట్టముల్
లబలబ లాడు వేళల దలంపగశక్య మెరామనామమున్। 142

తా॥ మరణ సమయంలో శ్వాస ఆడక బాధ పడునప్పుడు బంధువులంతా కూడి ఇక ఆశలేదు బైట పెట్టమనే వేళ, యమ కింకరులు ప్రాణాలు లాగే వేళ, భార్యా పిల్లలు విలపించే వేళలో రామనామాన్ని దైవ ధ్యానాన్ని చేయడం సాధ్యమేనా! అంటుంది శాస్త్రం.

**పరమ భక్తుల మనోలతల జిక్కె**

సీ॥ దైవ సృష్టియందున. ధరణి ఘనంబన్న
భరి యించెవలదాని. పాపరేడు
పాపరేదండైన. వాడన్న నతనికం
కణముగా ధరియించె, గరళగళుడు
గరళ కంఠుని గొప్ప, గాదలంచినను, మా
విభుని వాసుకినెత్తె. వెండికొండ
వెండికొండను నరుల్ పెద్దగా భావింప
లావున నెత్తెను రావణుండు

గీ॥ రావణుని వంచె। కార్తవీ ర్యార్జునుండు
అతని బడగొట్టె జమదగ్ని సుతుడు లీల
జామ దగ్ని గర్వము దోలె రామభద్రు
దతడు పరమ భక్తుల మనో లతల జిక్కె॥ 143

తా॥ యీ సృష్టిలో భూమే గొప్పదనుకుంటే। ఆ భూమిని ఆదిశేషుడు ధరించాడు। ఆదిశేషుడే ఘనమనుకుంటే ఆదిశేషుని కంకణముగా ధరించాడు శివుడు, శివుడే గొప్పవాడంటే ధరను వాసుకి ధరించె, వెండి కొండయే గొప్పదనుకుంటే, ఆ వెండి కొండను ఎత్తె రావణుండు, రావణుడే గొప్ప వాదన్న కార్తవీర్యార్జునుడు రావణుని అవలీలగా ఓడించె ఆ కార్తవీర్యుడే గొప్ప అనుకుంటే అతనిని సంహరించె పరశురాముడు, పరశు రాముడే గొప్ప అనుకుంటే అతని గర్వం పారద్రోలిన ఘనుడు రామచంద్రుడు, ఆ రామచంద్రుడు భక్తుల మనస్సులలో బంధింపబడినాడు అనగా వీరందరికంటే భక్తుడు గొప్పవాడని గ్రహించి భక్తులమై తరియించుదాము.

### సరసుని తోడి ముచ్చటలు. ఎంత తీపో

ఉ॥ చెరుకు రసంబుకన్న నునుచేడెల కన్నను దేగకన్న। భా
సురసుధ కన్న దియ్యనగు చూతము కన్నను బాండు శర్కరా
వరరుచి కన్న ధాత్రిమధురంబయితోచు వివేకియౌ మహా
సరసుని తోడి ముచ్చటలు సారెకు సల్పుచునున్న రాఘవా। 144

తా॥ సరసునితో సంభాషణలు చెరుకు రసంబు కన్నా, మామిడి పండ్ల రసము కన్నను, షర్కర కన్నను, అమృతముకన్నను మధురాతి మధురం కనుక అటువంటి సరసుణ్ణి సంపాదించుకొని తెలివితో ఆ మాధుర్యమంతా రుచి చూడవలసిందే.

### రెండే వచ్చిన పోవుపోయిన యెడన్ రావు

శా॥ రెండే వచ్చిన పోవుపోయిన యెడన్ రెండే సుమీరావికన్

రెండే వచ్చుచు పోవుచుండునెపు దుర్విన్ మానవ శ్రేణికిన్
దండిన్ పొల్పగు కీర్తినిందలును, మాన ప్రాణముల్ చూడికన్
మెండౌ కష్టసుఖంబులున్ గ్రమమునన్ సింహాద్రి రామాధిపా 145

తా॥ కీర్తి నిందలు వచ్చిన పోవు కష్ట సుఖాలు వస్తూ పోతూ ఉండును, మానము, ప్రాణము పోయిన తర్వాత అవి రావు కదా।

### వాక్చమత్కారము లేని ప్రజ్ఞ

ఉ॥ కారములేని కూర యుప కారములేని మనుష్యు. డోం
కారములేని మంత్ర మధి కారము లేని ప్రతిజ్ఞ వాక్చ మ
త్కారము లేని ప్రజ్ఞ గుణ కార విశేషము లేని లెక్క. సా
కారము లేని పాట కొర గావు సదాశివ సద్గురు ప్రభో 146

తా॥ ఉప్పు కారము సమముగా లేని వంట, ఉపకరించే లక్షణాలు లేని మనుష్యుడు, ఓం కారము లేనట్టి మంత్రము, అధికారములేకుండినా ప్రతిజ్ఞలు చేయడము, కూడికలు తీసి వేతలు లేని లెక్క, సుస్పంష్టంగా పాడలేని పాట, ఇవి పనికి రావని తాత్పర్యము.

### పోకన్ మానదు దేహమే విధమునన్

శా॥ పోకన్ మానదు దేహమే విధమునన్ పోషించి రక్షించినన్
రాకన్ మానవు హాని వృద్ధులు మహా రణ్యంబులో దాగినన్
గాకన్ మానవు పూర్వ జన్మకృతముల్ కాగల్గు నర్థంబులున్
లేకన్ మానవు ఎంత జాలి పడినన్ లేముల్ సిరుల్ రాఘవా 147

తా॥ ఎన్ని మందులు వాడినా ఎంత కాపాడినా యీ శరీరం ఉండదు. కష్టాలు వృద్ధాప్యము ఎక్కడ దాగినా వదలవు పూర్వ పుణ్య విశేషాలు వానిని అనుభవింపక తప్పదు ఎంత జాలి పడినా బాధపడినా తప్పించుకోవడం సాధ్యము కాదు.

## పాద స్పర్షం క్షమస్వయే

శ్లో॥ సముద్ర వసనేదేవి. పర్వతస్తన మండలే
విష్ణు పత్నీనమస్తుభ్యం। పాద స్పర్శం క్షమస్వయే। 148

తా॥ ఉదయం నిద్ర నుండి లేవగానే పాదాలు భూమిపై పెట్టునపుడు ఓ భూదేవీ! సముద్రాలను పర్వతాలను ధరించినటువంటి దానవు విష్ణువుకు భార్య అయిన దానవు నీకు నా నమస్కారమంటూ నమస్కరించుట మంచిది.

## జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ - రామాయణం

శ్లో॥ అది స్వర్ణమయీలంకా। నమేలక్ష్మణ రోచతే
జననీ జన్మ భూమిశ్చ। స్వర్గాదపి గరీయసి 149

తా॥ రామాయణంలోని యీ వాక్యం జగత్ప్రసిద్ధమైనది సందర్భము రావణ సంహారమైన తర్వాత దేదీప్య మానంగా ప్రకాశించే లంకా నగరాన్ని చూసి లక్ష్మణుడు, అన్నగారూ శత్రువును జయించినాము కదా యీ రాజ్యం కూడా మన స్వాధీనంలో పెట్టుకుందామంటాడు అందుకు శ్రీ రామచంద్రుడు లక్ష్మణా యీ సుందర నగరము నా మనస్సును ఆకర్షించుట లేదు కన్న తల్లి జన్మభూమి స్వర్గం కంటే గొప్పవని శ్రీ రాముడు చెప్పిన వాక్యమిది.

## తత్ర తిష్టామి దేవతా

శ్లో॥ ఉత్సాహం, సాహసం, ధైర్యం. బుద్ధిః శక్తి, పరాక్రమాః
షడైతేయత్ర తిష్టంతి. తత్రతిష్టామి దేవతాః 150

తా॥ ఉత్సాహము, ఉత్సాహము వలన సాహసము, సాహసమువలన ధైర్యము, ధైర్యము వలన బుద్ధిః బుద్ధి వలన శక్తి, శక్తి వలన పరాక్రమము, యీ ఆరు గుణాలు ఎక్కడ వుండునో అక్కడ దేవతలు నివసింతురు, యీ ఆరు గుణాలు లేని చోట రాక్షసులు నివసింతురు

అని భావము

**జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ** - నీతి శాస్త్రం

శ్లో॥ జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ. జిహ్వాగ్రే మిత్ర బాంధవాః।
జిహ్వాగ్రే బంధనప్రాప్తి. జిహ్వాగ్రే మరణం ధృవం॥ **151**

తా॥ మాట వలన సంపదలు వచ్చును, మాట వలన బంధు మిత్రులు ఏర్పడుదురు, మాట వలన బంధాలు, మాట వలన మరణం కూడా సంభవించును, కనుక నాలుకను అదుపులో పెట్టుకోవడం మంచిది.

**సంసార విషవృక్షస్య. ద్వేఫలే అమృతోపమే**

శ్లో॥ సంసార విషవృక్షస్య. ద్వేఫలే అమృతోపమే।
సుభాషిత రసాస్వాద. సత్సంగ సజ్జనైస్సహః॥ **152**

తా॥ సంసారమనే విష వృక్షానికి రెండు అమృత ఫలములు ఉన్నవి అవి, సుభాషితాలు ఆస్వాదించడం, సత్సాంగత్యము, మంచివారితో స్నేహము చేయుట ఇవి రెండు అమృత ఫలాలు.

**కాలో గచ్ఛంతి ధీమతాః**

శ్లో॥ కావ్యశాస్త్రవినోదేన. కాలోగచ్ఛంతి ధీమతాం
వ్యసనేనచ మూర్ఖాణాం. నిద్రయాకలహేనవా **153**

తా॥ సమయాన్ని సద్వినియోగం చేసుకొని కావ్య శాస్త్ర ప్రసంగాలు చేయువాడు బుద్ధిమంతుడు శ్రేష్టుడు సమర్ధుడు. దురభ్యాసాలతో దుర్వ్యసనాలతో కలహాలతో నిద్రతో కాలం గడుపు వాడు మూర్ఖుడు.

**దుఖ రాశి బాశి తొలగిపోవు** - భాగవతం

ఆ॥ అతి రహస్యమైన. హరిజన్మ కథనంబు
మనుజుడెవ్వడేని. మాపురేపు
చాల భక్తితోడ చదివిన సంసార

దుఃఖ రాశి బాసి తొలగిపోవు॥ 154

తా॥ పవిత్రమైన గొప్పదైన హరిజన్మ వృత్తాంతాలు ఏమానవుడైనా శ్రద్ధతో ఉదయము సాయంత్ర సమయాలలో భక్తితో చదివిన యీ సంసార సముద్రాన్ని దాటి దైవత్వం పొందగలడు.

**అష్టాదశైతే గంభీర జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకాః**

శ్లో॥ బ్రహ్మాచార్యో వశిష్ఠోత్రి, ర్మను పౌలస్త్య రోమశౌ।
మరీచీ, రాంగిరా, వ్యాసో, నారద, శ్శైనకో, భృగుః॥
చ్యవనో, యవనో, గర్గ, కశ్యపశ్చ, పరాశరః।
అష్టాదశైతే గంభీర జ్యోతి శాస్త్ర ప్రవర్తకాః॥ 155

తా॥ జ్యోతిష శాస్త్ర పరిశోధకులు గ్రంధాలు వ్రాసినవారు మహనీయులలో బ్రహ్మ, బృహస్పతి, వశిష్ఠుడు, అత్రి, మనువు, పౌలస్త్యుడు, రోమశుడు, మరీచి, అంగీరసుడు, వ్యాసుడు, నారదుడు, శ్శౌనకుడు, భృగు మహాముని, చ్యవన మహాముని, యవన మహాముని, గర్గముని, కశ్యపుడు, పరాశరుడు, అనువారు జ్యోతిశ్శాస్త్రంలో విశేష కృషి చేసిన మహాప్రవక్తలు పదునెమిది మంది

**వృక్ష రాజాయతే నమః**

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ. మధ్యతే విష్ణురూపిణే।
అగ్రతః శివరూపాయ. వృక్షరాజాయతేనమః॥ 156

తా॥ వటవృక్షంలో మొదట బ్రహ్మ ఉండును మధ్యన విష్ణువుండును అగ్రభాగంలో శివుడుండును అట్టి వృక్షానికి నమస్సులు చేయుము. దానిని వృక్షరాజము అందురు.

**శమీ శమయతే పాపం**

శ్లో॥ శమీ శమయతే పాపం - శమీ శతృవినాశనే।
అర్జునస్య ధనుర్ధారి - రామస్య ప్రియదర్శినః॥ 157

తా॥ శమీ వృక్ష (అనగా జమ్మి చెట్టు) మునకు పూజ చేశిన పాపం తొలగిపోవును। శమీ పూజ చేసిన శతృ వినాశనం జరుగును అర్జునుడు పాండవులు ఆయుధాలు దాచి ఉంచినది శ్రీరామునిచే పూజింపబడిన శమీ వృక్షానికి నమస్కారము.

**పాపీ చిరాయు సుకృతీ గతాయుః** - నీతిశాస్త్రం

శ్లో॥ దాతా దరిద్రః కృపణో ధనాఢ్యః।
పాపీ చిరాయుః సుకృతీ గతాయుః॥
రాజాకులీన సుకులీనసేవ్యః।
కలౌయుగే షడ్గుణమాశ్రయంతి॥ 158

తా॥ ధాత దరిద్రుడగును. బీదవాడు ధనవంతుడగును పాపిచిరాయువగును, సుకృతం చేసినవాడు ఆయుక్షీణుడగును. రాజుసేవకుడగును, సేవకుడు రాజగును, కలియుగంలో యీ పద్ధతి జరుగుచుండును.

**ధన మూల మిదం జగత్**

శ్లో॥ వేదమూల మిదం జ్ఞానం। భార్యామూల మిదంగృహం।
కృషిమూల మిదం ధాన్యం - ధనమూల మిదం జగత్॥ 159

తా॥ వేదాలు జ్ఞానానికి ఆధారము భార్య ఇంటికి ఆధారాం, కృషి వ్యవసాయము ధాన్యానికి ఆధారం, ధనము యీ జగత్తుకు ఆధారము.

**ఉత్తమే స్వార్జితం విత్తం** - నీతిశాస్త్రం

శ్లో॥ ఉత్తమే స్వార్జితం విత్తం। మధ్యమం పితృరార్జితం।
అధమం భ్రాతృ విత్తంచ। స్త్రీవిత్త మధ మాధమం॥ 160

తా॥ తాను సంపాదించిన ధనాన్ని అనుభవించుట శ్రేష్టము. తండ్రి సంపాదించిన ధనము అనుభవించుట మధ్యమము, అన్న దమ్ముల ధనము అనుభవించుట అధమము, స్త్రీవిత్తము అధమాధమము.

### **కృషితో నాస్తి దుర్భిక్షం** - నీతిశాస్త్రం

శ్లో॥ కృషితో నాస్తి దుర్భిక్షం. జపతో నాస్తి పాతకం।
మౌనేనకలహోనాస్తి. నాస్తి జాగరతో భయం॥ 161

తా॥ కష్టపడి పని చేసినవానికి కరువులేదు, జపము దైవ ధ్యానం చేయు వారికి పాతకం లేదు, మౌనంగా ఉన్నవానికి కలహాలు లేవు, మేల్కొని యున్నవానికి దొంగల భయము లేదు.

### **ప్రస్తావ సదృశం వాక్యం** - నీతిశాస్త్రం

శ్లో॥ ప్రస్తావ సదృశం వాక్యం। స్వభావ సదృశం క్రియాత్।
ఆత్మ శక్తి సమం కోపం. యోజానాతి సపండితః॥ 162

తా॥ సమయానికి తగినట్లు మాటలాడుట, ఇతరుల స్వభావమునకు సరిపోయే పనియు, తన శక్తికి తగిన కోపము, తెలుసుకొని ప్రవర్తించిన వాడే పండితుడని చెప్పబడును.

### **గోమాతా నమోస్తుతే**

శ్లో॥ సకలైశ్వర్య ప్రదాయినీ. దశావతార స్వరూపిణీ
సకలారిష్ట నివారిణీ. గోమాతా నమోస్తుతే 163

తా॥ గోమాత చాలా పవిత్రమైనది అన్ని ఐశ్వర్యాలు సమకూర్చునది, దశావతార స్వరూప మయినది, సకల కష్టములు తొలగించే గోమాతా నీకు నమస్కారం.

### **శిష్య పాపం గురుర్వజేత్**

శ్లో॥ రాజారాష్ట్ర కృతం పాపం - రాజ పాపం పురోహితః
భర్తాచస్త్రీ కృతం పాపం - శిష్యపాపం గురుర్వజేత్ 164

తా॥ తన రాజ్యములో ప్రజలు చేయు పాపము రాజునకును, రాజు చేయు పాపము పురోహితునకును, భార్య చేయు పాపం భర్తకును, శిష్యుడు

చేయు పాపము గురవునకును చెందును.

## దరిద్రేయవ్వనం వృధా

శ్లో॥ వృధావృష్టి సముద్రేచ. వృధా తృప్తేచ భోజనం
వృధా ధనపతౌదానం. దరిద్రేయవ్వనం వృధా 165

తా॥ సముద్రంలో కురిసిన వర్షం వృధా, అన్నము భుజించిన వానికి అన్నం పెట్టడం వృధా, ధనవంతునకు దానం ఇవ్వడం వృధా, దరిద్రునకు యవ్వనం ఉండటం వృధా!

## అశ్వమేధ సమం విదుః

శ్లో॥ దరిద్రాయ కృతం దానం। శూన్య లింగస్య పూజనం।
అనాధః ప్రేత సంస్కారం। అశ్వమేధ సమం విదు॥ 166

తా॥ దరిద్రునకు దానము చేయడము, పూజలు లేక నిలిచి పోయిన గుళ్ళలో పూజలు చేయడము, దిక్కులేని పీనుగకు దహన సంస్కారాలు చేయడము, అశ్వమేధ యాగం చేసినంతటి పుణ్యము చేకూర్చును.

## అతి వినయం ధూర్త లక్షణం

శ్లో॥ ముఖం పద్మ దళాకారం। వచశ్చందన శీతలం
హృత్కర్తరీ సమం చాతి. వినయం ధూర్త లక్షణం 167

తా॥ ముఖము పద్మ దళాకారంగా ఉండును, మాటలు శ్రీ గంధం కంటే చల్లగా ఉండును, మనస్సు కత్తెర వలె కఠినంగా ఉండును, హాని కలిగించు ఉద్దేశ్యంతో అతి వినయంగా ప్రదర్శిస్తుంటారు కొందరు వారి విషయాలలో జాగ్రత్త అవసరం.

## ధర్మ కీర్తి ద్వయం స్థిరం

శ్లో॥ అస్థిరం జీవనంలోకే - అస్థిరం యౌవనం ధనం।
అస్థిరం దారపుత్రాది - ధర్మ కీర్తి ద్వయం స్థిరం॥ 168

తా॥ లోకంలో జీవనం స్థిరమైనది కాదు, వయస్సు స్థిరమైనది కాదు, భార్యా బిడ్డలు స్థిరమైనవి కాదు, ధర్మము కీర్తి యీ రెండు మాత్రమే స్థిరమైనవి శాశ్వతమైనవి.

**తోలుగప్పిన చందమై తోచినట్లు**

గీ॥ నిత్య సంతోషుడై. నెగడువాని
కన్ని చోటుల సంపద లాని యుండు
చెప్పులిడుకున్న కాలికీ క్షితి తలంబు
తోలు గప్పిన చందమై తోచినట్లు **169**

తా॥ ప్రతి నిత్యము సంతోషము కలవానికి అన్ని చోటుల యందును సంపదలు చేకూరును, సుఖంగా జీవించును. ఎట్లనగా చెప్పులు వేసుకొన్న వానికి భూమండల మంతా చర్మం పైనే నడుస్తున్నట్లుండును అతడు సుఖ సంతోషాలతో జీవించును.

**సంతోషో నందనం వనం**

శ్లో॥ క్రోధో వైవస్వతోరాజా, ఆశా వైతరణీ నదీ।
విద్యా కామదుగాధేను, సంతోషోనందనం వనం॥ **170**

తా॥ కోపము యమ ధర్మరాజుతో సమానము. ఆశ అనునది యమ లోకం వెళ్ళే దారిలో ఉండి ప్రవహించే వైతరుణీ నది వంటిది విద్య కామధేనువుతో సమానమయినది సంతోషము నందనవనంలా ఆనందమును చేకూర్చునది.

**నీకు విరోధి లేడొకడు నేర్పున చూడుము** - భాగవతం

ఉ॥ లోకములన్నియున్ గడియ లోన జయించిన వాడవింద్రియా
నీకముచిత్తమున్ గెలువ నేరవు నిన్ను నిబద్ధుజేయు, నీ
భీకర శతృులార్గుర ప్రభిన్నుల జేసిన ప్రాణి కోటిలో
నీకు విరోధిలేడొకడు నేర్పున జూడుము దానవేశ్వరా॥ **171**

తా॥ ప్రహల్లాదుడు తండ్రితో అంటున్నాడు తండ్రి గారూ లోకాలన్నీ ఘడియలో జయించినా నంటున్నావే లోకాలన్నీ నీకు శత్రువులుగా ఎందుకయినారు? అసలు శత్రువులు వారు కారు. నీలో ఉండే శత్రువులను జయిస్తే నీకు ప్రపంచంలో శత్రువే ఉండదు. నీలో ఉన్న శత్రువులెవరనగా, కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము అను యీ శత్రువులను జయిస్తే ప్రపంచాన్నే జయించిన గొప్ప వీరుడవు అయ్యే వాడివి కదా ఓ రాక్షస రాజా!

**కమల నయనుదలుప కలుషహరము** - భాగవతం

ఆ॥ బిడ్డ పేరు పెట్టి, పిలుచుట విశ్రామ
కేలినైన మిగుల, కేలినైన
పద్య గద్య గీత. భావార్ధములనైన
కమల నయను దలుప కలుషహరము॥ **172**

తా॥ బిడ్డలకు భగవంతుని పేరు పెట్టుకొని గాని, నవ్వుతూ గాని, భక్తితో గాని, పరిహాసంగా కాని, పద్యాలతోగాని, గద్యాలతో గాని, గీతాలతోగాని, ఏ విధంగానైనా భగవన్నామం పలికినావంటే జన్మ ధన్యమవుతుంది.

**భక్తిని చిక్కిన క్రియనచ్యుతుండు సిద్ధముసుండీ** - భాగవతం

కం॥ చిక్కడు వ్రతముల క్రతువుల
చిక్కడు దానములశౌచ శీలతపములన్
చిక్కడు యుక్తిని, భక్తిని
చిక్కిన క్రియనచ్యుతుండు సిద్ధముసుండీ॥ **173**

తా॥ భగవంతుడు వ్రతములు, క్రతువులు, దానములు, శుచిత్వము, తపస్సు, నిష్టలు, కఠిన వ్రతాలు, ఇలాంటి వాటికి చిక్కడు, భక్తికి చిక్కినంత సులభంగా భగవంతుడు దేనికీ చిక్కడు.

**గోవువెంటతగులుకోడె భంగి** - భాగవతం

ఆ॥ నాకు మేలు గోరు నా భక్తులకు గాని
భక్తజనులకేను పరమగతియు
భక్తుడెందు జనిన బరతెంతు వెనువెంట
గోవువెంట తగులు కోడెభంగి॥ 174

తా॥ నాకు మేలు గోరే నా భక్తులకు నేనే పరమగతిని. నా భక్తుడెందు జనిన అతని వెంటనే ఉండి అతని రక్షించే బాధ్యత నేను తీసుకుంటాను. ఏ విధంగానంటే! గోవువెంట కోడెవలె.

**ధనమధాందుల కొలువేల తాపసులకు** - భాగవతం

సీ॥ కమనీయ భూమి భాగములు లేకున్నవే
పడియుండుటకు దూది పరుపులేల।
సహజంబులగుకరాం జలులులేకున్నవే
భోజన భాజన పుంజమేల।
వల్కలాజినకుశా వళులు లేకున్నవే
కట్టదుకూల వస్త్రంబు లేల।
గొనకొని వసియింప గుహలు లేకున్నవే
ప్రాసాది సౌధాది పటములేల

గీ॥ ఫల రసాదులు కురియవే। పాదపములు।
స్వాదుజలములు నీయవే సకల నదులు।
పొసగ బిక్షయు పెట్టరే, పుణ్య సతులు।
ధన మధాందుల కొలువేల తాపసులకు॥ 175

తా॥ ప్రశాంతమైన భూభాగముండగా, పండుకొనుటకు దూది పరుపు లెందుకు? సహజమైన చేతులు ఉండగా భోజనము చేయుటకు పాత్రలెందుకు? నారచీరలు నార వస్త్రాలు ఉండగా, కట్టుకొనుటకు పట్టు వస్త్రాలు ఎందుకు? నివాసం చేయుటకు గుహలు దండిగా

ఉండగా, దివ్య భవనాలెందుకు? పండ్ల చెట్లకు రుచికరమైన పండ్లు ఉండగా వేరే పంటలెందుకు? రుచి కరమైన నీళ్ళు నదులలో ప్రవహించు చుండగా, దిగులెందుకు? పుణ్య స్త్రీలు బిక్షలు పెడుతుండగా ధనమదాంధులతో కొలువులు సంబంధాలు తాపసులము అయిన మాకెందులకు? అట్టి సుఖములు మాకు వలదు.

**పుత్రులు శత్రులుగాక మిత్రులే** - జీ.బ్ర.రా. సారామృతం

చ॥ కొడుకులు కల్గుదాక నొకకొన్ని దినంబులు చింత నందనుల్
పొడమియు యాయువున్ బలము విద్యయు బుద్ధియు చాలకల్గగా
ఉడుగని చింత కల్గితను నోలి భజింపని చింత తండ్రి. కె
ప్పుడు కడుచింత చేయుదురు పుత్రులు శత్రులుగాక మిత్రులే॥ 176

తా॥ కొడుకులు కలిగే అంత వరకు కొడుకులు లేరనే చింత, కొడుకులు కల్గిన తర్వాత వారికి విద్య, ఆరోగ్యము, ఉద్యోగము, ధన సంపాదన, వివాహము, సంతానములు కలుగాలనే చింతలు, అన్నీ కలిగిన తరువాత తనను పోషించలేదనే చింత, తండ్రికి ఎప్పుడూ చింతలు కలిగించే పుత్రులు శత్రువులు గాక మిత్రులెట్లగుదురని భావన.

**సర్వస్యగాత్రస్య శిరః ప్రధానం** - నీతి శాస్త్రం

శ్లో॥ సర్వస్యగాత్రస్య, శిరః ప్రధానం।
సర్వేంద్రియాణాం, నయనం ప్రధానం॥
షణ్ణాం రసానాం లవణం ప్రధానం।
భవేన్నదీనా ముదకం ప్రధానం॥ 177

తా॥ శరీరానికంతా శిరస్సు ప్రధానం, ఇంద్రియముల అన్నింటిలో కండ్లు ప్రధానం, రుచులకన్నిటికి ఉప్పు ప్రధానం, నదులు కన్నిటికి నీరే ప్రధానం (లేక ముఖ్యము).

**దూరతః పరివర్జయేత్** - నీతి శాస్త్రం

శ్లో॥ కుదేశంచ కుమిత్రంచ కురాజ్యంచ కుబాంధవాన్।
కుభార్యంచ కురాష్ట్రంచ, దూరతః పరివర్జయేత్॥ 178

తా॥ చెడు దేశమును, చెడు మిత్రులను, చెడు రాజ్యమును, చెడు బంధువులను, చెడు భార్యను, చెడు రాష్ట్రాన్ని, వదలుకోవడం మంచిది.

**త్యక్త లజ్జా సుఖీ భవేత్** - నీతి శాస్త్రం

శ్లో॥ గీతా వాద్యతథా నృత్యే, సంగ్రామే రిపుసంకటే।
ఆహారే వ్యవహారేచ, త్యక్తలజ్జాం సుఖీ భవేత్॥ 179

తా॥ గీతాలాపన చేయునప్పుడు, వాయిద్యం వాయించునప్పుడు నృత్యము చేయునప్పుడు, యుద్ధములో శత్రువుల మధ్యనున్నప్పుడు, ఆహారం భుజించునప్పుడు, వ్యవహారముల యందును, సిగ్గు పడరాదు.

**సుపుత్రః కులదీపకాః** - నీతి శాస్త్రం

శ్లో॥ శర్వరీ దీపకశ్చంద్ర. ప్రభాతోద్దీపకోరవిః।
త్రైలోక్యదీపకో ధర్మ. సుపుత్రః కులదీపకాః॥ 180

తా॥ చంద్రుడు రాత్రిని ప్రకాశింప జేయును, సూర్యుడు పగలును ప్రకాశింప చేయును, ధర్మము మూడు లోకాలను ప్రకాశింపచేయును, మంచి పుత్రుడు కులమును ప్రకాశింప చేయును.

**నాయకంబహు నాయకం** - నీతి శాస్త్రం

శ్లో॥ నశ్యత్య నాయకం కార్యం - తథైవ శిశునాయకం।
స్త్రీ నాయకం తథోన్మత్త. నాయకం బహు నాయకం॥ 181

తా॥ యజమాని లేని పని చేసినా చెడిపోవును, పిల్లల పెత్తనంతో చేసిన పని చెడిపోవును, స్త్రీల పెత్తనంతో చేసిన పని చెడిపోవును, ఎక్కువ

మంది నాయకులుండినను పని చెడిపోవును.

**లోభశ్చేద గుణేనకిం** - భర్తృహరి

శ్లో॥ లోభశ్చే దగుణేనకిం పిశునతాయద్యస్తికిం పాతకైః।
సత్యంచే తపశాచకిం శుచి మనోయద్యస్తి తీర్ధేనకిం॥
సౌజన్యం యది కింబలేన మహిమాయద్యస్తికిం మండనైః।
సద్విద్యాయదికింధనై రపయశోయద్యశ్చికింమృత్యునా॥ 182

తా॥ లోభ గుణమును మించిన దుర్గణము లేదు, ఇతరులపై నిందలు వేయుట కంటే పాపం లేదు, సత్యం కంటే మించిన తపస్సు లేదు, స్వచ్ఛమైన మనస్సు కంటే పుణ్య తీర్ధం లేదు, సౌజన్యం కంటే గొప్ప బలం లేదు, గొప్పదనం కన్నా అలంకారము లేదు, మంచి విద్య కంటే ధనం లేదు, అపకీర్తికన్నా మృత్యువు లేదు.

**చింతాజ్వరో మనుష్యాణాం** - నీతి శాస్త్రం

శ్లో॥ చింతా జ్వరో మనుష్యాణాం.
వస్త్రాణామాతపో జ్వరః
అసౌభాగ్యం జ్వరం స్త్రీణాం
అశ్వానా మైధునం జ్వరః॥ 183

తా॥ మనుష్యులకు చింతయే జ్వరము, వస్త్రములకు ఎండయే జ్వరము, స్త్రీలకు, వైధవ్యమే జ్వరము, గుఱ్రములకు మైధునమే జ్వరము.

**ఉత్తమే క్షణకోపస్య** - నీతి శాస్త్రం

శ్లో॥ ఉత్తమే క్షణ కోపస్య మధ్యమే ఘటికాద్వయం
అధమే స్యాద్ద హోరాత్రం పాపిష్టే మరణాంతకం 184

తా॥ ఉత్తములకు కోపము క్షణకాలముండును, మధ్యములకు రెండు ఘడియలుండును, అధములకు కోపము ఒక పగలు ఒక రాత్రి ఉండును, పాపిష్టులకు మరణించు వరకును కోపముండును.

**త్యజన్తి భార్యా దశ పుత్రమాతరం** - నీతి శాస్త్రం

శ్లో॥ వివాద శీలా స్వయమర్థ చోరిణీం।
పరాను కూలాం పరిహాస భాషిణీం॥
అగ్రాసినీ మన్య గృహ ప్రవేశినీం।
త్యజంతి భార్యాదశ పుత్రమాతరం॥ 185

తా॥ కలహించు స్వభావం కలదానిని, తన ఇంటి సొమ్ములను దొంగిలించు దానిని, పరులకు అనుకూలమైన దానిని పరిహాసముగా మాట్లాడు దానిని, ఇరుగు పొరుగు ఇండ్లకు వెళ్ళు దానిని, ఇట్టి స్వభావం గల స్త్రీని పది మంది పిల్లల తల్లి అయినా వదలి పెట్టుట మంచిది.

**క్షమారూపం తపస్వినాః**

శ్లో॥ కోకిలానాం స్వరో రూపం। పాతివ్రత్యంతుయోషితాం।
విద్యారూపం విరూపానాం। క్షమా రూపంతపస్వినాం॥ 186

తా॥ కోకిలకు స్వరమే అందము, స్త్రీలకు పాతివ్రత్యమే అందము, అందము లేని వానికి విద్యయే అందము, తపస్సంపన్నులకు ఓర్పే అందము.

**స్త్రీణాం ప్రత్యక్ష రాక్షసాం**

శ్లో॥ దర్శయాచిత్త వైకల్యం, స్పర్శ నాత్తుధనక్షయం।
సంభోగాత్కిల్బిషం పుణ్యం, స్త్రీణాం ప్రత్యక్ష రాక్షసాం॥ 187

తా॥ వారకాంతలు వేశ్యలు ప్రత్యక్ష రాక్షసులు, వీరిని చూచుటతోడనే మనో వికారములు కలుగును, ముట్టు కొనుట వలన ధన నష్టము జరుగును. వేశ్యలతో సంబంధం వలన సర్వ పాపములు అంటుకొనును.

**మర్దయేద్గుణ వృద్ధయే** - నీతి శాస్త్రం

శ్లో॥ దుర్జనం కాంచనం భేరీం। దుష్ట స్త్రీ దుష్ట వాహనం।
ఇక్షుఖండాన్ తిలాన్ భ్రష్టాన్। మర్దయేద్గుణ వృద్ధయే॥ 188

తా॥ దుష్టునికీ, బంగారమునకు, భేరీ, ఢంకకు చెడు స్త్రీకి, చెడు గుర్రమునకు చెరుకు గడలకు నువ్వులకు భ్రష్టులకు, వీరందరికీ దెబ్బలు పడే కొద్దీ గుణము పెరుగును.

**భార్యారూపవతీ శత్రూ** - నీతి శాస్త్రం

శ్లో॥ పితాచరుణవాన్ శత్రు మాతాచవ్యభిచారిణీ।
భార్యా రూపవతీ శత్రూ పుత్రః శతృనపండితః॥ 189

తా॥ పుత్రులకు అప్పులు చేసిపెట్టిన తండ్రి శత్రువు, వ్యభిచారము చేయు తల్లి శత్రువు, భార్య రూపవతిగా యుండునది శత్రువు, విద్యావంతుడు కాని పుత్రుడు తండ్రికి శత్రువు.

**దశమే స్వర్గయోనయః**

శ్లో॥ సత్యం రూపం శృతం విద్యా. కౌల్యం సీలం బలం ధనం
శౌర్యంచ చిత్ర భాష్యంచ. దశమే స్వర్గ యోనయాః॥ 190

తా॥ సత్యము మాటలాడుట, చక్కగా ఉండుట, అందరితో చిరునవ్వుతో మాటలాడుట, శుభ్రంగా ఉండుట, పెద్దవారి మాటలు వినుట, దేవతార్చనలు చేయుట, సచ్ఛీలవంతుడై యుండుట, దర్పంగా ఉండుట, బాగా ధనం సంపాదన పరుడై ఉండుట, పరాక్రమవంతుడై ఉండుట, యీ పది లక్షణాలు ఉన్నవాడు దైవ సమానుడు.

**అణిమా మహిమా చైవ** - అమరము

శ్లో॥ అణిమా మహిమాచైవ. లఘిమా గరిమాత థా
ప్రాప్తిః ప్రాకామ్యమీశత్వం. వశిత్వం చాష్ట సిద్ధయః॥ 191

తా॥ సాధన చతుష్టయ సంపన్నుడై సాధనా మార్గంలో సిద్ధి పొందిన వారలు అణువంత చిన్నవారు కాగలరు. కొండంత పెద్దవారు కాగలరు. దూది అంత తేలిక కాగలరు. కొండంత బరువు కాగలరు. ఏది కావాలనుకుంటే అది చేయగలరు. యీ లక్షణాలన్నీ ఆంజనేయునిలో

మనం చూడగలము. వీటిని అణిమాది అష్ట సిద్ధులు అని అందురు.

## నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి

శ్లో॥ పితా రక్షతి కౌమారే - భర్తారక్షతి యవ్వనే।
పుత్రా రక్షతి వార్ధక్యే - నస్త్రీ స్వాతంత్ర మర్హతి॥ 192

తా॥ స్త్రీని బాల్యంలో తండ్రి రక్షింప వలయును, యవ్వనంలో భర్త రక్షించ వలయును, వృద్ధాప్యంలో పుతృలు రక్షించవలయును. స్త్రీని స్వేచ్ఛగా వదలరాదు, అనగా స్త్రీని బంధీగా యుంచుట అనుకోరాదు స్త్రీ అమూల్య రత్నము అందుకే, ఆమెను స్త్రీ రత్నము, వధూ రత్నము, కన్యా రత్నము, తరుణీ రత్నము, అని అంటారు. అటువంటి విలువైన రత్నానికి తండ్రిని, భర్తను, సంతానాన్ని రక్షక భటులుగా ఉండి ఆమెను కాపాడుకోవాలని భావము. యిలా రక్షణ లేకపోయిన యెడల ఆ విలువైన రత్నాన్ని ఎవరైనా అపహరింపవచ్చునని భావము.

## వృద్ధస్య తరుణీ విషం

శ్లో॥ అసభ్యాసే విషం శాస్త్రం అజీర్ణే భోజనం విషం।
దరిద్రస్య విషం గోష్టి వృద్ధస్య తరుణీ విషం॥ 193

తా॥ అభ్యాసము లేకుండిన శాస్త్రము విషము, అజీర్ణమయినచో తిన్న తిండి విషము, దరిద్రునకు వినోద వార్తలు విషము, ముసలితనంలో వయస్సు భార్య విషము.

## అష్టభోగాః ప్రకీర్తితాః

శ్లో॥ దాసీ భృత్యస్సుతో బంధు. వస్తు వాహనమే వచ।
ధన ధాన్య సమృద్ధించ. అష్టభోగాః ప్రకీర్తితాః॥ 194

తా॥ ఇంటిలో దాస దాసీ జనంలు ఉండుట, సుతులు బంధువులు, వాహనములు, వస్తులోపాలు లేకుండుట, ధన, ధాన్యములు సమృద్ధిగా ఉండుట వీనిని అష్టభోగాలు అందురు.

**ఆయే దుఃఖం వ్యయే దుఃఖం** - శంకరాచార్యులు

శ్లో॥ అర్థానా మార్జనే దుఖం - మార్జితా నాంచ రక్షణే।
ఆయే దుఃఖం వ్యయే దుఃఖం - కిమర్థం దుఃఖ భాజనం॥ 195

తా॥ ధనం సంపాదించుటలో కష్టము దుఃఖము, సంపాదించిన ధనాన్ని కాపాడుకోవడం దుఃఖము, ఆ ధనం ఖర్చు అయినప్పుడు దుఃఖము యీ దుఃఖంతో కూడిన ధనంతో సుఖమెక్కడిది.

**సర్వాంగే దుర్జనే విషం**

శ్లో॥ వృశ్చికస్య విషం పుచ్చం। మక్షికస్య విషం శిరః
తక్షకస్య విషం దంష్ట్రా. సర్వాంగే దుర్జనే విషం॥ 196

తా॥ తేలుకు విషం తోక యందు ఉండును, ఈగకు విషం తల యందుండును, పాముకు కోర యందు విషముండును, దుర్మార్గునకు శరీర మంతా విషముండును.

**మిత్రదండ మభాషణం**

శ్లో॥ తస్కరస్యవధోదండా దాసీ దండస్తు ముండనం।
భార్యా దండం పృధక్ శయ్యా మిత్రదండ మభాషణం॥ 197

తా॥ దొంగను వధించడం అనే శిక్ష అనుభవింప చేయవలెను, దాస దాసీ జనానికి తల గొరిగించడం, వారికి తగిన శిక్ష, భార్యకు శిక్ష విధించడం అంటే వేరే శయ్యను యేర్పాటు చేయడము, మిత్రునికి శిక్ష మాటలాడకుండ ఉండడమే శిక్ష.

**తల్లి కల్గిన యాత్రల తలపులేల**

గీ॥ తల్లి కల్గిన యాత్రల తలపులేల
విద్య కలిగిన వానికి విత్తమేల
సిగ్గు కల్గిన భూషణ శ్రేణియేల

కవిత కల్గిన రాజ్యాధి కారమేల 198

తా॥ తల్లి ఉండిన తల్లిప్రేమను పొందిన వారలు యాత్రలు చేయ వలసిన పని లేదు. విద్యా ధనమున్నవానికి బాహ్య ధనంతో పనేముంది, సిగ్గు ఉండిన వారికి భూషణ అలంకారము అక్కర లేదు. కవిత ఉంటే వేరే సామ్రాజ్యాలతో పని లేదు.

### సంఘే శక్తీ కలౌ యుగే

శ్లో॥ త్రేతాయాం మంత్ర శక్తిశ్చ
జ్ఞాన శక్తి కృతేయుగే।
ద్వాపరే యుద్ధ శక్తిశ్చ
సంఘే శక్తీ కలౌయుగే॥ 199

తా॥ త్రేతాయుగంలో జ్ఞాన శక్తి ముఖ్యము. కృత యుగంలో మంత్ర శక్తే ముఖ్యము. ద్వాపర యుగంలో యుద్ధ శక్తి ముఖ్యము. కలియుగంలో సంఘ శక్తే ముఖ్యము.

### మగువకేలనగలు మనసిచ్చు మగడున్న

ఆ॥ నగలు లేవటంచు వగజెందుటే గాని
నగల వల్లలేని సొగసురాదు
మగువకేలనగలు మనసిచ్చు మగడున్న
వాస్తవమ్ము నార్ల వారి మాట॥ 200

తా॥ స్త్రీకి నగలు ముఖ్యం కాదు, ఆ నగల వల్ల ఎన్నో కష్టాలు వచ్చే అవకాశాలు గలవు స్త్రీకి మనసిచ్చే మగడుండిన నగలెందుకు. అవసరము లేదని నార్ల వారి మాట.

### విలువ తెలిసి చదువు తెలుగు బిడ్డ

గీ॥ గడచి పోయినట్టి క్షణము తిరిగిరాదు
కాలమూర కెపుడు గడువబోకు

దీపమున్నయపుడె దిద్దుకోవలెనిల్లు
విలువ తెలిసి చదువు తెలుగు బిడ్డ॥ 201

తా॥ తెలుగు బిడ్డా గడచిపోయిన నిముషం తిరిగి రాదు కనుక, కాలాన్ని వృథాగా గడుప వద్దు. దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకున్నట్లు సమయం విలువ తెలిసి శ్రద్ధగా చదువుము.

### నరుడు మెచ్చేనేని. నారాయణుడు మెచ్చు

ఆ॥ నరుడు మెచ్చేనేని నారాయణుడు మెచ్చు
దీనులందు దేవ దేవుడుండు
మాన వార్చనంబె మాధవార్చనమురా
లలితసుగుణ జాల తెలుగు బాల॥ 202

తా॥ నరులు మెచ్చే పని చేస్తే నారాయణుడు కూడా మెచ్చుతాడు. దీన జనుల యందు చేవ దేవుడుంటాడని మరువరాదు. కావున మానవుల సేవయే మాధవుని సేవగా భావించుమని తెలుగు బాలలకు బోధించాడు.

### నాల్క దాటిన మాటలు నగరు దాటు

గీ॥ తన రహస్యము నొకరితో ననియు మరల
నితరులకు చెప్పవలదని హెచ్చరించు
కంటె, చెప్పక యుండుట కరముమేలు
నాల్క దాటిన మాటలు నగరు దాటు॥ 203

తా॥ చాలా మంది యేదో రహస్యము చెప్పి మరలా ఎవరితో చెప్పవద్దని చెప్పుదురు. కాని ఆమే మొదట యీామెకు చెప్పకుండిన మంచిది కదా! వద్దన్నా ఈమె చెబుతుంది. ఆ వాక్యం నగరం దాటిపోతుంది. కావున రహస్యమును ఎవరితో చెప్పరాదు.

### కాముశక్తినోర్వ. గలరె జనులు

ఆ॥ ఎంత శాంతులయ్యు నెంత జితేంద్రియు

దయ్యుగడు వివిక్త మయిన చోట
సతుల గోష్ఠిచిత్త చలనమొందుదు రెందు
కాము శక్తినోర్వ గలరె జనులు॥ 204

తా॥ ఇది వ్యాసుల వారి రచన. ఇందులో పరోక్షంగా వీరి తండ్రి పారాశరుడు మహా తపస్సంపన్నుడు అయి వుండి కూడా పడవ నడిపే దాశరాజు కూతురును కామించి రమించ ప్రయత్నం చేయగా, ఆమె స్వామీ నాది చిన్న కులం, నా శరీరం చేపల కంపు, అని ఆక్షేపణ చేయగా ఆమె శరీరం సుగంధ పరిమళం అయ్యేటట్లు వరమిచ్చాడు, పగలు బయలు ప్రదేశంలో స్త్రీ పురుషుల కలయిక ధర్మమేనా అనగా చీకటి అయ్యేటట్లు చేస్తానన్నాడు ఆమెను అనుభవించాడు. కాబట్టి ఏకాంతంగా ఎంత వారైనా స్త్రీలతో కలసి ఉండిన పతనం కాక తప్పదని భావము.

**పుట్టినింటికి కడుగూర్చు పొలతి యెపుడు** - గయోపాఖ్యానం

గీ॥ మగువమీదను పతికెంత మక్కువైన
మగువ మీదను పతికెంత మమత యున్న
ఉవిదకాపురంబెంతగా నొప్పియున్న
పుట్టినింటికి కడుగూర్చు పొలతి యెపుడు॥ 205

తా॥ అర్జునుడు సుభద్రతో పలికే మాటలు ఇవి. భార్య మీద భర్తకెంత మమకారముండినా, ఆమె మీద భర్త కెంత మమతానురాగాలు ఉండినా, ఆమె కాపురం ఎంత సౌఖ్యంగా ఉండినా ఆడువారికి పుట్టినింటినే పొగడడము, పుట్టినింటి గొప్పలే కనపడును గాని భర్త గొప్పతనాలు శక్తి ప్రేమలు కనపడవని అర్జునుడు సుభద్రను ఎత్తి పొడుపు మాటలన్నాడు.

**మగని కూర్మి అధికంబు. మగువకెపుడు** - గయోపాఖ్యానం

గీ॥ సారె చీరెలు నగలును చాలగొనుచు
పుట్టినిండ్ల గుల్లలు చేసి పోయి సతులు
తుదకు మగనిపక్షముచేరి ఎదురగుదురు
మగనిపై కూర్మి అధికంబు మగువకెపుడు॥ 206

తా॥ సుభద్ర అన్న గారైన శ్రీ కృష్ణుని దగ్గెర రాయబారానికి వెళ్ళగా "యీ స్త్రీలు పుట్టి నింటి నుండి నగలు చీరెలు సారెలు తీసుకవెళ్తూ పుట్టినింటిని గుల్ల చేస్తుంటారు చివరకు భర్త వైపుననే ఉంటూ భర్త చేయు పనే సరైనదని వాదింతురు వారికి భర్తే ఎక్కువ. పుట్టింటి వారంటే లెక్కలేదు" అని అన్నాడు శ్రీ కృష్ణుడు.

**ఇంతింతై వటుడింతయై** - భాగవతం

శా॥ ఇంతింతై వటుడింతయై మరియు। తానింతై నభోవీథిపై
నంతైతోయజ మండలాగ్రమున। కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధృవునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు. బ్రహ్మాండాంత సంవర్తి యై॥ 207

తా॥ భాగవతంలో వామన మూర్తి ఆవిర్భవించి అలా అలా పెరుగుతూ చంద్ర మండలం, సూర్య మండలం, నక్షత్ర మండలం, ధృవ మండలంపై దాటుతూ బ్రహ్మాండాన్ని ఆక్రమించుకున్నాడు.

**పరమేశా గంగ విడువు పార్వతి చాలున్** - శ్రీనాథ చరిత్ర

కం॥ సిరిగలవానికి చెల్లును
తరుణుల పదునారువేల తగపెండ్లాడన్
తిరిపెమున కిద్దరాండ్రా
పరమేశా గంగ విడువు పార్వతి చాలున్॥ 208

తా॥ పలనాటి గ్రామాలలో శ్రీ నాథ కవి సార్వ భౌముడు సంచారము

చేయుచుండగా ఒక గ్రామంలో త్రాగడానికి నీళ్ళు లేక బావిలో దిగి చిన్న చిప్పలతో నీళ్ళు పోసుకుంటుండగా తనకు దాహమై వారిని నీళ్ళు అడుగగా బాబూ అన్నమన్నా పెట్ట గలం కాని నీళ్ళు ఇవ్వలేమన్నారుట. దాహం బాధతో శివుని గూర్చి ఆ కవి ఆశువుగా యీ పద్యం చెప్పాడట శ్రీ కృష్ణునిలాంటి ధనికునకు పదునారువేల భార్యలుండినా ఉండవచ్చు నీకెందుకయ్యా ఇద్దరు భార్యలు, నీవు ముందే బిక్షాటన చేశేవాడవు ఒక భార్య పార్వతి చాలు గంగను మాకు పంపుము. నీళ్ళ లేక చాలా బాధ పడుతున్నామని చెప్పగానే కుంభ వర్షం కురిసి నదీనదులు ప్రవహించాయట.

**కుంజర యూధంబు దోమకుత్తుక జొచ్చెన్** - తెనాలి రామక్రిష్ణ కవి సమస్యాపురాణం

కం॥ రంజన చెడి పాండవులరి
భంజనులై విరటు గొల్వ పాలైరకటా
సంజయా, యేమని చెప్పుదు
కుంజర యూధంబు దోమ. కుత్తుక జొచ్చెన్॥ **209**

తా॥ మహా పరాక్రమవంతులైన పాండవులు ఒక్కొక్కరు వెయ్యేనుగుల బలం కల్గిన వారు సామాన్యుడైన విరాట రాజు దగ్గర సేవకులుగా ఉండడము ఎంత ఆశ్చర్యము అంటే ఏనుగుల గుంపు దోమ గొంతుకలో చేరినట్లున్నదని భావము.

**ఉభయం నాశమే దినం**

శ్లో॥ పూజితం హ్యసనం నిత్యం బలమూర్ధంచ తుచ్ఛతి
అపూజితంతు తద్భుక్త ఉభయం నాశమేదినం॥ **210**

తా॥ శుద్ధము చేయబడిన దైవార్పితమైన సాత్విక భోజనము ఎల్లప్పుడు బలము తేజస్సును ఇచ్చును. అశుద్ధమైన భోజనం తేజస్సును బుద్ధిని నాశనము చేయును.

### మౌనాత్సత్యం విశిష్యతే

శ్లో॥ ఏకాక్షర పరబ్రహ్మ ప్రాణాయామ పరంతపః।
సావిత్రాస్తు పరం నాస్తి మౌనాత్సత్యం విశిష్యతే॥ 211

తా॥ ఓం అను అక్షర మొక్కటే అన్నిటికంటే గొప్ప వేదము. ప్రాణాయామము గొప్ప తపస్సు। గాయత్రి గొప్ప మంత్రము। మౌనము కంటే సత్యము చెప్పుటయే మంచిది.

### మాతా గౌరవేణాతిరిచ్యతే - మనుస్మృతి

శ్లో॥ ఉపాధ్యాయాన్ దశాచార్యాన్
ఆచార్యాణాం శతం పితా
సహస్రంతు పిత్రూన్ మాతా
గౌరవేణాతి రిచ్యతే 212

తా॥ పది మంది ఉపాధ్యాయులకంటే ఒక ఆచార్యుడు ఎక్కువ. వంద ఆచార్యుల కంటే తండ్రి ఎక్కువ. వెయ్యి మంది తండ్రులకంటే తల్లి ఎక్కువ. యిదీ తల్లి గొప్పతనం.

### సర్వ వర్ణేషు సాక్షిభిః - మనుస్మృతి

శ్లో॥ సత్యేన పూయతే సాక్షి।
ధర్మం సత్యేన వర్షతే॥
తస్మాస్సత్యంహి వక్తవ్యం।
సర్వవర్ణేషు సాక్షిభిః॥ 213

తా॥ సత్యము వలన సాక్షి పవిత్రుడగును. సత్యము వలన ధర్మము వృద్ధి చెందును. అందు వలన సర్వ వర్ణముల యందలి సాక్షులు సత్యమునే వచింప వలెనని భావము.

**జాయంతే వర్ణ సంకరాః** - మనుస్మృతి

శ్లో॥ వ్యభిచారేణ వర్ణానా మవేద్యావేదనే వచ।
స్వకర్మణాంచత్యాగేన జాయంతే వర్ణ సంకరాః॥ 214

తా॥ వర్ణములలో (కులాలలో) వ్యభిచారము జరుగుట చేతను, ఒకే గోత్రమున్న వారితో వివాహము జరుగుట చేతను, తమతమ సంస్కారములు విడుచుట చేతను, వర్ణ సంకరం జరుగును.

**గురుతల్ప సమం విదుః** - మనుస్మృతి

శ్లో॥ రేతః సేకః స్వయోనీషు కుమారీష్యం త్యజాసుచ।
సఖ్యు పుత్రస్యచస్త్రీషు గురు తల్పసమం విదుః॥ 215

తా॥ సోదరి, కుమారి అంత్యజ (చండాలి) స్నేహితుని భార్య, కోడలు మొదలగు వారితో వ్యభిచరించినచో గురుపత్నితో సమాగమము చేసినంత మహా పాతకము కలుగును.

**కవితా వనితా చాపి బలాత్కారం నసహ్యతే**

శ్లో॥ కవితా వనితాచాపి స్వయమేవాగతావరా
కవితా వనితాచాపి బలాత్కారం నసహ్యతే 216

తా॥ కవితగాని, వనితగాని, వరించి రావాలి. అప్పుడు సంతోషంగా ఉండును. యీ రెండింటిని బలాత్కారంగా కోరి తెచ్చుకుంటే అసహ్యంగా ఉండును.

**నవగోప్యామనీషిభిః** - మానవ ధర్మ చంద్రిక

శ్లో॥ ఆయుర్విత్తం గృహచ్ఛిద్రం - మంత్ర మౌషధ సంగమౌ
దానమానావ మానాశ్చ. నవగోప్యామనీషిభిః 217

తా॥ ఆయుస్సు, ధనము, గృహ విషయాలు, (కుటుంబ విషయాలు)

మంత్రము, ఔషధము, సంగమము దానము, గౌరవము, అవమానము, అను నీ తొమ్మిదినీ బుద్ధిమంతులు బైట చెప్పరాదు.

**చత్వార స్సహ జాగుణాః**

శ్లో॥ దాతృత్వం। ప్రియ వక్తృత్వం।
ధీరత్వముచితజ్ఞతా॥
అభ్యాసేన. నలభ్యంతే।
చత్వారః సహజాగుణాః॥ 218

తా॥ దాతృత్వము (దాన గుణము) ప్రియంగా మాటలాడడము, ధీరుడుగా జీవించుట, మంచీ చెడులు విచారణ చేసి నడుచుకొనుట, యివి సహజ గుణాలుగా రావలసిందే కాని నేర్చుకుంటే వచ్చేవి గావు.

**జాములు లెక్కకెక్కునటు సల్పని కాలములెల్ల వ్యర్ధముల్** - శ్రీ క్రిష్ణ కర్ణామృతము

ఉ॥ ఏమిటి కంబు జాక్షుమది నెంచని యాయువులెక్కబెట్టగా
పామర వృత్తినైనమరి భక్తి విధంబుననైన బాల లీ
లామహనీయుడౌ హరి దలంచు నిమేషములున్ ముహూర్తముల్
జాములు లెక్కకెక్కునటు సల్పని కాలములెల్ల వ్యర్ధముల్॥ 219

తా॥ చాలా మంది నా వయస్సు డెబ్భై ఎనబై అని ఏదో గొప్పగా చెబుతుంటారు. ఆ వయస్సు ఎందుకూ పనికిరాదు. తెలిసి కాని, తెలియక గాని శ్రీ కృష్ణ లీలలను స్మరిస్తూ ధ్యానించే సమయమే లెక్కకు వచ్చును. అటు సల్పని కాలమంతా వ్యర్ధము అని భావము.

**బ్రహ్మచారీ నమోస్తుతే** - రామాయణం

శ్లో॥ హేలక్ష్మణా మహాబాహూ సత్యవాదిన్ మమానుజా।
ఇక్ష్వాకు కుల సంభూత బ్రహ్మచారీ నమోస్తుతే॥ 220

తా॥ శ్రీరాముడు ఒక సందర్భంలో అంటాడు మహా పరాక్రమ విక్రమ స్వరూపా సత్య వాక్య పరిపాలకా నీవు నాకు తమ్ముడు కావడం అది

నా భాగ్యము సూర్య వంశ కీర్తిని పెంపొందింప చేయగల పురుష శ్రేష్టా, బ్రహ్మాచారీ, నీకు నా నమస్కారము అంటూ లక్ష్మణుని ప్రశంసించినాడు.

### వినాశకాలే విపరీత బుద్ధి

శ్లో॥ ననిర్మితోవై నదృష్టపూర్వే నశ్రూయతే హేమ మాయః తథాపి।
తృష్ణా రఘునందనస్య వినాశకాలే విపరీత బుద్ధిః॥ 221

తా॥ బంగారు జింకను పూర్వం ఎవ్వరూ చూసినట్లు ఆధారాలు లేవు, ఎవ్వరూ సృష్టించలేదు, ఎప్పుడూ ఉన్నట్లు ఆధారాలు లేవు, అయినప్పటికీ శ్రీ రామునంతటి వాడు బంగారు జింకకై పరుగెత్తాడు అంటే విధి శ్రీరాముని సయితం వదల లేదు అని చెప్పుకోవాలి.

### బుద్ధిః కర్మాను సారిణి

శ్లో॥ కింకిం కరోతినప్రాజ్ఞ ప్రేర్యమాన స్వకర్మభిః।
ప్రాగేవహిమనుష్యాణాం బుద్ధిః కర్మాను సారిణి॥ 222

తా॥ గతంలో తాను చేసిన పనుల వల్లనే ప్రేరేపింపబడి పండితుడు కూడా పని ప్రారంభించు చున్నాడు. ప్రారంభమునందే మనుష్యుల కర్మలనుబట్టే బుద్ధులు కూడా నియంత్రింపబడుచున్నవి.

### బుద్ధిః కర్మాను సారిణి

శ్లో॥ కర్మాయత్త ఫలంపుంసాం బుద్ధిః కర్మాను సారిణీ।
తథాపి శుధియాభావ్యం విచార్యైవచకుర్వతా॥ 223

తా॥ కర్మను బట్టే ఫలము, కర్మను బట్టే బుద్ధి కలుగును, ఇది యధార్ధమే అయినా, బుద్ధి మంతులు బాగా ఆలోచించి పనులు చేయుచుండ వలెను (పురుష ప్రయత్నం వలన తలరాతను మార్చుకోవచ్చును ఇందుకు నిదర్శనం మార్కండేయుడు).

**బుద్ధిః కర్మాను సారిణిః** - నీతి శాస్త్రం

శ్లో॥ సత్యాను సారిణీలక్ష్మీ కీర్తి త్యాగాను సారిణీ।
అభ్యాసాను సరీ విద్యా బుద్ధిః కర్మాను సారిణీ॥ 224

తా॥ సత్యమును పాటించు వాని ననుసరించియే సంపదలు వచ్చును. త్యాగమును బట్టియే కీర్తి వచ్చును అభ్యాసము వల్లనే విద్య అభివృద్ధి జరుగును కర్మమును బట్టియే బుద్ధి ప్రసరించును.

**దుర్బలస్య బలం రాజా** - నీతి శాస్త్రం

శ్లో॥ పక్షీణాంబల మాకాశం మత్స్యానాముదకంబలం।
దుర్బలస్య బలం రాజా బాలానాం రోదనం బలం॥ 225

తా॥ పక్షులకు బలము ఆకాశము, చేపలకు నీళ్ళే బలము, పిల్లలకు ఏడుపే బలం, బలహీనులకు రాజే బలం.

**జనులు మోక్షమునకు జనుదురధిప** - భాగవతము

ఆ॥ బాంధవమునవైన పగనైన వగనైన
భీతినైన ప్రాణ భీతినైన।
భక్తినైన హరికి బరతంత్రులైయుండు
జనులు మోక్షమునకు జనుదురధిప॥ 226

తా॥ బాంధవ్యము వల్లగాని, మిత్రత్వం వల్ల గాని, శతృత్వం వల్ల గాని, భయంతో గాని, ప్రాణ భయంతో గాని, భక్తితో నైనా, హరికి దాసులై యుండు వారు మోక్షమును బొందుదురు.

**యధారాజా తథా ప్రజా**

శ్లో॥ రాగ్ని కర్మిణి కర్మిష్టా పాపే పాప పరాస్పదా।
రాజానాం అనువర్తంతే యధారాజా తథాప్రజా 227

తా॥ రాజులు ధర్మపరులు అయితే ప్రజలు కూడా ధర్మంగానే

నడుచుకుంటారు. పరిపాలకులు స్వార్థపరులు పాపిష్టులు అయితే ప్రజలు ఇంకా ఎక్కువ స్వార్థపరులు పాపిష్టులు అగుదురు. కనుక దేశం బాగు పడాలంటే ప్రభువులు మంచివారు కావాలి.

**సప్తైతే మోక్ష దాయకాః**

శ్లో॥ అయోధ్యా, మధురా, మాయా కాశీ, కాంచీ, అవంతికా
పురీ, ద్వారావతీ, చైవ సప్తైతే మోక్షదాయకాః 228

తా॥ అయోధ్యా, మధుర, మాయా, కాశీ, కాంచీ, అవంతీపురం, ద్వారకాపురి యీ ఏడు పుణ్యక్షేత్రాలు దర్శించితే స్మరించితే మోక్షము కలుగును.

**వినయము నివియె తెచ్చు నుర్వీనాథా** - భారతం

కం॥ ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబొనరించును స
జ్జనులైన వారికి అడకువ
యును వినయమునివియె తెచ్చు నుర్వీనాథా॥ 229

తా॥ ధనము విద్య కులము దుష్టలకు అహంకారము మదము కలిగించును అవియే సజ్జనులకు వినయము వినమ్రతలు తెచ్చును.

**విను మధురాహారంబుగొనుటయు** - భారతము

కం॥ విను మధురాహారంబులు
గొనుటయు పెక్కండ్రు నిద్రకూరిన యెడ మే
ల్కనియునికియు కార్యాలో
చనయు దెరవునడచుటయును చనదొక్కనికిన్॥ 230

తా॥ అందరినీ వదలి ఒక్కడు మధురాహారాలు తినరాదు. పదుగురు నిద్రించు చుండగా ఒక్కడు మేల్కొని యుండరాదు. కార్యాలోచన చేయుటయు త్రోవనడచుటయు ఒంటరిగా చేయరాదు.

### సప్తవ్యసనముల జనదుతగులు - భారతం

గీ॥ వెలది, జూదంబు, పానంబు, వేట, పలుకు
ప్రల్లదంబును, దండంబు, పరుసదనము
సొమ్మునిష్ప్రయోజనముగ వమ్ముచేత
యనెడు సప్తవ్యసనముల జనదు తగుల॥ 231

తా॥ వ్యభిచారము, జూదము, త్రాగుడు, వేట, కఠినంగా మాటలాడుట, వ్యర్థ సంభాషణలు, అనవసరంగా శిక్షించుట, వృధా ఖర్చులు పెట్టుట, అనే సప్త వ్యసనాలకు బానిస కాకుండ ఉండుట మంచిది.

### సర్వే గుణాన్ కాంచన మాశ్రయంతి

శ్లో॥ యస్యాప్తి విత్తంనరః కులీన
స పండిత సశృతవాన్ గుణాజ్ఞః।
స ఏవ వక్తాసచ దర్శనీయాః
సర్వే గుణాన్ కాంచన మాశ్రయంతి॥ 232

తా॥ ధనము డబ్బులు ఉన్నవాడే కులవంతుడుగా పండితుడుగా శాస్త్రజ్ఞుడుగా గుణవంతుడుగా మంచి ఉపన్యాసకుడిగా అందగాడుగా చలామణి అవుతాడు. అన్నీ డబ్బుల మీద ఆధారపడి ఉన్నాయి అందరూ బంగారం, అనగా ధనమును ఆశ్రయిస్తారు.

### శీలం పరం భూషణం - భర్తృహరి

శ్లో॥ ఐశ్వర్యస్య విభూషణం, సుజనతా శౌర్యస్య వాక్సంయమోః
జ్ఞానస్యో పదః శమనశ్రుతస్య వియోవిత్తస్య పాత్రేవ్యయః
అక్రోధస్తపసః క్షమా ప్రభవితు ధర్మస్య నిర్వ్యాజతా
సర్వేషామపి సర్వకారణమిదం శీలంపరం భూషణం॥ 233

తా॥ ఐశ్వర్యముండటమే అలంకారం, సుజనులకు శౌర్యముండుట మంచి మాట, పొందిక విద్యకు, తగిన వాక్చాతుర్యమును సుబుద్ధికి, తగిన

వినయమును భాగ్యమునకు, తగిన సత్పాత్ర దానమును, కోపములేకుండుట, ధర్మంగా ప్రవర్తించుట, మంచి స్వభావము ఇవి అలంకారాలు. అన్నింటికంటే పెద్ద అలంకారము శీలమేనని గ్రహించేది.

**ఏడు విడిచి వర్తించు వాడు వివేక ధనుడు** - భారతం

గీ॥ ఒకటిగొనిరెంటి నిశ్చల యుక్తిజేర్చి
మూటనాల్గింట కడు వశ్యములుగ చేసి
యేనిటని గెల్చి యారింటి, నెరిగి ఏడు
విడచి వర్తించు వాడు వివేక ధనుడు॥ **234**

తా॥ ఒకటి గొని-బుద్ధిని కలిగి, రెంటినిశ్చల యుక్తి జేర్చి- ధర్మము అధర్మములను చక్కగా నిశ్చయించి, మూటిని శతృమిత్ర ఉదాసీనములను, నాల్గింటిని, సామ, దాన, భేద, దండోపాయములతో వశము చేశికొని, ఏనిటిని అనగా అయిదింటిని, త్వక్కు, చక్షు, శ్రోత్రము, జిహ్వా, ఆఘ్రాణములనెడు పంచేంద్రియములను గెలిచి, ఆరింటిని (అనగా) సంధి, నిగ్రహా, ఆసన, ద్వైదీభావ, సమాశ్రయము, అనెడి షడ్గుణములను, తెలిసుకొని, ఏడున్ విడిచి సప్త వ్యసనములను, అనగా-వ్యభిచారము, జూదము, త్రాగుడు, వేట, వృధా ప్రసంగాలు, కఠిన భాషణము, ధనమును వృధాగా ఖర్చులు పెట్టుట అనెడి సప్త వ్యసనములను వదలి వర్తించు వాడు బుద్ధి మంతుడు అనబడును.

– ఇదే పద్యానికి పారమార్థిక అర్థము –

తా॥ ఒక్కడు పరమాత్మ శ్రేష్టుడని ఎరింగి, రెంటిని జీవేశ్వరులను చక్కగా కలిపి, మూటిని కామ, క్రోధ, లోభములను, నాల్గింటిని శమ దమ ఉపరతి శ్రద్ధలను నాల్గింటిని వశము చేసుకొని (అనగా) వశ పరచుకొని ఏనిటిన్ పంచేంద్రియములను గెల్చి జయించి ఆరింటిని ఆకలిని, దుఖమును, మోహమును ముసలితనం మృత్యువు, ఏడు

విడిచి పంచేంద్రియములు మనస్సు బుద్ధులను విడిచి వర్తించు వాడు వివేక ధనుడు జ్ఞాని అని అర్ధము.

**సత్యం నాస్తి పరంవరం** - రామాయణం

శ్లో॥ సత్యమేకేశ్వరో లోకే. సత్యం ధర్మ ప్రతిష్ఠతః
సత్యమూలాని సర్వాణి। సత్యం నాస్తి పరంపదః 235

తా॥ యీ లోకంలో సత్యమే భగవత్ స్వరూపము. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి అన్నింటికి సత్యమే మూలము సత్యాన్ని మించిన దైవము లేదు, అసత్యవాదిని ఎవ్వరూ గౌరవించరు ప్రజలు పామును చూచినట్లు అసత్యవాదిని జూచి భయపడుదురు అధర్మంగా జీవించే వాడు నీతిని బోధిస్తే ఎవ్వరూ వినరు కాబట్టి సత్యనిష్టులమై జీవించడమే ఉత్తమ ధర్మం, అని అంటాడు శ్రీరామచంద్రుడు.

**వందనీయా నిరంతరం**

శ్లో॥ అరుంధతీ, అనసూయాశ్చ, సావిత్రీ, జానకీ, సతీ।
తేజస్వినీచ, పాంచాలీ, వందనీయా, నిరంతరం॥ 236

తా॥ అరుంధతీ, అనసూయా, సావిత్రీ, సీతాదేవి, ద్రౌపతీ దేవీ వీరు సర్వవేళలా సంస్మరణీయులు.

**కీర్తనం కలినాశనం** - భారతం

శ్లో॥ కర్కోటకస్య నాగస్య దమయంతీ నలస్యజాః।
రుతుపర్ణంచ రాజర్షే కీర్తనం కలినాశనం॥ 237

తా॥ కర్కోటకుడనే నాగుబామును, దమయంతిని నలమహారాజును, రుతు పర్ణుడనే రాజును, కీర్తించిన కలిదోషాలు దరిద్ర బాధలు ఉండవని భావము.

## దుస్వప్నం తస్య నశ్యతి

శ్లో॥ రామస్కంధం హనూమంతం వైనతేయం వృకోదరం।
శయనేయః స్మరేన్నిత్యం దుస్వప్నంతస్య నశ్యతి॥ 238

తా॥ శయనించునపుడు యీ శ్లోకాన్ని జపిస్తూ నిద్రించితే చెడు కలలు రావు, సుఖ నిద్ర పడుతుంది రామచంద్రుని హనుమంతుణ్ణి గరుత్మంతుని స్మరించడం వల్ల సర్వానర్ధములు హరించును.

## దానమేకం కలౌయుగే

శ్లో॥ తపః పరం కృతయుగే త్రేతాయాం జ్ఞానముచ్యతే।
ద్వాపరేయజ్ఞమే వాహు దానమేకం కలౌయుగే॥ 239

తా॥ కృత యుగంలో తపస్సు శ్రేష్టమైనది. త్రేతాయుగమున జ్ఞానము శ్రేష్టము. ద్వాపర యుగమున యజ్ఞ యాగాదులు శ్రేష్టము. కలియుగంలో దానము శ్రేష్టమైనదని శాస్త్రం.

## అతోధన్యతమోమతః

శ్లో॥ దేవానాం పూజనం యత్ర. అతిథీనాంచ పూజనం।
పథికానాంచ శరణం అతోధన్యతమోమతః॥ 240

తా॥ ఏ గృహముల యందు దేవతార్చనయు, అతిథి జనులకు భక్తితో అన్నోదకములిడుటయు జరుగుచుండునో అట్టి గృహము అన్నింటి కన్నా శ్రేష్టమయినది.

## గౌరీతుల్యాం పతివ్రతా

శ్లో॥ పతివ్రతాం స్త్రియం దృష్ట్వా పాపనాశే భవేన్మమా।
శుద్ధాజాతా విశేషేణ గౌరీతుల్యా పతివ్రతా॥ 241

తా॥ ఈశ్వరుడు పార్వతితో అంటున్నాడు. పతివ్రతా స్త్రీని దర్శించుట వలన పాపమంతయు నశించును. విశేషమైన పుణ్యాల వల్లనే

పరిశుద్ధురాలగు పతివ్రతా స్త్రీ జన్మించును.

**స్వర్గే సౌఖ్యాని భుజంతే**

శ్లో॥ పితృవంశా మాతృవంశా పతివంశాస్త్రయః స్త్రియః।
పతివ్రతాయాః పుణ్యేన స్వర్గే సౌఖ్యాని భుజంతే॥ 242

తా॥ పతివ్రతా స్త్రీ యొక్క పుణ్యము వలన పితృ వంశీయులు, మాతృ వంశీయులు, పతి వంశీయులు, యీ మూడు వంశముల వారు స్వర్గ లోకమును బొంది సౌఖ్యాలు అనుభవింతురని యీశ్వరుడు పార్వతితో తెల్పెను.

**మతములందున వేదాంతమతమె మతము** - మొల్ల రామాయణం

గీ॥ యోగులందునవేమన యోగి యోగి
శిష్యులందున పరిపూర్ణ సిద్ధమూర్తి
గురువులందున శ్రీ వీర గురుడె గురుడు
మతములందున వేదాంత మతమె మతము 243

తా॥ యోగులలో వేమన శ్రేష్టుడు, శిష్యులలో సిద్దయ్య శ్రేష్టుడు, గురువులలో వీర బ్రహ్మంగారు శ్రేష్టుడు, మతాలలో వేదాంత మతమే శ్రేష్టము.

**నిత్యం పాదాభి వందనం** - రామాయణం

శ్లో॥ నాహంజానామికేయూరే।
నాహంజానామి కుండలే॥
నూపురేత్యభి జానామి।
నిత్యం పాదాభి వందనం॥ 244

తా॥ రుష్య మూక పర్వతంపైన సీతా దేవి నగలను లక్ష్మణుడు చూస్తూ సీతా దేవి నగల మూటలోని నగలు అన్నీ తీసి ప్రక్కకు పెట్టుతూ కాలి అందెలు చూడగానే యివి మా వదినె గారివే అన్నాడట అప్పుడు

శ్రీరాములు మిగతావి మీ వదినెవి కావా అనెను అప్పుడు లక్ష్మణుడు అన్నగారూ మా వదినె గారి కుండలాలు హారాలు నేనెన్నడూ చూడలేదు ప్రతి రోజూ పాదాభివందనం చేయునప్పుడు కాలి అందెలు చూసేవాడిని గనుక యివి నాకు బాగా గుర్తు మిగతా ఆభరణాలు తెలియవని చెప్పిన ఉత్తమ ఆదర్శ భక్తుడు లక్ష్మణుడు.

**ఏతత్పండిత లక్షణం** - భారతం

శ్లో॥ నిషేవతే ప్రశస్తాని నిందితాని నశేపతే।
అనాస్తిక శ్రద్ధధాన ఏతత్పండిత లక్షణం॥ 245

తా॥ మంచి కార్యాలను చేయుటం, నిందించ దగిన పనులు చేయకపోవడము, నాస్తికుడు కాకుండడము, పెద్దల యందు వేదాల యందు శ్రద్ధ గౌరవం కలిగి యుండడం, ఇవి పండిత లక్షణములు.

**జలేస్మిన్ సన్నిధింకురు**

శ్లో॥ గంగేచ యమునేచైవ. గోదావరి సరస్వతీ।
నర్మదా సింధు కావేరీ. జలేస్మిన్ సన్నిధింకురుః॥ 246

తా॥ స్నానం చేయునప్పుడు ఆయా పుణ్య నదులను స్మరించుకొని ఆ నదీ తీర్థంలో స్నానం చేస్తున్నానని స్నానం చేసినచో ఆ పుణ్యఫలం నీకు కలుగుటలో సందేహము లేదు.

**ప్రభాతే కరదర్శనం**

శ్లో॥ కరాగ్రేవసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ।
కరమూలేతు గోవింద ప్రభాతే కరదర్శనం॥ 247

తా॥ ఉదయం నిదుర నుండి లేవగానే అర చేతులను చూస్తూ నమస్కారం చేయవలెను. అర చేతులలో లక్ష్మీదేవి, మధ్య భాగంలో సరస్వతీ దేవి, మొదట శ్రీ విష్ణు మూర్తి నివసింతురు కనుక వారిని స్మరిస్తూ చేతులు జోడించి నమస్కరించేది.

### భరత ఖండంబు చక్కని పాడియావు

గీ॥ భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగ దూడలై. యేడ్చుచుండ
తెల్లవారనుగడుసరి గొల్లవారు
పిదుకుచున్నారుమూతులు బిగయబట్టి॥ 248

తా॥ మన భారతావని సమస్త సంపదలకు నిలయము అది యొక పాడియావు వంటిది. మన భారతీయులనే లేగ దూడలకు ఏ మాత్రం దక్కకుండా తెల్లవారలు దోసుక వెళ్తుంటారని భావము.

### పూర్వ జన్మ కృతం పాపం

శ్లో॥ పూర్వ జన్మ కృతం పాపం వ్యాధి రూపేణ బాధతే।
తచ్ఛాంతి రౌషదేద్దానై జపహోమ సురార్చనైః॥ 249

తా॥ మనము పూర్వ జన్మలో చేశిన పాపాలు ఇప్పుడు వ్యాధి రూపంగా పీడించుచుండును. శాంతి పొందుటకై ఔషధ సేవనం, దానములు, జపాలు, హోమాలు చేయించుట మంచిది.

### పంచైతే పితర స్మృతాః

శ్లో॥ జ్యేష్ఠ భ్రాతా పితా చైవ యశ్చ విద్యా ప్రయచ్ఛతి
అన్నదాతా భయత్రాతా పంచైతే పితర స్మృతాః 250

తా॥ పెద్ద అన్నగారు, తండ్రి గారు, విద్యనేర్పిన వాడు, అన్నము పెట్టి పోషించిన వాడు, భయం నుండి కాపాడిన వాడు, యీ అయిదుగురు పితృ సమానులు.

### లలాట లిఖితా రేఖా పరిమా ష్టుంనశక్యతే - నీతిశాస్త్రం

శ్లో॥ హరిణాపి హరేణాపి. బ్రహ్మణాపి సురైరపి।

లలాట లిఖితారేఖా. పరిమాష్టుంన శక్యతే॥ 251

తా॥ హరిగాని, శివుడు గాని, బ్రహ్మగాని, దేవతలెవరైనా నొసట వ్రాసిన వ్రాత తప్పింప నశక్తులు అట్టిచో, మనుష్యుల విషయం చెప్పేదేముంటుంది

**క్రోధము తపమున్ జెరచును** - భాగవతము

కం॥ క్రోధము తపమున్ జెరచును
కోపము యణిమాదులయిన గుణముల బాపున్
క్రోధ మధర్మ క్రియలకు
బాధయగున్ క్రోధిగా తపస్వికి జన్నే॥ 252

తా॥ క్రోధము తపస్సును జెరచును క్రోధము అణిమాది అష్ట సిద్ధులను పోగొట్టుతుంది. క్రోధము అధర్మ క్రియలకు నిలయము. అందువలన అసలే కోపము ఉండరాదు.

**బ్రహ్మతేజో బలంబలం** - రామాయణం

శ్లో॥ దిగ్బలం క్షత్రియబలం బ్రహ్మతేజో బలం బలం।
ఏకేవ బ్రహ్మదణ్డేన సర్వశాస్త్రాణి హతానిమే॥ 253

తా॥ క్షత్రియ బలం, బ్రాహ్మణ బలం, ముందు దిగదుడుపే. నా క్షత్రియ బలం ఆ వశిష్టుని బ్రహ్మదండం ముందు నా శక్తులన్నీ నిస్సారమైనవి. (అని విశ్వామిత్రుడు అన్నాడట)

**శత హస్త సమాహారః**

శ్లో॥ శత హస్త సమాహార సహస్ర హస్తసంకిర।
కృతస్య కార్యస్స చేహ స్ఫాతిం సమావ హస్సహ॥ 254

తా॥ రెండు చేతులున్న వ్యక్తి వంద చేతులతో కష్టపడి ధన సంపాదన చేయవలెను తర్వాత ఆ ధనాన్ని వేయి చేతులతో దాన ధర్మాలకు

వినియోగించవలయును. పొలంలో మనం చల్లిన విత్తనాలు అనేకంగా రెట్టింపయి వచ్చినట్లు సత్పాత్ర దానం వెయ్యంతలుగా తిరిగి మనకు వచ్చి తీరుతుంది.

### శాంతి తుల్యం తపోనాస్తి

శ్లో॥ శాంతి తుల్యంతపో నాస్తి నసంతోషా త్పరం సుఖం।
నతృష్టాయాః పరోవ్యాధి నచధర్మో దయాసమః॥ 255

తా॥ శాంతాన్ని మించిన తపస్సు లేదు. సంతోషానికి సమానమైన సుఖం లేదు తృష్ణను (ఆశను) మించిన అనారోగ్యం లేదు కరుణను మించిన ధర్మం లేదు.

### మనుష్యా జీవిత క్షయం

శ్లో॥ నన్దస్త్యుదిత ఆదిత్యే నన్దస్త్యస్యమి తేరవే।
ఆత్మనో నావబుధ్యంతే మనుష్యా జీవిత క్షయం॥ 256

తా॥ సూర్యోదయం కాగానే ధన సంపాదనకు పూనుకోవచ్చునని సంతోషము బొందును అలాగే సూర్యాస్తమయం కాగానే మళ్ళీ సంతోషిస్తాడు కామోప భోగాలకు సమయమవుతుందని కాని యీ సూర్యోదయ సూర్యాస్తమయముల మధ్య తన జీవిత కాలం తరిగి పోతుందని మాత్రం గ్రహించలేక పోతున్నారు జనులు. ఇది ఎంత విచిత్రమో.

### త్యజాశుకోపం సుఖ ధర్మ నాశనం - రామాయణం

శ్లో॥ త్యజాశు కోపం సుఖ ధర్మనాశనం।
భజస్త్వ ధర్మం రతి కీర్తివర్ధనం॥ 257

తా॥ కోపము వదలుము, ఏలయనిన అది సుఖమును, ధర్మమును నశింప జేయును, ధర్మమును సేవింపుము ఏలయనిన అది సుఖమును సత్కీర్తిని అభివృద్ధిని చేయును.

**సర్వం క్రోధోప కర్షతి** - రామాయణం

శ్లో|| క్రోధః ప్రాణ హరః శత్రు క్రోధో మిత్ర ముఖోరిపుః|
క్రోధోహ్యసి ర్మహా తీక్ష సర్వం క్రోధోప కర్షతి|| 258

తా|| క్రోధము ప్రాణముల హరించు శత్రువు, కోపము పైకి మిత్రునివలె కనిపించు శత్రువని చెప్పబడినది, కోపము మహా తీక్షణమైన ఖడ్గము వంటిది, కోపము సద్గుణములనన్నిటిని నాశనము చేయును.

**బుద్ధిం రూపం బలం పుత్రాన్** - రామాయణం

శ్లో|| బుద్ధిం రూపం బలం పుత్రాన్ విత్తం శూరత్వమే వచ
ప్రాప్నువన్తినరాలోకే నిర్జితం పుణ్య కర్మభిః|| 259

తా|| ప్రపంచమున జనులకు సద్బుద్ధి, సుందర రూపము, బలము, పుత్రులు, ధనము, శూరత్వము మున్నగునవి పూర్వ పుణ్యముల వల్లనే లభించును.

**ధన్యామాతా పితా ధన్యో**

శ్లో|| ధన్యా మాతా పితా ధన్యో ధన్యా ధన్య తమం కులం|
యత్ర శ్రీరామ నామ్నస్తు. జాపకో జాయతేశుచిః|| 260

తా|| శ్రీ రామనామము జపించు పుణ్యాత్ముని, తల్లి ధన్యురాలు, తండ్రి ధన్యుడు, కులము ధన్యాతి ధన్యము.

**వకారః పంచ కోపేతః**

శ్లో|| వస్త్రేణ వపుషావాచా విద్యయా వినయేనచ|
వకారః పంచకోపేతః నర ప్రాప్నోతి గౌరవం|| 261

తా|| ఒక వ్యక్తిని చూడగానే ఆదరణ గౌరవం కలగాలంటే ధరించే వస్త్రం పవిత్రంగా శుభ్రంగా ఉండాలి, రెండవది వపుస్సు శరీర కాంతి బాగుండాలి. చిరునగరవుతో పలకరించుట అప్యాయతతో

సంభాషించుట మూడవది వినయంగా మృదువుగా మాటలాడుట నాల్గవది విద్య యీ విద్యకు సాటి అయినది భువి యందే లేదు, 5వది వినయంగా నడచుకోవడం యీ "వకార" పంచకంతో మానవునకు గౌరవ మర్యాదలు చేకూరును.

**యథామాంసం యథాసురా** - అథర్వణ వేదం

శ్లో॥ యథా మాంసం యథాసురా యథాక్షా అధిదేవనే।
యథాపుంసో వృషణ్యత స్త్రీణాం నహన్యతే మనః॥ 262

తా॥ మాంసము, త్రాగుడు, జూదము, పర స్త్రీ పర పరుష వ్యామోహాలు, యివి విశిష్టమైన శ్రేష్టమైన మానవ జన్మను పతనం చేస్తాయి, గనుక యీ వ్యసనాలకు దూరంగా ఉండుట మంచిది.

**గురుస్థానే వినశ్యతి** - ఉపనిషద్వాక్యము

శ్లో॥ బ్రహ్మ స్థానే కృతం పాపం విష్ణు స్థానే వినశ్యతి
విష్ణు స్థానే కృతం పాపం శివ స్థానే వినశ్యతి
శివ స్థానే కృతం పాపం గురుస్థానే వినశ్యతి॥ 263

తా॥ బ్రహ్మ లోకంలో చేశిన పాపం విష్ణు లోకంలో పోతుంది. విష్ణు లోకంలో చేశిన పాపం శివలోకంలో పోతుంది. శివ లోకంలో చేశిన పాపం గురు స్థానంలో పోతుంది. గురుస్థాన గొప్పదనము తెలుసుకో!

**గురు శాపము తీర్పలేరు కుంభినిలోనన్** - శ్రీ కృష్ణ రుక్మిణీ సంవాదము

కం॥ హరినిర్జరదిక్పాలక
సరసిజ గర్భాదులిచ్చు శాపమునైనన్
గురుమూర్తి తీర్పజాలును
గురుశాపము తీర్పలేరు కుంభినిలోనన్॥ 264

తా॥ త్రిమూర్తులిచ్చు శాపమును గాని అష్ట దిక్పాలకులు ఇచ్చు శాపముల నన్నింటిని గురుమూర్తి తీర్పగలడు కాని గురుశాపము మాత్రం ఈ

భువిపై ఎవరూ తీర్చజాలరు.

**సుసీలో భవ ధర్మాత్మాః** - విష్ణు పురాణం

శ్లో॥ సుసీలో భవ ధర్మాత్మా మైత్రః ప్రాణహితేరతః।
నిమ్నంయధాపః ప్రవణాః - పాత్రమాయాన్తి సంపదః॥ 265

తా॥ మనిషి మంచి శీలవంతుడు కావాలి, పుణ్యాన్ని సంపాదించాలి, ప్రాణులన్నిటినీ ప్రేమించాలి, నీరు పల్లానికి ప్రవహించినట్లు వినయ వంతుని చెంతకు, సిరిసంపదలు, స్వయంగా వాటికవే వచ్చి చేరును. విద్య వినయానికి కారణం కావాలి, గాని, గర్వానికి అహంకారానికి కారణం కారాదు.

**గచ్ఛన్ పిపీలికో యాతి యోజనానాం, శతైరపి**

శ్లో॥ గచ్ఛన్ పిపీలికో యాతి యోజనానాం శతైరపి।
ఆగచ్ఛన్ వైనతేయోపి పదమేకం నగచ్ఛతి॥ 266

తా॥ చీమ కూడా ప్రయత్నం చేసి వందల వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది కాని, గరుత్మంతుడు కూడా ప్రయత్నం చేయకుంటే ఉండిన చోటనే ఉండునని భావము. కావున ప్రతి వ్యక్తీ ప్రయత్నం చేస్తూ ఉండాలి.

**విదితే చాపి కర్తవ్యం - మహాభారతం**

శ్లో॥ విదితే చాపి కర్తవ్యం సుహృద్భిరనురాగతః।
ఏష ధర్మశ్చ కామశ్చ అర్థశ్చైవ సనాతనం॥ 267

తా॥ మంచి మాటలు ఎప్పుడూ చెబుతూ ఉండాలి, వింటూ ఉండాలి అనురాగంతో ఆప్యాయతతో చెప్పాలి ఇది సనాతన ధర్మము. మంచి కోరికతో చేయవలసిన పని ఏది అనగా మంచి విషయాలు తెల్పడం మంచి విషయాలు వినడమే, అందువల్లనే ధర్మరాజు పదమూడు

సంవత్సరాలు అనేకానేకులతో ధర్మ ప్రసంగాలు వినడమే గాక అంపశయ్యపై ఉండే భీష్మునితో, శాంతి పర్వం, అనుశాసనిక పర్వాలు విన్నాడు. అందుకే పెద్దలంటుంటారు వినేవి రెండు చెవులు అనేది ఒక నోరు అని ఎక్కువ విను తక్కువ అను అని అర్థం.

**షడ్విధం మిత్ర లక్షణం**

శ్లో॥ దదాతి ప్రతి గృహ్ణాతి గుహ్య మాఖ్యాతి పృచ్ఛతి।
భుక్తేచ భోజయత్యేవ షడ్విధంమిత్ర లక్షణం॥ **268**

తా॥ తనకున్న దానిని మిత్రునికి ప్రేమతో ఇవ్వాలి. మిత్రుడు ప్రేమతో ఇచ్చిన దానిని పరిగ్రహించాలి తన మనసులోని మాటలను దాపరికం లేకుండ చెప్పాలి. దాపరికం లేకుండ చెప్పితే వినాలి. అడిగి తెలుసుకోవాలి. ఆహ్వానిస్తే మిత్రుని ఇంట్లో భోంచేయాలి. తన మిత్రునికి భోజనం పెట్టాలి యీ ఆరు లక్షణాలు వారి మైత్రిని పెంచి కష్ట సుఖాలలో ఒకరికి ఒకరు ఆదుకునేటట్లు చేస్తాయి.

**పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్** - మహా భారతము

కం॥ ఒరులే యవి యొనరించిన
నరవర అప్రియము తనమనంబునకగు తా
నొరులకు నవిసేయకునికి
పరాయణము పరమధర్మ పథములకెల్లన్ **269**

తా॥ ప్రతి మానవుడు తనకు ఎవరు ఏమి చేసిన సంతోషిస్తామో ఆ పనే తాను ఇతరుల పట్ల చేయాలి. ఇతరులు తనకు ఏమి చేస్తే బాధ పడుతామో ఆ పనులు చేయకుండ ఉండడం పరమ ధర్మమనియు ఉత్తమోత్తమమని శాస్త్రం చెబుతుంది.

**సుఖస్యానంతరం దుఃఖం** - మహా భారతం

శ్లో॥ సుఖస్యానంతరం దుఃఖం

దుఃఖస్యానంతరం సుఖం।
నిత్యం లభతే దుఃఖం
నిత్యం లభతే సుఖం॥ 270

తా॥ సుఖము వెనుక దుఃఖము, దుఃఖము వెనుక సుఖము కలుగుతున్నాయి. యీ సుఖ దుఃఖాలు అనిత్యాలే. ఇది సామాన్యులకే కాదు, మహాత్ములకు దేవతలకు కూడా సంభవిస్తాయి. కనుక యీ అనిత్యమైన సుఖ దుఃఖాల గూర్చి పొంగి పోవడము, కుంగిపోవడము మంచిది కాదు, అని గ్రహించేది.

**క్షణం చిత్తం క్షణం విత్తం**

శ్లో॥ క్షణం చిత్తం క్షణం విత్తం క్షణం జీవిత మావయోః।
యమస్య కరుణానాస్తి ధర్మస్యత్వరి తాగతిః॥ 271

తా॥ ఇప్పుడున్న క్షణంలో ఉన్న విత్తం మరో క్షణంలో ఉండక పోవచ్చు. ఇప్పుడు ఉన్న మనము ఇంకో క్షణంలో ఉండకపోవచ్చు ధనం దండిగా ఉన్నా ధర్మ బుద్ధి ఇలాగే ఉంటుందని చెప్పలేము కాబట్టి దానం చేయాలనే ధర్మబద్ధి ఉన్నప్పుడే ధర్మ కార్యాలు చేయడం ముఖ్యము. జీవితం శాశ్వతం కాదు, యముడు దయతో వదలి పెట్టే రకం కాదు. కనుక ధర్మ కార్యాలు పుణ్య కార్యాలు తప్పక చేయాలి.

**వినుమెన్ని ఉపాయములను వెడలునె అధిపా** - మహాభారతం

క॥ తనువున విరిగిన అలుగుల
ననువుగ పుచ్చంగ వచ్చు నతి నిష్టురతన్
మనమున నాటిన మాటలు
వినుమెన్ని ఉపాయములను. వెడలునె అధిపా॥ 272

తా॥ శరీరంలో విరిగిన బాణాలను శస్త్రాలను తీసి వేయవచ్చు కాని నిష్టూరంగా కఠినంగా పలికిన మాటలు మనసులో దిగినప్పుడు వాటిని

తొలగించాలంటే ఎన్ని ఉపాయములచే కూడా తొలగించలేము. కనుక బాణాల కంటే తీవ్రమయిన బాధ కలిగించే కఠినమైన మాటలతో మనసు నొప్పించ కూడదని భావము.

**ధర్మ సంతాన వర్ధనః** - నీతి శాస్త్రము

శ్లో॥ ఏకైకా గౌత్రయః సింహా పంచ వ్యాఘ్రా ప్రసూతిభిః।
అధర్మోనష్ట సంతానో ధర్మ సంతాన వర్ధనః॥ **273**

తా॥ ఆవు సాధు జంతువు అందరికీ పాలిచ్చే పవిత్ర జంతువు అది ఎవరికీ కీడు చేయదు అలాంటి ఆవు ఒక్కొక్క సంతానాన్నేకంటుంది. తర్వాత కౄర జంతువులు సింహాలు పులులు ఒక్కొక్క కాన్పులో మూడేసి పిల్లల కంటుంది. అయినా ధర్మ సంతానమైన గోవులు మందలు మందలుగా పెరుగుతున్నాయి కౄర జంతువులు ఎన్ని జన్మించినా వాటి సంతానాలు అవి పెరగడం లేదు నశిస్తున్నాయి కనుక యీ సత్యం గ్రహించేది.

**చెల్లి ఉండియు సైరణ చేయునతడు** - మహా భారతం

గీ॥ చెల్లి ఉండియు సైరణ చేయు నతడు
పేదవడియును నర్థికి ప్రియముతోడ
తనకు కలభంగియిచ్చు నతండుపుణ్య
పురుషులని చెప్పిరార్యులు కురువరేణ్య॥ **274**

తా॥ వృద్ధాప్యంలో చేయలేని పరిస్థితిలో ఓర్చుకోవడం గొప్పతనం కాదు. బలం ఉండి, ధనం ఉండి, పలుకుబడి, అధికారము ఉండి, ఓర్చుకోవడం గొప్పతనం. తాను కోటీశ్వరుడై ఉండి దానం చేయడం గొప్పకాదు. తాను పేద అయి కూడా ఉన్నంతలో, కొంత ప్రేమతో దానం చేయడం గొప్పతనం. అలాంటి వారినే పుణ్య పురుషులని అంటారు.

## వైద్య రాజ నమస్తుభ్యం

శ్లో॥ వైద్య రాజ నమస్తుభ్యం – యమరాజ సహోదర।
యమస్తు హరితి ప్రాణాన్ – వైద్య ప్రాణ ధనానిచ॥ 275

తా॥ ప్రజలు "వైద్యో నారాయణో హరి" అని అందురు. వైద్యులు భగవంతుని సమానం, కాని యీ కలికాలంలో ధన లాభం తప్ప రోగి విషయమై ఆలోచింపరు కొందరు వైద్యులు. అలాంటి ధనార్జనాపరులయిన వైద్యులు యమ ధర్మరాజుకు అన్నగారు, యముని కంటే కౄరులట. ఎందుకనగా యముడు ప్రాణాలను మాత్రమే తీసుకుంటాడు. అదే వైద్యుడు ప్రాణాలను, ధనాన్ని కూడా హరిస్తాడు. అందుచే యితడు యమునికి అన్న అని అర్థము (ఇది అందరిపట్ల వర్తించదు).

## అహింసా ప్రథమం పుష్పం

శ్లో॥ అహింసా ప్రథమం పుష్పం పుష్పమింద్రియ నిగ్రహః।
సర్వభూత దయా పుష్పం క్షమా పుష్పం విశేషతః॥
శాంతి పుష్పం తపః పుష్పం ధ్యాన పుష్పం తథైవచ।
సత్యమష్టవిధం పుష్పం విష్ణోప్రీతి కరం భవేత్॥ 276

తా॥ భగవంతుని పూజకు ఇతరుల మొక్కలకు ఉన్న పూవులను దొంగలించి వినియోగించుకుంటుంటారు కొందరు. అందుకు దేవుడు సంతోషింపడు. భగవంతుడు సంతసించే పుష్పాలు యేవి అనగా అహింసా అనే పుష్పము, ఇంద్రియ నిగ్రహమనే పుష్పము, సర్వ జీవుల యందు ప్రేమ కలిగియుండుట అనే పుష్పము, ఓర్పు అనే పుష్పము, శాంతి అనే పుష్పము, తపస్సు అనే పుష్పము, ధ్యానం అనే పుష్పము, యీ అష్ట విధమైన పుష్పాలు విష్ణుమూర్తికి ప్రీతి

కరములట.

### అహోదుర్జన సాంగత్యం

శ్లో॥ అహో దుర్జన సాంగత్యం మానహాని పదే పదే।
పావ కోలోమ సంగేన ముద్గరైరభి హన్యతే॥ 277

తా॥ చెడు స్నేహితం చేయరాదు. చెడు స్నేహితం చేసి అగ్ని సమ్మెట దెబ్బలు తినవలసి వచ్చింది. చెడు స్నేహితములో కర్ణుడు హతమైనాడు. చెడు స్నేహంతో భీష్ముడు, ద్రోణుడు, యుద్ధంలో మరణించారు. విభీషణుడు కుబేరుడు లాంటి వారు మంచి స్నేహితం వల్ల తరించినారు. కనుక చెడు స్నేహితం చేయరాదు, మంచి స్నేహితం చేయవలెను.

### వృద్ధా శిష్యా గురుర్యువా

శ్లో॥ చిత్రం వటు తరుర్మూలే వృద్ధా శిష్యా గురుర్యువా।
గురోస్తుమౌన వ్యాఖ్యానం శిష్యాత్చ్ఛిన్న సంశయః॥ 278

తా॥ మర్రి చెట్టు (బుడం) దగ్గెర కూర్చొని యున్నాడు దక్షిణా మూర్తియనే గొప్ప యోగి, వైరాగ్య సంపన్నుడు. ఆయన చెంత చాలా మంది వృద్ధులు శిష్యులు వారి వారి సంశయాలన్నీ వారి చేత నివృత్తి చేసుకుంటున్నారు. ఆ యోగి పెదవివిప్పి మాట్లాడుట లేదు. అయినా వీరందరి సంశయాలు నివృత్తి అవుతున్నాయి.

### యాదృశీ భావనాయస్యా. త్తస్మాద్భవతు తాదృశీ

శ్లో॥ దేవే తీర్థే ద్విజేమంత్రే దైవజ్ఞే భేషజే గురౌ।
యాదృసీ భావనాయస్యా త్తస్మాద్భవతు తాదృశీ॥ 279

తా॥ దేవుని యందు, పుణ్య తీర్థముల యందు, బ్రాహ్మణుని యందు (పురోహితుని యందు) మంత్రము నందు, దైవజ్ఞుని యందు, (జ్యోతిష్యుని యందు) ఔషధము యందు, గురువు నందు, వీరందరి యెడల, నీకు ఎంత నమ్మకముండిన అంత ఫలితముండును. నమ్మకం

లేకుండిన ఫలితముండదని భావము

**యదానన్నైవ జాయతే** - ముక్తి కోపనిషత్తు

శ్లో॥ లోకవాసన యాజన్తోః - శాస్త్ర వాసన మానచ।
దేహవాసన యాజ్ఞానం. యదానన్నైవ జాయతే॥ 280

తా॥ వాసనాత్రయంలో మొదటిది లోక వాసన నన్నే అందరు గౌరవించాలి, నేనందరిలో గొప్ప వాడననిపించుకోవాలనే తాపత్రయం. రెండవది శాస్త్ర వాసన నేనే గొప్ప పండితుననే గర్వం, తన పాండిత్యంతో అందరిని ఓడించాలనే తపన, ఆపైన జ్ఞానం వచ్చే వరకు యీ వ్యామోహం విడిచి పెట్టదు, మూడవది, దేహ వాసన (అనగా) తన దేహంపై మమకారం శరీరమనిత్యమన్న సత్యం మరచిపోయి తన దేహాన్ని తానుగా భ్రమపడుతాడు దీనినే దేహ వాసన అందురు యీ వాసన త్రయాలకు చిక్కక, ధర్మ మార్గంలో, దైవ మార్గంలో, నడవాలని శాస్త్రం చెబుతుంది.

**అసం సర్గేణ ధీమతాం**

శ్లో॥ అనభ్యాసేన విద్యానాం అసం సర్గేణ ధీమతాం।
అని గ్రహేణ చాక్షిణ్యాం వ్యత సంజాయతే వహత్॥ 281

తా॥ విద్య నేర్చుకోక పోవడము వలన, బుద్ధిమంతులతో మైత్రి లేక పోవడం వలన, ఇంద్రియాలను అదుపులో పెట్టుకోక పోవుట వలన, అపరిమితమైన దుఖం కలుగుతుంది. కాబట్టి మన్నన పొందాలంటే మంచి విద్య, మంచి వారితో సంబంధాలు, ఇంద్రియములను అదుపులో పెట్టుకున్న వారికే, విజయము, సుఖము, గౌరవము లభించును.

**శరీర మాద్యంఖలు ధర్మ సాధనం**

శ్లో॥ శరీర మాద్యంఖలు ధర్మ సాధనం

దేహేదేహే రోగే సరోగేతు నచార్థ సిద్ధిః।
అరుగ్ణతాం దార్ఢ్య మపీహలబ్ధం
సౌధేషధం కాయ పటుత్వ సాధకం॥ 282

తా॥ శరీరమే ధర్మ సాధనంలో ప్రధానమయినది, కనుక, దేహము రోగ భూయిష్టమైనచో ఏ కోరికలు సిద్ధించవు. రోగ రహితమై బలమైన శరీరము పొందుటకు, మంచి ఔషధములను, శరీర పటుత్వమునకు మూలమైన రసాయనాదులను, సేవించవలెను.

**శరీర మాధ్యంఖలు ధర్మ సాధనం** - కుమార సంభవం

శ్లో॥ అపిత్రి మార్థంసులభం సమిత్కుశం
జలాన్యపిస్నాన విధిక్షమానిపే।
అపిస్వశక్త్యా తపసి ప్రవర్తతే
శరీర మాధ్యంఖలు ధర్మ సాధనం॥ 283

తా॥ శివుడు వటు రూపంలో తపస్సు చేసే పార్వతితో, అమ్మా నీ యజ్ఞము కొరకు కావలసిన సమిధలు దర్భలు సులభముగా దొరుకుచున్నవి కదా! జలములు స్నాన పానాదులకు ఉచితముగా అనుకూలముగా ఉన్నవి కదా! మీ తపస్సు యధా శక్తిగా నిర్విఘ్నముగా కొనసాగుచున్నది కదా! నీ తపస్సు నీ శక్తి కొలది గానే చేయుచుంటివి కదా! అన్నీ ధర్మాలకు, తపస్సులకు, పూజలకు, శరీరం కాపాడుకోవడం ముఖ్యమని మరువవద్దు అని చెప్పినాడట.

**నహి వంధ్యా విజానాతి**

శ్లో॥ విద్వానేన విజానాతి విద్వజ్జన పరిశ్రమః।
నహివంధ్యా విజానాతి ఉర్వీన్ ప్రసవ వేదన॥ 284

తా॥ విద్యా పరిశ్రమ యొక్క విద్యా నైపుణ్యాన్ని మంచి విద్యావంతుడే అర్థం చేసుకోగలడు కాని విద్యా వాసన లేని వ్యక్తి అర్థం చేసుకోలేడు అది ఎట్లనగా ప్రసవ వేదన కష్టాన్ని సంతానవంతురాలే అర్థం చేసుకోగలదు

గాని, అందులోని కష్టము గొ్రాలికేమి తెలుసునని భావము.

**కలౌకేశవ కీర్తనాత్**

శ్లో॥ యత్ఫలం నాస్తి తపసా నయోగేన సమాధినా।
తత్ఫలం లభతే సమ్యక్ కలౌ కేశవ కీర్తనాత్॥ 285

తా॥ తపస్సు చేతను, యోగము చేతను, సమాధి చేతను, లభించని పుణ్యము జ్ఞానము, ముక్తి, కలియుగమున నామ స్మరణ చేతనే లభించును

**పునర్జన్మ నవిద్యతే** - భారతము

శ్లో॥ గీతా, గంగా చ గాయత్రీ. గోవిందేతి హృదిస్థితే।
చతుర్గకార సంయుక్తే. పునర్జన్మ నవిద్యతే॥ 286

తా॥ గీత, గంగా, గాయత్రి, గోవిందుడు, అను నామములను ఎవరైతే నిరంతరం ధ్యానిస్తారో వారు తరించెదరు. వారికి పునర్జన్మ ఉండదు (దీనిని చతుర్గకారం అందురు)

**పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం** - వ్యాసుడు తెల్పెను

శ్లో॥ అష్టా దశ పురాణేషు. వ్యాసస్య వచన ద్వయం।
పరోపకారః పుణ్యాయ. పాపాయ పర పీడనం॥ 287

తా॥ పదునెనిమిది పురాణాలలోని రహస్యము ఉపనిషత్సార మంతా పరులకు ఉపకారం చేయుట పుణ్యము, అపకారం చేయుట పాపము.

**శ్లోకార్థేన ప్రవక్ష్యామి** - ఆది శంకరా చార్యులు

శ్లో॥ శ్లోకార్థేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథ కోటిభిః।
బ్రహ్మ సత్యం జగన్మిధ్య జీవో బ్రహ్మైవనా పరః॥ 288

తా॥ సమస్త వేదాలలో ఉపనిషత్తులలో ఉండే సారాన్నంతా అర్ధ శ్లోకంలో

చెబుతాను. అది ఏమనగా బ్రహ్మ సత్యము, జగత్తు అనగా దృశ్య ప్రపంచమంతా అబద్ధం అశాశ్వతం. ఇదే పరమ రహస్యము.

**ఉత్తమం తత్వ చింతాచ** - నిరాలంబోప నిషత్తు

శ్లో॥ ఉత్తమం తత్వ చింతాచ మధ్యమం శాస్త్ర చింతనం।
అధమో మంత్ర చింతాచ తీర్ధ భ్రాంత్య ధమా ధమా॥ 289

తా॥ తత్వముపై దృష్టి కలిగియుండడం ఉత్తమం. శాస్త్ర చింత మధ్యమము, మంత్ర చింత అధమము తీర్ధ యాత్రల వల్ల మోక్షము వస్తుందను కోవడం అధమాధమము.

**వైద్యో నారాయణో హరిః**

శ్లో॥ శరీరే జర్ఝరీభూతే. వ్యాధి గ్రస్థే కళేబరే।
ఔషధం జాహ్నవీతోయం. వైద్యో నారాయణో హరిః॥ 290

తా॥ పూర్వం ఆయుర్వేద ఔషధం వాడునప్పుడు యీ మంత్రాన్ని జపిస్తూ ఔషధం మ్రింగే వారు నా శరీరంలో ఉండే వ్యాధి గంగా నదీ తీర్ధంతో పాపాలు పటాపంచలయినట్లు నా వ్యాధి యీ ఔషధం వలన సమూలంగా హరించి పోవుగాక. యీ వైద్యుడే భగవంతుడు.

**తరుణి తోడ పొత్తు తగదు తగదు** - భాగవతము

ఆ॥ వ్రతము మాన దగదు వడుగగు కుర్రనికి
క్రియలు మాన దగదు గృహ గతునకు
తపసి కూరనుండ దగదు। సన్యాసికి
తరుణితోడ పొత్తు. తగదు తగదు॥ 291

తా॥ వటువు బ్రహ్మచారి వ్రత నియమాలు మానరాదు. గృహస్థుడు పనులు కార్యక్రమాలు వదల రాదు. సాధువు ఒకే ఊర్లో ఉండరాదు. సన్యాసి తరుణితోడ పొత్తు, పర స్త్రీలతో పొత్తు పెట్టుకోరాదు.

## జకారా పంచ దుర్లభా

శ్లో॥ జామాతా, జఠరం, జామా. జాతవేదా జలాశయః।
పూరితానైవ, పూర్యంతే. జకారా పంచ దుర్లభాః॥ 292

తా॥ అల్లుని, ఆకలిని, భార్యను, అగ్నిని, సముద్రాన్ని యీ అయిదింటిని తృప్తి పరచడం చాలా కష్టము అల్లునికి ఎంత పెట్టినా ఇంకా పెట్టాలనే కోరిక తగ్గదు, ఆకలికి ఎంత తిన్నా మళ్ళీ మళ్ళీ తినక తప్పదు అగ్నిలో ఎన్ని సమిధలు నేయి వేశినా ఇంకా కావాలనే కోరుతుంది తృప్తి పడదు, భార్యకు ఎన్ని తెచ్చి పెట్టినా ఇంకా ఏదో కావాలనే కోరుతుంది. సముద్రంలోకి ఎన్ని నదులు వచ్చినా దానికి తృప్తి ఉండదని భావం.

## యతో ధర్మస్థతో జయః - భారతంలో గాంధారి

శ్లో॥ యతో ధర్మస్థతో కృష్ణ - యథో కృష్ణ తథో జయః।
యతో కృష్ణ తథోపార్థః - యతో ధర్మస్థతో జయః॥ 293

తా॥ ఎక్కడ ధర్మం ఉండునో అక్కడ కృష్ణుడు ఉండును, ఎక్కడ కృష్ణుడు ఉండునో అక్కడ జయము ఉండును, ఎక్కడ కృష్ణుడు ఉండునో అక్కడ అర్జునుడు ఉండును. ఎక్కడ ధర్మం ఉండునో అక్కడ జయముండును.

## మరణాంతంచ జీవితం

శ్లో॥ సర్వేక్ష యాంతాని చయాః పతానాంతా సముచ్ఛయ।
సంయోగా విప్రయోగాంతా మరణాంతంచ జీవితం॥ 294

తా॥ సమస్త సంగ్రహాలకు అంతం "క్షయం", అభివృద్ధికి అంతం "పతనం" సంయోగానికి అంతం "వియోగం" జీవితానికి అంతం "మరణం" ఇవి నిత్య సత్యాలు.

## అపుత్ర స్యర్గతి ర్నాస్తి

శ్లో॥ అపుత్రస్య ర్గతిర్నాస్తి స్వర్గో నైవచ నైవచ।
తస్మాత్ పుత్ర ముఖం దృష్ట్వా పశ్చాత్ భవతి తాపసః॥ 295

తా॥ పుత్రులులేని వారికి గతులు లేవు. స్వర్గం అసలే లేదు, కాబట్టే పూర్వం సన్యాసం తీసుకునే వారు గాని తపస్సుకు వెళ్ళే వారు గాని పుత్రుడు జన్మించిన తరువాత అతని ముఖం చూసిన తర్వాతనే, సన్యసించే వారు, తపస్సుకు వెళ్ళే వారు.

## ఉద్యోగం పురష లక్షణం

శ్లో॥ అశ్వశ్చ లక్షణం వేగో - మదో మాతంగ లక్షణం।
చాతుర్యం లక్షణం నార్యా - ఉద్యోగం పురుష లక్షణం॥ 296

తా॥ గుర్రమునకు ఉత్తమ లక్షణం వేగం, ఏనుగుకు ఉండవలశిన లక్షణం మదం, స్త్రీకి ఉండవలసిన ఉత్తమ లక్షణం నైపుణ్యం నిపుణత, పురుషునకు ఉండవలశిన ఉత్తమ లక్షణం ఉద్యోగం (ప్రయత్న శీలత్వము).

## అవస్య మను భోక్తవ్యం

శ్లో॥ అవస్యమను భోక్తవ్యం - కృతం కర్మశుభా శ్శుభః
కృత కర్మక్ష యోనాస్తి - కల్పకోటి శతైరపి॥ 297

తా॥ చేసిన కర్మ మంచిదైనా చెడుదైనా తప్పక అనుభవించ వలసిందే. వంద కోట్ల కల్పాలకు కూడా చేసిన కర్మ అనుభవించకుండా క్షీణించదు.

## బ్రాహ్మణో భోజన ప్రియః

శ్లో॥ అలంకార ప్రియోవిష్ణు అభిషేక ప్రియః శివః।
నమస్కార ప్రియోభాను బ్రాహ్మణో భోజన ప్రియః॥ 298

తా॥ విష్ణువు అలంకార ప్రియుడు, శివుడు అభిషేక ప్రియుడు, సూర్యుడు

నమస్కార ప్రియుడు, బ్రాహ్మణులు భోజన ప్రియులు.

**సంశయాత్మా వినశ్యతి**

శ్లో॥ అజ్ఞశ్చ అశ్రద్ధ దానశ్చ సంశయాత్మా వినశ్యతి।
నాయంలోకాస్తి నపరో నసుఖం సంశయాత్మనః॥ 299

తా॥ అజ్ఞాని, విశ్వాసం లేని వాడు, సంశయమే స్వభావంగా కలవాడు, వీళ్ళకు ఇహలోకంలేదు, పర లోకం లేదు, సుఖము అసలే లేదు, వీరు తమకు తామే నశించెదరు.

**సాధూనాం దర్శనం పుణ్యం**

శ్లో॥ సాధూనాం దర్శనం పుణ్యం. స్పర్శనం పాపనాశనం।
సంభాషణం కోటి తీర్థం చ సేవనం ముక్తి దాయకం॥ 300

తా॥ సాధు పురుషుల మహాత్ముల దర్శనం ఎంతో పుణ్యప్రదం. సాధు పురుషుల స్పర్శించడం పాపనాశనం. వారితో సంభాషణము కోటి తీర్థముల సేవించిన పుణ్యము వారిని సేవించడం ముక్తి దాయకం, అనంత పుణ్యము చేకూర్చును.

**దుశ్శీలో మాతృ దోషేణ**

శ్లో॥ దుశ్శీలో మాతృ దోషేణ. పితృ దోషేణ మూర్ఖతః।
కార్పణ్యో వంశ దోషేణ. ఆత్మ దోషాద్దరిద్రతా॥ 301

తా॥ సంతానంలో అబ్బాయి చెడిపోయినచో అది తల్లి దోషము బాబు మూర్ఖుడైనాడంటే అది తండ్రి దోషము ని కృష్టుడూ ఎందుకూ పనికి రాని వాడైనాడంటే అది వంశ దోషం దరిద్రుడైనాడంటే అది స్వయం కృతా పరాధము సోమరికి దరిద్రం గాని కష్టపడి పని చేసేవానికి దారిద్ర్యమెక్కడిది?

## ధన్యామాతా పితా ధన్యా

శ్లో॥ ధన్యా మాతా పితా ధన్యా - గోత్రం ధన్యంకులోద్భవః।
ధన్యాచ వసుధా దేవి యత్రస్యాద్గురు భక్తతా॥ 302

తా॥ ఉత్తముడు, గురు భక్తుడు, జ్ఞానికి జన్మనిచ్చిన తల్లి జన్మ ధన్యము. తండ్రి జన్మధన్యము, అతడు జన్మించిన గోత్రం ధన్యము, ఆ కులము ధన్యము, అటువంటి వ్యక్తి వల్ల భూదేవి ఎంతో సంతోషిస్తుంది. అటువంటి వాని జన్మ అందరికీ ఆదర్శము.

## ఐశ్వర్యస్య సమగ్రస్య

శ్లో॥ ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశశ్శ్రియః।
జ్ఞాన వైరాగ్య యోశ్చైవ షణ్ణాం భగ ఇతీరిణాః॥ 303

తా॥ ఐశ్వర్యము సంతృప్తిగా లోటు లేకుండ ఉండడం, సమగ్రమైన ధర్మము, సమగ్రమైన యశస్సు, (సిరి) సమగ్రమైన జ్ఞానము, సమగ్రమైన వైరాగ్యము, ఈ ఆరింటితో కూడిన వానిని భగవంతుడనియే అనవచ్చును.

## జిహ్వాదగ్ధా పరాన్నేన

శ్లో॥ జిహ్వాదగ్ధా పరాన్నేన హస్తౌ దగ్ధౌ ప్రతి గ్రహాత్।
మనోదగ్ధా పరస్త్రీభిః కార్య సిద్ధిః కథం భవేత్॥ 304

తా॥ రుణ పాతకమైన పరాన్న భోజనం చేసి నాలుక పాప దగ్ధమౌతున్నది. యిచ్చినదే తడువుగా చేయి చాచి యాచించి తీసుకున్న చేతులకు హస్త వాసి ఎలా కలుగుతుంది? ఆ హస్తానికి అమృత శక్తి ఎలా వస్తుంది? పర స్త్రీలను చింతించి చింతించి మనస్సు దుర్బలమై పోయింది ఆ మనస్సుకు సంకల్ప సిద్ధి రమ్మంటే ఎలా వస్తుంది? ఇలాంటి మానవుడు ఏ సిద్ధులు సాధిస్తాడు? ఏ ఘన కార్యాలు సాధించ గలడు? నెరవేర్చలేడని భావము.

## విద్యా మిత్రం ప్రవాసేషు

శ్లో॥ విద్యా మిత్రం ప్రవాసేషు భార్యా మిత్రం గృహేషుచ।
వ్యాధితస్యౌషధం మిత్రం ధర్మో మిత్రం మృతస్యచ॥ 305

తా॥ దూరదేశాలకు వెళ్ళినపుడు విద్యయే మిత్రుడు, గృహము నందు భార్యయే మిత్రుడు, వ్యాధి గ్రస్తునకు ఔషధమే మిత్రుడు, మృతునకు ధర్మమే మిత్రుడు.

## చండాలః పక్షిణః కాకః

శ్లో॥ చండాలః పక్షిణః కాకః - పశూనాం చైవ కుక్కురః।
కోపోమునీ నాచండాలః - చండాలః సర్వ నిందకః॥ 306

తా॥ పక్షులలో కాకి నీచము, పశువులలో కుక్క నీచము, మునులలోన కోపము గల వాడు నీచము. అందరిని నిందించు వాడు అతి గొప్ప నీచుడు.

## విదేశేహి ధనం విద్యా

శ్లో॥ విదేశేహి ధనం విద్యా వ్యసనేషు ధనం మతిః।
పరలోక ధనం ధర్మః శీలం సర్వత్ర వైధనం॥ 307

తా॥ మానవునకు పర దేశములందున విద్యయే ధనము, ఆపదలో బుద్ధియే ధనము, పర లోకంలో ధర్మమే ధనము, మంచి ప్రవర్తన సౌశీల్యమైన గుణం అన్నిటికన్నా గొప్ప ధనము, కనుక దానము ధర్మమును వీడరాదు.

## అదాన దోషేణ భవేద్దరిద్ర

శ్లో॥ అదాన దోషేణ భవేద్దరిద్రా। దారిద్ర దోషేణ కరోతి పాపం।
పాపాదవశ్యం నరకం ప్రయాతి. పునర్దరిద్రః పునరేవపాపి॥ 308

తా॥ దానం చేయకపోవుట వలన దరిద్రుడగును, దారిద్ర్య దోషము వలన

మరలా పాపం చేశి నరకానికి పోతున్నాడు దానం చేయనివాడు మరలా మరలా పాపిగను దరిద్రుడుగను పుట్టును.

**అన్నాశ్రితాని భూతాని** - భోదాయన ధర్మ సూత్రం

శ్లో॥ అన్నాశ్రితానిభూతాని అన్నం ప్రాణ మితిశృతిః।
తస్మాద్దన్నం ప్రదాతవ్యం అన్నంహి పరమంహవిః॥ 309

తా॥ ప్రాణులన్నీ ఆహారముపై ఆధారపడి ఉన్నవి. ఆకలికి సరైన ఔషధం అన్నమే, అందుకే అన్నదానం చేయాలి. అన్నదానం చాలా శ్రేష్టమైనది. అన్నము శ్రేష్టమయిన హవిస్సు

**జ్ఞాన వృద్ధా వయోవృద్ధా**

శ్లో॥ జ్ఞానవృద్ధా వయోవృద్ధా - శీలవృద్ధాశ్చయేనరాః।
సర్వేతే ధన వృద్ధస్య - ద్వారే తిష్టంతి కింకరాః॥ 310

తా॥ ఎవరు జ్ఞాన వృద్ధులో, ఎవరు వయో వృద్ధులో, ఎవరు శీల వృద్ధులో వారందరూ ధన వృద్ధుడైన వాని ఇంటి యందు కింకరులై ఉందురు, కనుక ఎవరైనా కష్టపడి ధన సంపాదన చేయవలెను.

**మద్వయం భద్వయం చైవ**

శ్లో॥ మద్వయం భద్వయం చైవ - బ్రత్రయంవ, చతుష్టయం।
అనాపలింగకూస్కాని - పురాణాని ప్రచక్షతే॥ 311

తా॥ అష్టాదశ పురాణాలను జ్ఞప్తికి పెట్టుకొనుటకు యీ శ్లోకం ఉపయోగ పడుతున్నది (అర్థం), మద్వయం- మార్కండేయ పురాణం, మశ్చ పురాణం, భద్వయం- భవిష్య పురాణం, భాగవత పురాణం, బ్రత్రయం-బ్రహ్మ పురాణం, బ్రహ్మ వైవర్త పురాణం, బ్రహ్మాండ పురాణం. వచతుష్టయం వామన పురాణం, వరాహు పురాణం, వాయు పురాణం, విష్ణు పురాణం, అ-అగ్ని పురాణం, నా, నారద పురాణం, ప, పద్మ పురాణం, లి, లింగ పురాణం, గ, గరుడ పురాణం, కు, కూర్మ పురాణం,

స్కాం, స్కాంద పురాణం అనునవియే అష్టాదశ పురాణాలు.

### బృహదారణ్య కందశ

శ్లో॥ ఈశ కేశకఠ ప్రశ్న ముండ మాండ్యూక తిత్తిరిః।
ఐతరే యంచ చాంద్యోగం బృహదారణ్యకం దశః॥ 312

తా॥ పైన అష్టాదశ పురాణాల గూర్చి తెలుసుకున్నాము. యీ శ్లోకం ద్వారా దశోపనిషత్తుల గూర్చి తెలుసుకుందాము. ఈ దశోపనిషత్తులు కేశోప నిషత్తు కఠోపనిషత్తు, ప్రశ్నోప నిషత్తు, ముండ కోపనిషత్తు, మాండ్యూ కోపనిషత్తు, తెత్తిరేయోపనిషత్తు, ఐతరేయోప నిషత్తు, చాంద్యోగోప నిషత్తు, బృహదారణ్య కోపనిషత్తు యీ పది దశోప నిషత్తులని పేర్లు.

### యేన బద్ధో బలీరాజా - నిర్ణయ సింధు

శ్లో॥ యేన బద్ధో బలీరాజా, దాన వేంద్రో మహాబల।
తేనతా మభిబద్నామి, రక్షే మాచల మాచల॥ 313

తా॥ అక్కలు చెల్లెండ్రు సోదరులకు రక్షా బంధన చేయునప్పుడు యీ శ్లోకం చదువుతూ కట్టేది. అర్ధమేమనగా మహా బలుడయిన బలి చక్రవర్తిని కట్టి పడవేశిన విష్ణు శక్తిచే నిన్ను బంధించు చున్నాము. ఓ రక్షా బంధమా! నీవు ఏ మాత్రమూ చలించకు! అని వాంచిస్తూ రాఖీ కట్టుదురు.

### బదరీ సదృశం తీర్ధం నభూతోన భవిష్యతి - భక్తినివేదన

శ్లో॥ బహూని సన్తి తీర్థాని దివి భూమౌ రసాతలే।
బదరీ సదృశం తీర్ధం నభూతో నభవిష్యతి॥ 314

తా॥ ఆకాశమున, రసా తలమున, భూలోకమున, చాలా తీర్ధములు కలవు, కాని బదరీ సదృశమైన తీర్ధం, ఇది వరకు లేదు, ఇక ముందు ఉండబోదు.

**కృతే ముక్తి ప్రదా ప్రోక్తా** - భక్తినివేదన

శ్లో॥ కృతే ముక్తి ప్రదాప్రోక్తా త్రేతాయాం యోగ సిద్ధి దా।
విశాలా ద్వాపరే ప్రోక్తా కలౌ బదరికా శ్రమః॥ 315

తా॥ యీ బదరి కాశ్రమమునకు కృత యుగంలో, ముక్తిప్రద అని పేరు, త్రేతా యుగమున యోగ సిద్ధిదా అని పేరు, ద్వాపర యుగమున విశాలా అని పేరు, కలి యుగమున బదరి కాశ్రమమని పేరు యీ విధంగా కృత త్రేత ద్వాపర కలియుగాలలో పవిత్ర క్షేత్రం బదరికాశ్రమము.

**అశ్వమేధ సహస్రాణి** - భక్తినివేదన

శ్లో॥ అశ్వమేధ సహస్రాణి – వాయు భోజ్యేచ యత్ఫలం।
క్షేత్రాంతరే విశాలాయాం. తత్ఫలం క్షణమాత్రతః॥ 316

తా॥ ఇతర క్షేత్రాలలో వేయి అశ్వమేధయాగాలు చేసిన ఫలితము, గాలినే ఆహారంగా తీసుకుంటూ తపస్సు చేసిన ఫలితము, బదరికాశ్రమంలో ఒక గడియ గడిపిన ఆ ఫలితము కలుగును.

**పురాణాంతేశ్మశానాంతే, శృంగారాంతేచ యామతిః**

శ్లో॥ పురాణాంతే శ్మశానాంతే – శృంగారాంతేచ యామతిః।
సామతిః సర్వదా స్యాచ్చేత్ – కోన ముచ్యేత బంధనాత్॥ 317

తా॥ పురాణ శ్రవణానంతరం, శ్మశానం వెళ్ళినప్పుడు, శృంగార కలాపం అంత మొందినప్పుడు, (ప్రసూతి వైరాగ్యం కూడా) కలిగే తాత్కాలిక వైరాగ్య బుద్ధి, తర్వాత కూడా సుస్థిరంగా ఉంటే, ఎవరు సంసార బంధం నుండి విముక్తి పొందకుండా ఉండగలరు.

**వసవో నామభిః స్మృతాః**

శ్లో॥ అపోధృవశ్చసోమశ్చ – ధర్మశ్చైవానితో నలః

ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ. వసనో నామభి స్మృతాః 318

తా॥ దక్ష ప్రజాపతి పుత్రికయైన వసువుకు పుట్టిన వారు అష్ట వసువులని ప్రసిద్ధం. వీరి పేర్లు ఆపుదు, ధృవుడు, సోముడు, ధర్ముడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు, ప్రభాసుడు, వీరు శాప వశాత్తుగా భూలోకంలో గంగా దేవికి జన్మించి శాప నివృత్తి బొందిన వారందరిలో చివరి వాడు ప్రభాసుడు. ఇతడే భూలోకంలో శాశ్వత కీర్తి ప్రతిష్టలు పొందిన మహానుభావుడు భీష్ముడు.

### ద్రాజానం దైవతం గురుమ్

శ్లో॥ అగ్ని హోత్రం గృహం క్షేత్రం. గర్భిణీ వృద్ధ బాలకా।
రిక్త హస్తేన నోపేయాత్. రాజానం దైవతం గురుమ్॥ 319

తా॥ యజ్ఞ క్షేత్రానికి, ఇతర గ్రామాలకు దేశాలకు వెళ్ళి తిరిగి వచ్చునప్పుడు పుణ్య క్షేత్రాలకు దేవాలయాలకు వెళ్ళినప్పుడు గర్భిణీ స్త్రీలను వృద్ధులను పసిబిడ్డలను చూచుటకు వెళ్ళినప్పుడు (అనగా) పండ్లు గాని స్వీట్లు గాని తీసుక పోకుండ వట్టి చేతులతో వెళ్ళరాదు.

### జకారాః పంచ దుర్లభాః

శ్లో॥ జననీ జన్మభూమిశ్చ - జాహ్నవీచ జనార్ధనః
జనకః పంచవశ్చైవ. జకారాః పంచ దుర్లభాః॥ 320

తా॥ జనని, జన్మ భూమి, జాహ్నవి (గంగానది) జనార్ధనుడు, (శ్రీ మహా విష్ణువు) జనకుడు, (తండ్రి) యీ అయిదు వస్తువులు అత్యంత ముఖ్యములైనవని ఎరుంగుము అనగా గౌరవించ దగినవని భావము.

### హతమ శ్రోత్రియం శ్రాద్ధం

శ్లో॥ హతమ శ్రోత్రియం శ్రాద్ధం హతో యజ్ఞస్య దక్షిణః।
హతా రూపవతీ వంధ్యా హత సైన్య మనాయకం॥ 321

తా॥ వేదజ్ఞుడులేని శ్రాద్ధం వ్యర్థము, దక్షిణలేని యజ్ఞము వ్యర్థము, పిల్లలు

లేని రూపవతియైన స్త్రీ వ్యర్థము, నాయకుడు లేని సైన్యము వ్యర్థము.

### మోక్ష మిచ్ఛేద్ జనార్ధనాత్

శ్లో॥ ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేద్. ధనమిచ్ఛేత్ హుతాశనాత్॥
జ్ఞానం మహేశ్వరాదిచ్ఛేద్. మోక్ష మిక్షేత్ జనార్ధనాత్॥ 322

తా॥ సూర్యుని పూజించుట వలన ఆరోగ్యము, అగ్నిని పూజించుట వలన ధనమును, ఈశ్వరుని పూజించుట వలన జ్ఞానమును, శ్రీ మహా విష్ణువుని పూజించుట వలన మోక్షము కలుగును.

### గతిస్త్వం గతిస్త్వం త్వమైకా భవానీ

శ్లో॥ వివాదే విషాదే ప్రవాసే ప్రసాదే।
జలే చావలే సర్వతే శతృమధ్యే॥
అరణ్యే శరణ్యే సదా మాంపాహి।
గతిస్త్వం గతి స్త్వంత్వమైకా భవానీ॥ 323

తా॥ తల్లీ మహాలక్ష్మీ మేము విషాదంలోనున్నా, కష్టాలలోనున్నా దేశాంతరంలో నున్నా (విదేశాలలో నున్నా) ప్రమాదాలలో నున్నా నీటిలో నున్నా, నిప్పులో నున్నా, కొండలపై నున్నా, శతృవులు మధ్యనున్నా, అడవిలో నున్నా నీ శరణు కోరునన్ను వెంటనే వచ్చి కాపాడి రక్షించు తల్లీ.

### విద్యా వివాదాయ ధనం మదాయ

శ్లో॥ విద్యా వివాదాయ ధనం మదాయ
శక్తిః పరేషాం పరపీడనాయ।
ఖలస్య సాదోః విపరీత మేతత్
జ్ఞానాయ దానాయచ రక్షణాయ॥ 324

తా॥ మంచి వారికీ చెడ్డ వారికీ తేడాలుంటాయి ఇరువురూ సమానంగా

ఉండినా వారి ప్రవర్తనలో తేడాలుండును ఎట్లనగా ఖలునికి విద్య ఉండిన అందరితో వాదోప వాదాలు పెంచుకుంటాడు, ధనవంతుడైతే అందరినీ బాధిస్తాడు యివి దుష్టుల లక్షణాలు బలం వల్ల ఇతరుల పీడించును యివే గుణాలు సాధు సత్పురుషునకు మంచి వారి కుండినచో తన విద్యా సంపదతో జ్ఞానవంతుడౌతాడు తనకున్న ధనంతో ఇతరులకు సాహాయం చేస్తాడు తన బలంతో ఆపదలోనున్న వారిని రక్షిస్తాడు ఇదే సజ్జనునికీ దుర్జనునికీ ఉన్న తేడా.

**ఆస్థానాయుషి యుజ్యతే** - గరుడ పురాణం

శ్లో।। యజ్యతే వేష్టనం వాయోః. ఆకాశస్యచ ఖండనం।
గ్రధనం చతరంగాణాం. ఆస్థానాయుషి యుజ్యతే।। 325

తా।। గాలిని చుట్టి బంధింప వచ్చును ఆకాశాన్ని కత్తరించివేయ వచ్చును సముద్రపు అలలను దారంతో గ్రుచ్చ వచ్చును. కాని ఆయువును ఆపలేము, మృత్యువును తప్పించుకోలేము, అని గ్రహించేది.

**రాజర్షిశ్చక్ర మావరాః**

శ్లో।। సప్త బ్రహర్షిదేవర్షి. మహర్షి పరమర్షయః।
కాణ్ణర్షిశ్చ శృతర్షిశ్చ. రాజర్షిశ్చ క్రమా వరాః।। 326

తా।। బ్రహ్మమును తెలిసిన రుషిని బ్రహ్మర్షి యనియు, దేవతలచే పురస్కరించ బడిన రుషిని దేవర్షియనియు. గొప్పగా కీర్తింప బడిన మహర్షిని పరమర్షి యనియు వేదంబులలో ఒక కాండ క్షుణ్ణంగా తెలిశిన రుషిని కాండర్షి యనియు, ఓ మహర్షిని గురించి అందరూ తెలిసి వుంటే ఆతనిని శ్రుతర్షి యనియు, ఉన్నతమయిన, ఆధ్యాత్మిక స్థాయిని అందుకున్న రుషిని రాజర్షి అనియు అందురు యీ విధంగా రుషులలో ఏడు రకాల వారు ఉందురు.

### **ఉపతిష్టంతి సిద్ధయః** - భాగవతము

శ్లో॥ జితేంద్రియస్య యుక్తస్య. జితస్వాసస్య యోగినః।
మయిధార యతశ్చేతః. ఉపతిష్టంతి సిద్ధయః॥ 327

తా॥ అష్ట సిద్ధులు ఎవరిని వరిస్తాయి అనగా, ఇంద్రియాలను గెలిచిన వానిని, ద్వంద్వాలను (మంచీ చెడులను) వివేకంతో సహిస్తూ వ్యవహరించే వానిని, ప్రాణాయామ యోగ సాధకుని, పరమాత్మ యందే మనస్సును నెలకొల్పిన వానిని, అష్ట సిద్ధులు కోరకుండానే వరిస్తాయని శ్రీ కృష్ణుడు ఉద్దవునికి బోధించాడు.

### **శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మన విద్యతే**

శ్లో॥ కేదారే ష్యుదకం పీత్వా. వారణాస్యాం మృతస్థధా।
శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే॥ 328

తా॥ కేదారేశ్వరంలో తీర్ధం సేవించినా, కాశిలో మరణించినా, శ్రీశైలం శిఖర దర్శనం చేసుకున్నా ఇటువంటి వారికి ముక్తి పునర్జన్మ రాహిత్యము కలుగునని పురాణ సూక్తి.

### **యోమే గర్భగతస్యాపి** - భాగవతము

శ్లో॥ యోమే గర్భగతస్యాపి వృత్తింకల్పిత వాక్ ప్రభుః।
శేషవృత్తి విధానేతు సుప్తః కిమ్ను మృతోధవా॥ 329

తా॥ ఇప్పుడు నా శరీరము బుద్ధి బాగా పని చేయుచున్నది కాని నేను మాతృ గర్భంలో ఉన్నప్పుడు నేను నిత్సహాయుడనుగా ఉండే వాణ్ణి. ఆ సమయంలో ఆహారం తీసుకునే శక్తి కూడా లేదు. అప్పుడు నన్ను రక్షించిన వాడు భగవంతుడే కదా. నా కర్తవ్యం నేను చేస్తాను, నా యోగ క్షేమాలు ఆ భగవంతుడే చూస్తాడు (పరీక్షిత్తు వాక్యం).

## కృతాయాం క్షణికాశాపం - విష్ణు పురాణం

శ్లో॥ కృతాయాం క్షణికాశాపః - త్రేతాయాం అహోరాత్రతః।
ద్వాపరే సప్తహోరాత్రంచ. కలౌ సంవత్సరః స్మృతః॥ 330

తా॥ కృత యుగంలో ఉత్తముని నోటి నుండి శపించబడితే క్షణంలో ఆ శాపం జరిగి తీరుతుంది, త్రేతా యుగంలో ఉత్తమ భక్తునిచే శపింప బడిన ఒక పగలు ఒక రాత్రి లోపల ఆ శాపం జరుగుతుంది. ద్వాపర యుగంలో వారం రోజుల తర్వాత అనగా ఏడు పగళ్ళు ఏడు రాత్రిళ్ళు తర్వాత శాపం జరుగుతుంది. కలి యుగంలో ఒక సంవత్సరం దాటిన తర్వాత శాపం అనుభవింతురు కాని శపించే ఆ వ్యక్తికి వాక్శక్తి తపశ్శక్తి జ్ఞాన శక్తి తరిగిపోతుందని గ్రహించాలి నీవు శపించక పోయినా భగవంతుడు క్షమించడు భగవంతుడు ఎవరికీ తెలియకుండా వినపడకుండా కనపడకుండా శిక్షిస్తాడని మరువకూడదు.

## అత్యుత్కటైః పుణ్యపాపైః రిహోత్రా ఫల ముచ్యతే

శ్లో॥ త్రిభిర్వర్షైః త్రిభిర్మాసైః త్రిభిర్పక్షైః త్రిభిర్దినైః।
అత్యుత్కటైః పుణ్యాపాపైః రిహోత్రా ఫలముచ్యతే॥ 331

తా॥ ప్రతి మానవుడు పూర్వ జన్మయందు కూడబెట్టు కున్న సంచిత ఆగామి కర్మల వల్లనే భార్యా, పిల్లలు, ఇండ్లు, వీటి వల్ల సుఖాలు, కష్టాలు, అనుభవించు చుందురు. కాని అధిక పుణ్యము గాని అధిక పాపము గాని చేసినట్టులైతే ఆయా ఫలితాలు ఇక్కడే యీ లోకంలోననే అనుభవింతురని శాస్త్రం తెలుపుచున్నది. మూడు సంవత్సరాలలో గాని మూడు మాసాలలో గాని ఆ చెడు మంచి ఫలితాలు అనుభవింతురు.

**సభాసప్తాంగ లక్షణం** - వరాహ పురాణం

శ్లో॥ విద్వాంసక వయోభట్టా గాయకో పరిహాసకః।
ఇతిహాసః పురాణజ్ఞో సభాసప్తాంగ లక్షణం॥ 332

తా॥ సభ విజయవంతంగా ఆనంద దాయకంగా ఉండాలంటే ఆ సభలో మంచి విద్యావంతులు, వయోవృద్ధులు, సమయస్ఫూర్తిగా పొగడువారు, మంచి సంగీత గాయకులు, పరిహాసములతో, చతురోక్తులతో, నవ్వించే వారు, ఉదాహరణలు, పురాణాలు తెలిసినవారు, సమయ స్ఫూర్తిగా పురాణ చరిత్రలు, పూర్వ చరిత్రలు చెప్పే వారు ఉండిన ఆ సభకు అలంకారము ఆ సభకు సప్తాంగ లక్షణమని మంచి పేరు.

**లక్షణం సుఖ దుఃఖయోః** - స్కాంద పురాణం

శ్లో॥ సర్వం పరవశం దుఃఖం సర్వం ఆత్మ వశం సుఖం।
ఏతద్విద్యాత్స మాసేన లక్షణం సుఖ దుఃఖయో॥ 333

తా॥ తన జీవిత భారమంత పరులపై వేశి పరుల ఆశ్రయంలో జీవించుట దుఃఖమునకు కారణము. తన జీవినాధారం భారం అంతటిని తమ వశమందే యుంచుకొని కష్టపడి సంపాదించి, లభించిన దానితో సంతృప్తి జెందుట సుఖ దాయకం. బుద్ధి మంతులైన వారు కష్టాలకు సుఖాలకు చలించక ధైర్యంగా ఉండుట బుద్ధిమంతుల లక్షణము.

**ఏక పంధాన కర్తవ్యం** - వామన పురాణం

శ్లో॥ ఏక పంధా న కర్తవ్యం నకర్తవ్యం బాహ్యమందిరే।
జనవాక్యంతు కర్తవ్యం స్త్రీణాం ఆలోచనం వినా॥ 334

తా॥ ఒక్కడు ఆలోచన చేయరాదు. అయోగ్యులతోనూ మూర్ఖులతోనూ ఆలోచన చేయరాదు. మంచివారితో మేధావులతోనూ అవసరమైతే ఇల్లాలితోనూ ఆలోచించవచ్చును.

**ధర్మస్యచ ధనస్యచ** - మత్స్య పురాణము

శ్లో॥ జల బిందు విపాతేన క్రమశః పూర్వతే ఘటః।
సహేతుక సర్వ విద్యానాం ధర్మస్యచ ధనస్యచ॥ 335

తా॥ ఒక్కొక్క నీటి బిందువు కడవలో పోయుచుండుట వలన క్రమముగా ఆ కడవ నీటితో నిండినట్లుగా, విద్యా ధనమును క్రమక్రమముగా అభ్యసించుట వలనను సక్రమముగా ధనమును సంపాదించుట వలనను మంచి విద్యావంతుడు మంచి ధనవంతుడూ అగుటకు అవకాశాలు గలవు.

**మకారా దశ చంచలాః** - భాగవతము

శ్లో॥ మదనో, మర్కటో, మశ్చో, మానినీ, మధురా, మరుత్।
మా మనో మధుపోమేఘా. మకారా దశచంచలాః॥ 336

తా॥ యీ పది మకారాలు సహజంగా చంచలమయినవి. అంతే గాక చంచలునిగా కూడా చేస్తాయి, మదనుడు. మర్కటము (కోతి) మత్స్యము (చేప) మానిని (స్త్రీ) మదిర (మద్యం) మరుత్ (గాలి) మా (లక్ష్మి) మనో (మనస్సు) మధురము (తుమ్మెద) మేఘము ఇవి 10 అతి చంచలమైనవి. అనగా కదులుచూ ఉండేవి అని అర్ధము.

**అశ్రద్ధా పరమం పాపం**

శ్లో॥ అశ్రద్ధా పరమం పాపం. శ్రద్ధా పాపవిమోచనీ।
ఇహోతి పాపం శ్రద్ధావాన్. అహర్నిర్ల్య మినీ మివ॥ 337

తా॥ అశ్రద్ధ, సోమరితనం మహా పాపం, శ్రద్ధ అనేది చాలా గొప్ప యోగం భోగము, అది పాప విమోచనం కూడ చేసిన పాపాలు శ్రద్ధ క్రమ శిక్షణల వల్లను సకాలంలో దైవారాధన వల్లను పటాపంచలగును.

కనుక మానవుడెపుడూ సోమరి కాకూడదు.

**క్షమా దానం క్షమాయజ్ఞః** - రామాయణము

శ్లో॥ క్షమాదానం క్షమా యజ్ఞః. క్షమా సత్యంహి పుత్రికాః।
క్షమాయశ క్షమా ధర్మః - క్షమయావిష్ఠితం జగత్॥ 338

తా॥ దానం వలన పొందే ఫలితాలను క్షమ (ఓర్పు) వలన పొంద వచ్చును చెరువుల నిర్మించుట, తోటలను పెంచుట వల్ల ఫలించే ఫలము క్షమ వలన కలుగును, క్షమయే సత్యము, క్షమయే పుత్రిక, క్షమయే యజ్ఞము, క్షమయే కీర్తి, క్షమయే ధర్మము. క్షమా గుణము నందే యీ లోకమంతా నిలిచి ఉన్నది.

**నా విష్ణుః పృధివీ పతిః**

శ్లో॥ నదేవాంశో దదాత్యన్నం - నారుద్రోరుద్రమర్చ్యతే।
నా నృషిః కురుతేకావ్యం - నా విష్ణుః పృధివీ పతిః॥ 339

తా॥ ఒక వ్యక్తి బాగా అన్నదానం చేస్తున్నాడంటే, అతనిలో దైవాంశ ఉందని గ్రహించాలి. రుద్రాభిషేకాలు శివార్చనలు విశేషంగా చేస్తున్నాడంటే అతనిలో రుద్రాంశ ఉందని గ్రహించాలి. కావ్యాలు వ్రాశాడంటే అతనిలో రుషి అంశ ఉందని గ్రహించాలి రాజు ప్రభువు అయినాడంటే అతనిలో విష్ణు అంశ ఉన్నదని గ్రహించాలి.

**మార్జాల భక్షితే దుఃఖం**

శ్లో॥ మార్జాల భక్షితే దుఃఖం - యాదృశం గృహకుక్కుటే।
నతాదృక్ మమతా శూన్యే కల వింకేల మూషికే॥ 340

తా॥ కోడి పిల్లను పిల్లి తింటే దుఃఖము, అదే పిల్లి ఎలుకను తింటే సంతోషము, పిల్లి మనదే, కోడి మనదే, ఎలుక మనదే, మమకారమున్న చోట దుఃఖము ఉండును గాని, మమకారము లేనిచోట దుఃఖము ఉండదు అని గ్రహించాలి.

### సకారః సప్త దుర్లభాః

శ్లో॥ సంపత్, సరస్వతీ, సత్యం. సంతానం, సదనుగ్రహః।
సత్తా, సుకృత సంభారః, సకారాః సప్త దుర్లభాః॥ 341

తా॥ సంపద, సద్విద్య సత్యము నందు నియమ నిష్టలు కలిగి యుండుట, సత్సంతానం పొందుట సత్పురుషుల కృప, శరీర, మానసస్థైర్యాలు, పుణ్యం అనే ఆస్తి సకారంతో ప్రారంభమయ్యే యీ ఏడు వస్తువులు, చాలా అదృష్టం, పుణ్యము చేసిన వారికే లభించును.

### యవ్వనాని ధనానిచ

శ్లో॥ అభ్రచ్ఛయా ఖిలప్రీతి నవ సస్యాని యోషితః।
కించింత్ కాలోప భోగ్యాని యవ్వనాని ధనానిచ॥ 342

తా॥ మేఘముల నీడ, దుష్టుల స్నేహము, క్రొత్త పైరు, స్త్రీలు, యౌవ్వనం, ధనము, ఇవి స్వల్ప కాలం మాత్రమే అనుభవించ వలసి వచ్చును. ఇవి శాశ్వతం కావని భావం.

### అనాచారం హతం కులం

శ్లో॥ అవైష్ణవో హతో దేశో హతం శ్రాద్ధ మపాత్రకం।
హతమశ్రోత్రియే దానం అనాచారం హతం కులం॥ 343

తా॥ భగవద్భక్తుడు లేని గ్రామము దేశము, అపాతృనకు ఒసగిన శ్రాద్ధ భోజనము శ్రోత్రియుడు కాని వానికి ఇవ్వబడిన దానము ఆచారము లేని కులము, నాశనము బొందును పతనమగునని భావము.

### పంచ రత్నాని భారతే

శ్లో॥ గీతా సహస్ర నామైవ స్తవరాజో హ్యనుస్మృతిః।
గజేంద్ర మోక్షణం చైవ పంచ రత్నాని భారతే॥ 344

తా॥ ప్రసిద్ధమయిన మహాభారతమున 1. భగవద్గీత 2. విష్ణు సహస్ర

నామస్తోత్రం 3. భీష్మస్తవరాజము 4. అనుస్మృతి అనగా నారాయణుని మహిమను ప్రభావమునూ తెలుపునది 5.గజేంద్ర మోక్షణం అను పంచరత్నాలు భారతంలో ఉన్నాయి అని చెప్పబడినది. కాని భారతంలో గజేంద్ర మోక్షం కనుపించుట లేదు.

**హిరణ్యాయ నమోనమః**

శ్లో॥ లాంగలేన హతం మాతా। మాతాన్నే భోజనం విషం।
మాతా పుత్ర విరోధాయా। హిరణ్యాయ నమోనమః॥ 345

తా॥ కుమారుడు పొలంలో దున్నుతుంటే తల్లి అన్నం తీసుకొని పోతుంది. అదే సమయానికి భూమిలో నిధి కనపడుతుంది, ఆ నిధిని తల్లి చూస్తే నన్ను అనుభవించనీయదని వెంటనే దున్నేకాడిని ఆపి, ఏమి అన్నం తెచ్చావు కొర్ర అన్నమా ఏమీ వద్దు వరి అన్నం తీసుకరమ్మని తల్లిని ఇంటికి పంపుతాడు. ఆ నిధిని యీమె కూడా చూసింది వీడికి ధనం కనిపించగానే వరి అన్నం కావాలంటున్నాడే వీడు ఆ ధనాన్నంతా డింగు డింగున ఖర్చులు పెడుతాడే. నేనైతే మంచిగా పొదుపుగా వాడుకుంటానని ఆమె ఆలోచిస్తుంది. ఆమె పుత్రుడు యీ ముసలిది నన్ను సుఖ పడనీయదు, ఎలా చేతామంటూ ఆలోచిస్తున్నాడు, ఆమె అన్నంతో రాగానే నాగలి మేడితో తల పగుల కొట్టి ఆమెను హతమారుస్తాడు. యీమె పీడ పోయింది. యీ అన్నం తిని యీ ధనంతో సుఖ జీవితం సాగిస్తానని అన్నం తిని అతడు మరణిస్తాడు. తల్లి అన్నంలో విషం కలిపి తెచ్చిందన్నమాట. తల్లీ కొడుకులు ఒకరినొకరు చంపుకునేటట్లు చేసిన ఓ ధనమా, ఓ బంగారమా నీకు నామస్కారం అంటున్నాడు ఒక వివేకి.

**కన్యకునారు కుచంబులు**

శ్లో॥ కన్యకునారు కు చంబులు

కన్యకు కనుబొమలు నాల్గు. కన్నులునేడున్
కన్యకు ద్వాదశ మధ్యము
కన్యకు రెండింట తూగు కారణమధిపా॥ 346

తా॥ కన్యకు కుచములు ఆరు అనగా కన్యా రాశి నుండి ఆరవ రాశి కుంభము కడవల వలెస్తనములున్నవని భావము. కను బొమలు నాల్గు. కన్యకు 4వ రాశి ధనస్సు, ధనస్సు వలె కనుబొమలున్నవని భావము కన్నులు ఏడున్ అనగా కన్యారాశి నుండి 7వది మీన రాశి కన్నులు చేపవలె నున్నవని భావము కన్యకు ద్వాదశ మధ్యము అనగా 12వ రాశి సింహము। సింహము నడుము వలె ఉండీలేనట్లు నడుము ఉన్నదని భావము కన్యకు రెండింట తూగు కన్యకు 2వ రాశి తులా త్రాసు అని అర్థం. త్రాసులో కన్యతూగ గలదు అని భావము.

## సీమన్తినీషు కాకాన్త

శ్లో॥ సీమన్తినీషు కాకాన్తా రాజాకోభూద్గుణోత్తమ।
విద్వద్భికాసదావన్ద్యా అత్రై వోక్తంనబుధ్యతే॥ 347

తా॥ స్త్రీలలో శాంతురాలెవరు, ఏ రాజు గుణోత్తముడు, పండితులు సదా మ్రొక్కదగినదేది, యీ మూడింటికి జవాబులు పై ప్రశ్నలోననే ఉన్నవి ఎలాగనగా, మొదట పాదంలో మొదటి అక్షరం చివరి అక్షరం తీసుకున్న 1వ జవాబు "సీతా". రెండవ లైనులో మొదటి అక్షరం చివరి అక్షరం కల్పిన "రామ", మూడవ పాదంలో మొదటి అక్షరం చివరి అక్షరం కలిపిన "విద్య" ఇదే సంస్కృతంలో చమత్కారం. శాంతి స్వరూపురాలు సీత, గుణవంతుడైన రాజు రాముడు, పండితులు సదా పూజించునది విద్య, అని గ్రహించేది.

## హర్షస్థాన సహస్రాణి

శ్లో॥ హర్షస్థాన సహస్రాణి భయస్థాన శతానిచ।
దివసే దివసే మూఢం అవిశంతిన పండితాః॥ 348

తా॥ మూర్ఖుడు రోజుకు వేయి సార్లు నవ్వడం, వంద తూర్లు ఏడ్వడం చేస్తాడు. ఎందుకనగా దేనికీ తట్టుకోలేడు. శాంతుడూ, జ్ఞాని యీ హర్ష శోకాలకు చలించడు.

### శిష్యహృత్తాప కారకాః

శ్లో॥ గురవోబహస్సంతి శిష్యవిత్తాప హారకాః
తమేకం దుర్లభం మన్యే శిష్యహృత్తాప కారకాః 349

తా॥ లోకంలో గురువులు చాలా మంది ఉన్నారు అందులో శిష్యుల విత్తాన్ని (ధనాన్ని) హరించే వారే ఎక్కువగానున్నారు కాని శిష్యుల హృదయ తాపాన్ని హరించే వారు లేరు.

### కేశవం ప్రతి గచ్ఛతి

శ్లో॥ ఆకాశాత్పతితంతోయం యధాగచ్ఛతి సాగరం
సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి 350

తా॥ ఆకాశము నుండి క్రింద పడు నీటి బిందువులన్నియు ఏ విధంగా సముద్రాన్ని చేరుతాయో ఆలాగుననే యే దేవునికి నమస్కరించినా ఆ నమస్కారం సర్వవ్యాపి అయిన శ్రీ మహా విష్ణువుకే చెందును.

### కథా లోకేషు ప్రచరిష్యతి

శ్లో॥ యావస్థంతి గిరియ. పరితశ్చ మహీతలే।
తావత్ రామాయణ కథా లోకేషు ప్రచరిష్యతే॥ 351

తా॥ భూలోకంలో పర్వతాలూ, నదులూ ఉన్నంత వరకు రామాయణము సర్వ లోకాలలోనూ సజీవంగా ఉంటుందని బ్రహ్మ తెల్పెను.

### నాపగానాం మహోదధిః

శ్లో॥ నాగ్నిస్తృప్యతి కాష్టానాం। నాపగానాం మహోదధిః।
నాంతకః సర్వ భూతానాం నపుంసాం వామలోచనాః॥ 352

తా॥ అగ్నిలోనికి ఎన్ని సమిధలు వేశినా, ఎంత నెయ్యి పోసినా ఇంకా కావాలనే కోరుతుంది, కాని తృప్తి పడదు. సముద్రము లోనికి ఎన్ని నదులు వచ్చినా అది నిండదు. యముడు ఎందరి ప్రాణాలు హరించినా ఆయనకు తృప్తి లేదు. స్త్రీకి రతి సుఖాలలో ఎంత ముంచి తేల్చినా ఇంకా ఆమెలో ఆ కోర్కె మిగిలే ఉంటుంది.

## ధర్మాద్రాజ్యం ధనం సౌఖ్యం

శ్లో॥ ధర్మాద్రాజ్యం ధనం సౌఖ్యం అధర్మా దుఃఖ సంభవః।
తస్మాద్ధర్మం సుఖార్థాయ, కుర్యాత్ పాపంచ వర్జయేత్॥ 353

తా॥ ధర్మాచరణం వలన మానవులకు రాజ్య సుఖం, ధన సుఖం, వంటి సర్వ విధ సౌఖ్యాలు అబ్బుతాయి అధర్మాచరణం వల్ల కలిగేది దుః ఖం మాత్రమే కనుక మీ దృష్టిని అధర్మం వైపు మరల్చక మీ సుఖ శాంతుల కోసమైనా మీ దృష్టిని ధర్మం వైపు మరల్చమని వ్యాస భగవానుడు చెబుతున్నాడు.

## యాన్తి న్యాయ ప్రవృత్తస్య - అనర్ఘరాఘవం

శ్లో॥ యాన్తి న్యాయ ప్రవృత్తస్య తిర్య జ్ఞోతి సహాయతా।
మబన్ధానంతు గచ్ఛంతం, సోదర్యోపి విముంచతి॥ 354

తా॥ న్యాయ మార్గంలో నడిచే వారికి పక్షులు జంతువులు కూడా సాయ పడుతాయి అన్యాయ మార్గంలో ప్రవర్తించే వారిని తోడ బుట్టిన సోదరుడైనా వదిలేస్తాడు. ఇది రామాయణంలోని నీతి

## సత్యాచార మనుష్యాణాం

శ్లో॥ సత్యాచార మనుష్యాణాం। విచారాచార మహీపతే।
వాచావి చెలితేనేన। యేతేసుకృత ఘాతుకాః ॥ 355

తా॥ సత్య వచన ప్రకారం మానవులును, తాను చెప్పిన మాట ప్రకారం రాజులును, నడుచుకొనవలెను అట్లు నడుచుకొనని యెడల ఆ రోజు

వరకు చేసిన పుణ్యమును పోగొట్టుకొందురని శాస్త్ర వచనం.

## తత్రమిత్ర నవస్తవ్యం

శ్లో॥ తత్రమిత్ర నవస్తవ్యం - యత్రనాస్తి చతుష్టయం
రుణాదాతాచ వైద్యశ్చ - శ్రోత్రియస్సు జలానది 356

తా॥ అప్పు ఇచ్చేవాడు వైద్యుడు మంచీ చెడులు తెలిసిన పండితులు పౌరాహితులు మంచి జీవనది ఉండిన ప్రదేశాలలోననే బుద్ధిమంతుడైన వాడు నివసించవలయును ఇవి లేని చోట నివసించరాదు.

## వక్తాశ్రోతా చ డుర్లభాః

శ్లో॥ సులభా పురుషాన్ రాజన్ - సతతం ప్రియవాదినః
అప్రియస్యచ పథ్యస్య - వక్తా శ్రోతాచ దుర్లభః 357

తా॥ రావణ సార్వభౌమా మెరమెచ్చులకొర్కై ఎదుటివారి సంతృప్తికై అసత్యాలు పలికేవారు చాలా మంది ఉన్నారు, కాని వినడానికి కష్టంగా ఉండినా, వింటే మేలు కలిగించే మంచి మాటలు చెప్పేవారు లేరు, ఎవరైనా చెప్పే వారుండినా వినేవారు లేరు అని అంటున్నాడు ఎవరో మహాత్ముడు కాదు అతడొక రాక్షసుడు మారీచుడు రావణునితో అన్న మాటలివి.

## మానదాతా భవేదింద్రా

శ్లో॥ మానదాతా భవేదింద్రా - దృష్టి దాతా భవేత్ సురాః
తతయోర్వాంధతా మిస్రే - పాపపంకిల మశ్నుతే 358

తా॥ సీలాన్ని రక్షించిన వారు దేవేంద్రుని వంటివాడుగా జన్మించును. దృష్టి దోషాలనుండి కాపాడిన వారు దేవజాతిలో జన్మింతురు స్త్రీల మానాన్ని కాపాడిన వారు ఎంతో ఉత్తములు, స్త్రీలకు ప్రాణం కంటే మానం గొప్పది ఎవరైనా బలవంతంగా మానాన్ని హరించినా బలవంతంగా

కంటిచూపు పోగొట్టినా మహా పాపం వారు అంధతా మిశ్ర నరకంలో నానా యాతనలు అనుభవించెదరు.

### పంచ లకారాం భార్యాం

శ్లో॥ అనుకూలాం। విమలాంగీ కులజాం కుశలాం సుసీల
సంపన్నామ్ పంచలకారాం భార్యాం। పురుష పుణ్యోదయాల్లభతే 359

తా॥ సౌసీల్యవతి అయిన స్త్రీ పేర్లలో ప్రతి పేరులో "ల" కారంలు ఉన్నాయి వాటి అర్ధము అనుకూలవతి అయి ఉండడం మంచి రూపవంతురాలై ఉండడం. శరీర సౌందర్యం కన్నా మానసిక సౌందర్యం కలిగి యుండడము సంప్రదాయ కులంలో పుట్టినది బాగా బుద్ధి కుశలత తెలివితేటలు కలది భార్య కావాలంటే అందుకు సహకరించే సత్పురుషుడు కూడా భర్త కావాలి భర్త మూర్ఖుడైతే అలాంటి భార్య వీరికి లభించదు అటువంటి భార్యను పొందాలంటే భర్త కూడా ఎంతో అదృష్టవంతుడై పుణ్యాత్ముడై ఉండాలి.

### కళత్రే భోజనే ధనే

శ్లో॥ సంతోషః త్రిషు కర్తవ్యం
కళత్రే భోజనే ధనే
త్రిషు చైవన కర్తవ్యం
దానే తపసి పాఠనే 360

తా॥ యీ మూడింటిలో తప్పక సంతృప్తి ఉండి తీరాలట అవి భార్య విషయంలోనూ, ధన విషయంలోనూ అనగా ధన సంపాదనలోనూ, భోజన విషయంలోనూ తృప్తి తప్పనిసరిగా ఉండాలట అటు లేకుండిన మానవుడు సర్వ విధాలా భ్రష్టుడౌతాడట భార్య విషయంలో తృప్తి లేకుండిన పరస్త్రీలను కోరిన సర్వ నాశనం కాక తప్పదు ధన విషయంలోనూ తృప్తి లేకుండిన ఎన్ని కోట్లు ఉండినా ఇంకా సంపాదించాలనుకునే వానికి సుఖం లేదు శాంతి లేదు భోజన

విషయంలోను అతిగా తినిన అనారోగ్యాల పాలుగాక తప్పదు.

**కామేశ్వరాయ కామాయ**

శ్లో॥ కామేశ్వరాయ కామాయ - కామ పాలాయ కామినే
నమః కామవిహారాయ. కామరూప ధరాయచ 361

తా॥ కామానికి మూలమైన మన్మథుడా నీకు నమస్కారము విలాసవంతుల శృంగార జీవితమునకు మూల కారణమైన వాడా, వారి కోర్కెలను నెరవేర్చడమే నిత్య ధర్మంగా కలవాడా ఎప్పుడూ కామ విహారాలతో విహరింపచేసే దేవా కామమే రూపంకల ఓ స్వామీ మీకు మా నమస్కారము.

**తతఃస్సిద్ధింనగచ్ఛతి** - నారద పరివ్రాజ కోప నిషత్తు

శ్లో॥ ఇంద్రియాణానాం ప్రసంగేన - దోషమృచ్ఛత్య సంశయః
సంనయమ్యతు తాన్యేవ - తతః సిద్ధిం నిగచ్ఛతి 362

తా॥ ఇంద్రియాలను విషయాలతో కలిపేస్తే దోషాలు ప్రాప్తిస్తాయి ఇంద్రియాలను విషయాల నుండి నియంత్రించితే సిద్ధి లభిస్తుంది.

**యస్యార్థాస్సచ పండితాః** - రామాయణం

శ్లో॥ యస్యార్థా స్సచమిత్రాచ - యస్యార్థాస్తస్య బాంధవాః
యస్యార్థాస్సపుమాన్లోకే - యస్యార్థా స్సచ పండితాః 363

తా॥ ధనమున్న వానికే మిత్రులుందురు ధనమున్న వారికే బంధువులుందురు ధనమున్నవాడే మహా పురుషుడు ధనమున్న వాడే మహా పండితుడు కనుక కష్టపడి న్యాయ బద్ధంగా ధనము సంపాదించవలెను.

**ఏష ధర్మ సనాతన** - కౌండిన్య స్మృతి

శ్లో॥ నకేవలం మనుష్యేషు - సర్వస్యాం ప్రాణి సన్తతే

వినాభిదాం దయాం కుర్యా - దేష ధర్మ సనాతనః 364

తా॥ కేవలం మానవుల మీదనే గాక సమస్త ప్రాణుల మీద భేద భావం ఏమీ లేకుండ దయా భావాన్ని కలిగి యుండుటయే సనాతన ధర్మము.

## బ్రహ్మ సత్యం జగన్మిథ్య

శ్లో॥ బ్రహ్మ సత్యం జగన్మిథ్యేత్యేనం రూపో వినిశ్చయః
సోయం నిత్యా నిత్యా నిత్య - వస్తు వివేకస్స ముదాహృతః 365

తా॥ బ్రహ్మ సత్యమని దృశ్యమైన చరాచర జగత్తంతా మిధ్యయని (అనగా) లేనిదని దృఢముగా గుర్తించుటయే నిత్యా నిత్య వస్తు వివేక మనబడును.

## శ్రీ రామో బ్రహ్మతారకం - రామ రహస్యోపనిషత్తు

శ్లో॥ రామ ఏవ పరంబ్రహ్మ - రామ ఏవ పరన్తపః
రామ ఏవ పరంతత్వం - శ్రీరామో బ్రహ్మతారకం 366

తా॥ రామ, అను రెండక్షరములే పర బ్రహ్మ స్వరూపము. రామ అనునదే నిత్యానందమును కలుగజేయును రామ అను పదమే పరతత్వము శ్రీరాముడే పర బ్రహ్మ

## రూపస్యా భరణం గుణః - మహాభారతం

శ్లో॥ నరస్యా భరణం రూపం - రూపస్యా భరణం గుణః
గుణస్యా భరణం జ్ఞానం। జ్ఞానస్యా భరణంక్షమా 367

తా॥ మానవునకు ఆభరణము రూపము, రూపానికి ఆభరణం గుణం। గుణానికి ఆభరణము జ్ఞానము జ్ఞానానికి ఆభరణము ఓర్పు.

## నమస్కార ప్రియోబాను

శ్లో॥ నమస్కార ప్రియోభాను - జలధారా ప్రియో శివః

అలంకార ప్రియోవిష్ణు - నైవేద్యైన గణాధిప 368

తా॥ సూర్యుడు నమస్కార ప్రియుడు - శివుడు అభిషేక ప్రియుడు, విష్ణువు అలంకార ప్రియుడు, వినాయకుడు నైవేద్య ప్రియుడు

**ఆదిత్యస్య నమస్కారం**

శ్లో॥ ఆదిత్యస్య నమస్కారం - కుర్వంతి దినే దినే
జన్మాంతర సహస్రేషు - దారిద్ర్యంనోప జాయతే 369

తా॥ ప్రతి రోజు సూర్య నమస్కారం చేసినచో అది వేయి జన్మల పర్యంత మయినను దారిద్ర్యము అనుభవించనీయదు కావున సూర్య నమస్కారం లక్ష్మీ కటాక్షమును కలిగించును.

**మోక్షద్వారే ద్వారపాల** - మహోపనిషత్తు

శ్లో॥ మోక్షద్వారే ద్వారపాల - శ్చత్వారా పరికీర్తితాః
తమోవిచారః సంతోష - శ్చతుర్థః సాధుసంగమాః 370

తా॥ మోక్షమునకు నలుగురు ద్వార పాలకులు వారు శమము (ఓర్పు) విచారణ, సంతోషము, మహాత్ముల సాంగత్యము అనునవి.

**నదాతా నరకంవ్రజేత్**

శ్లో॥ యతీనాం కాంచనందత్వా - తాంబూలం బ్రహ్మచారిణాం
స్తేనా నామ భయందత్వా - నదాతా నరకంవ్రజేత్ 371

తా॥ యతీశ్వరులకు బంగారు దానం చేయరాదు వారికి యీ ఐశ్వర్యాలతో అవసరం లేదు. వాటి యందు మమకారం పెంచుకొని గృహస్థుని చేసినట్లవుతుంది. బ్రహ్మచారికి తాంబూలం ఇవ్వరాదు అట్లిచ్చిన అతని నాలుక మందమయి విద్యాభ్రష్టుని చేసినట్లవుతుంది అందుచే అది మహాపాపం. తాంబూలము పెద్దవారికి భోంచేసిన తర్వాత ఇవ్వాలి. శుభ కార్యాలకు తాంబూలాలు వాడడము చాలా శ్రేష్టము తర్వాత ఆర్తుడు వచ్చి శరణు వేడిన తప్పక అభయ మిచ్చి రక్షించవలయును.

రక్షించవలయునని దొంగను, హంతకుని రక్షించిన ప్రత్యక్ష నరకం, పరోక్ష నరకం తప్పదని గ్రహించాలి.

### మరణ్య సదృసం గృహం

శ్లో॥ నగృహం గృహమిత్యాహు. గృహిణీ గృహముచ్యతే
గృహంతు గృహిణీహీన. మరణ్య సదృసం గృహం 372

తా॥ ఇల్లాలులేని ఇల్లు ఇల్లుకాదు, ఇల్లాలు ఉన్న ఇల్లే ఇల్లు. ఇంటిలో ఇల్లాలు లేకుండిన అది అడవితో సమానం అని అంటుంది భారతం.

### బ్రతికి ఉండిన శుభములు బడయవచ్చు

శ్లో॥ పుట్టవలెనని యెవ్వడు పుట్టలేదు
చావవలెనను చింతకు. తావులేదు
ఉండి సాధించి నెగ్గుట, గుండె దిటవు
బ్రతికి యుండిన శుభములు బడయవచ్చు 373

తా॥ యీ భూమిపై పుట్టాలని నీవు పుట్టలేదు, పుట్టే అధికారం లేని నీకు చచ్చే అధికారం ఎక్కడిది. కష్టాలలో ఆపదలలో బ్రతికి సాధించుట బుద్ధిమంతుని లక్షణము బ్రతికి ఉండిన శుభములు పొందవచ్చును గదా.

### రావణేన సురక్షితః

శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం। శతయోజన మున్నతం
అష్టద్వార పురీంలంకా. సప్త ప్రాకార వేష్టితః
త్రికోణా కందకం చైవ. నవకోటి శివాలయః
చాతుర్లక్షంచ వీధీనాం. రావణేన సురక్షితః 374

తా॥ బంగారముతో నిర్మించబడిన లంకా నగరము అరవై ఆమడల వెడల్పు నూరు ఆమడల పొడవు, ఎనిమిది సింహ ద్వారాలు గలిగి, ఏడు

ప్రాకారాలతో దుర్భేద్యమై మూడు దిక్కులందు కందకాలు కలిగి, ఆ మహా నగరంలో తొమ్మిది కోట్ల శివాలయాలు గలిగి, నాలుగు లక్షల రాజ మార్గాలతో రావణునితో సంరక్షింపబడుచున్నదట.

**కలిస్తస్య కరోతికిమ్** - భాగవతము

శ్లో॥ సదయం హృదయం యస్య - భాషితం సత్య భాషితం
కాయః పరహితో యస్య - కలిస్తస్య కరోతికిమ్ 375

తా॥ దయాపూర్ణమైన హృదయం కలవాడు ఎప్పుడూ సత్యమే పలికే వాడు నిత్యం ఇతరులకు ఉపకారం చేసే వాడు యీ ముష్వురు మహాత్ములైన దేవతలతో సమానమైన వారు. ఇలాంటి వారి సన్నిధికి కలి పురుషుడు వెళ్ళలేడు దయా గుణం ముందు ఎంతటి తపస్సూ సరితూగలేదని శాస్త్రం చెబుతుంది.

**వసంతే యవ్వనా వృక్షాః**

శ్లో॥ వసంతే యవ్వనావృక్షాః - పురుషాధన యవ్వనే
సౌభాగ్య యవ్వనా నార్యా - యువానో విద్యయాబుధాః 376

తా॥ వృక్షాలకు వసంత రుతువు యవ్వనం. పురుషులకు ధనమే యవ్వనం ధనం లేని వాడు నిరాశ నిస్పృహలతో నిరాశా జీవితం గడుపు వానికి తొందరలో వృద్ధాప్యం వస్తుంది. స్త్రీలకు సౌభాగ్యమే యవ్వనం, యువకులకు బుద్ధిమంతులకు విద్యయే యవ్వనమంటుంది శాస్త్రం. శక్తిని యవ్వనాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించుట మంచిది.

**సీలమే వాత్ర కారణం**

శ్లో॥ కింకులేన విశాలేన - సీలమే వాత్ర కారణం
కృమయః కింన జానంతే - కుసుమేషు సుగంధిషుః 377

తా॥ కులం ఎంత పెద్దదయినా ఒరిగేదేమీ లేదు, మంచి సీలాన్ని మాత్రమే పరిగణించాలి. రఘు మహారాజు దిలీపుడు శ్రీరాముని లాంటు వారు

జన్మించి సూర్య వంశానికే పేరు తెచ్చారు. శ్రీ క్రిష్ణుని వంటి వారు చంద్ర వంశానికే పేరు తెచ్చారు క్రిష్ణుడు యాదవుడు సర్వ ప్రపంచానికే ఆరాధ్యుడైనాడు కనుక కులము కంటే గుణం గొప్పదనాన్ని గ్రహించాలి.

**కవినా విభునాచ విభాతి సభా**


శ్లో॥ మణినా వలయం వలయేన మణి
మణినా వలయేన విభాతికరా
కవినాచ విభు విభునాచ కవిః
కవినా విభునాచ విభాతి సభా 378 ❾

తా॥ మాణిక్యం వలన కంకణానికి అలంకారం, కంకణం వలన మాణిక్యానికి అలంకారం. మాణిక్యాలు పొదిగిన కంకణం ధరించుటచే చేతికి అలంకారం అలాగుననే కవి వలన రాజుకు అలంకారం రాజు వలన కవికి అలంకారం రాజు వలన కవి వలన సభకు అలంకారం.

**లోకాస్సమస్తాస్సుఖినోభవంతు**

శ్లో॥ స్వస్తిః ప్రజాభ్యాం
పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ
మహీం మహీశా
గోబ్రాహ్మణేభ్యః
శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తాస్సుఖినో భవంతు

ఇతి శ్రీరామార్పణమస్తు


చెరుకూరి గ్రూప్ వారి ప్రచురణలు
visit : saidesam.com
గాంధీ మార్గం
గాంధీమార్గం
చెరుకూరి గ్రూప్
✦ డిపాజిట్స్ ✦ జ్యుయలర్స్ ✦ రియల్ ఎస్టేట్స్ ✦ కన్‌స్ట్రక్షన్స్ ✦
హెడ్ ఆఫీస్: ప్లాట్ నెం.29, ఫేజ్-1, మెయిన్ రోడ్, వనస్థలిపురం, హైదరాబాద్.
☎ : 040-24125356, 98852 06666